ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,
20-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 320, పేజీలు : 16 వెల : 6.50

హెచ్-1బి వీసా రెన్యువల్ ఇక అమెరికాలోనే..
5లో


చైనా భూకంపంలో 6 వేలుపైగా ఇళ్లు ధ్వంసం

# మార్పులపై నేతల్లో టెన్షన్



## రాష్ట్రంలో వేడెక్కిన రాజకీయం
## పలువురు ఎమ్మెల్యేలకు స్థానచలనం
## పార్టీ శాసనసభ్యులు, మంత్రులతో విడివిడిగా చర్చలు జరుపుతున్న సీఎం జగన్

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తాజా రాజకీయం వేడెక్కుతుంది. అధికార పార్టీలో ఎంఎల్ఏల సీట్లు మార్పులు ఆ పార్టీ వర్గాల్లో టెన్షన్ వాతావరణం సృష్టిస్తోంది. విడుపులు,చేర్పులు,మార్పులు విషయంలో సీఎం జగన్ ఎలా స్పందిస్తారనే సందిగ్దత ఆ పార్టీ వర్గాల్లో ఉంది.ఇప్పటికే 11 మంది ఎంఎల్ఎలకు సీఎం జగన్ స్థానచలనం కలిగించారు.వారిలో మంత్రులు సైతం ఉన్నారు. మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీ తమ అదృష్టాన్ని పరిక్షించుకునేందుకు సన్నద్ధమయ్యారు.ఈ క్రమంలో సీఎం జగన్ పలు అంశాలకు సంబంధించి పలు నియోజక వర్గాల ఎంఎల్ఏలను తన కార్యాలయానికి పిలిపించుకుని వరుస మంతనాలు సాగిస్తున్నారు. మంగళవారం కూడా ఆయన పలువురు ఎంఎల్ఏలు, ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో చర్చలు జరిపారు. రాజమండ్రి గ్రామీణం, పిఠాపురం, పత్తిపాడు, జగ్గంపేట, పి,గన్నవరం, రామచంద్రాపురం, నరసాపురం, పోలవరం, ఉండి, ఉంగుటూరు, విజయవాడవెస్ట్, విజయవాడ సెంట్రల్, తిరువూరు, అవనిగడ్డ, పెడన, దర్శి, పొన్నూరు, పెనుగొండ, రాయదుర్గం, కల్యాణదుర్గంతో పాటు మొత్తంగా 35 నుంచి 42మంది ఎంఎల్ఏలను సీఎం జగన్ కార్యాలయం నుంచి వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పిలుపులు అందాయంటున్నారు. నేటి సమాచారాన్ని అనుసరించి కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు,పెనుగొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే కిలారు రోశయ్యలకు సీఎం కార్యాలయం నుంచి పిలుపు వచ్చిందటున్నారు.వీరితో పలు అంశాలపై సీఎం విడివిడిగా విస్తృతంగానే చర్చించారు. ఆయా నియోజవర్గాల నుంచి తమకు అందిన నివేదికలను ప్రస్తావించి, పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆదేశించారు. అవస ≫2




మంగళవారం న్యూఢిల్లీలో పార్లమెంటు ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న విపక్ష ఎంపీలు

## మరో 49 మంది ఎంపీలపై
# సస్పెన్షన్ వేటు

పార్లమెంటు వద్ద విపక్ష ఎంపీల ఆందోళన 2లో

# అప్రమత్తంగా ఉండండి

## కరోనా వ్యాప్తిపై అధికారులను హెచ్చరించిన సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** కొవిడ్ కొత్త సబ్ వేరియంట్ అంశానికి సంబంధించి కేంద్ర హెచ్చరికలను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యశాఖాధికార యంత్రాంగానికి సూచించారు. ముందస్తుగా కొవిడ్ నియంత్రణ చర్యల విషయంలో అప్రమత్తమై అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయి నుంచి వైద్యసహాయక చర్యలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కోవిడ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్రం రాష్ట్రానికి హెచ్చరికలు జారీ చేసింది.ఆ మేరకు రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి సుదాన్ష్ పంత్ లేఖ రాసారు.కేరళలో వెలుగు చూసిన కొవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇప్పటికే ఈ వైరస్ ప్రభావంతో 10మందికిపైగా మరణించినట్లు గుర్తించారు.ఈ క్రమంలో ఈ కొత్తవేరియంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని కేంద్రం రాష్ట్రాలను హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ వేరియంట్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తగిన వైద్యసహాయక చర్యలు తీసుకోవాలని సీఎంఆదేశించారు.ఇందుకు సంబంధించి మంగళవారం మరో పర్యాయం వైద్య,ఆరోగ్యశాఖ అధికార యంత్రాంగానికి కీలకాదేశాలు చేసారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా మనం పీవర్స్ సర్వేను నిర్వహిస్తున్నామన్నాం, ≫2

## 17మంది ఐఎఎస్‌ల బదలీ, పోస్టింగ్‌లు

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 17మంది ఐఏఎస్‌లకు బదిలీలు, పోస్టింగ్‌లను ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారంరాత్రి ఉత్తర్వులు జారీచేసింది. వీరిలో 9మందిని బదిలీ చేసింది.8మంది కొత్తవారికి పోస్టింగ్‌లు ఇచ్చింది.శ్యాప్ ఎండీగా హెచ్‌ఎం ధ్యానచంద్రను నియమించారు,గ్రామవార్డు సచివాలయలశాఖ డైరెక్టర్‌గా టీఎస్‌చేతన్, అదనపు డైరెక్టర్‌గా గీతాంజలి శర్మ, బీసీ వేల్ఫేర్‌శాఖ డైరెక్టర్‌గా జె,శివశ్రీనివాస్, తిరుపతి జాయింట్ కలెక్టరుగా శుభం బన్సల్, సత్యసాయిజిల్లా జాయింట్ కలెక్టర్‌గా అభిషేక్ కుమార్, అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టరుగా కొల్లాబత్తుల కార్తిక్, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈవోగా ≫2

# ఇది రాష్ట్ర భవిష్యత్తు మార్చే ఆయుధం

## నేడు భోగాపురంలో 'యువగళం' ముగింపు సభకు భారీ ఏర్పాట్లు
## చంద్రబాబు, బాలకృష్ణ, పవన్‌లు రాక

**విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** పుడమి పులకరించేలా .చరిత్ర కొత్త అధ్యాయం లిఃంచేలా యువగళం పాదయాత్ర ముగింపుసభ విజయవంతం చేయడానికి టీడీపీ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. బుధవారం విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో మధ్యాహ్నం 3గంటలకు ముగింపు సభ ప్రారంభంకానున్నది. పెద్దఎతున్న ఇరు పార్టీ శ్రేణులు హాజరుకానున్న నేపథ్యం ≫2



భోగాపురంలో యువగళం ముగింపు సభ ఏర్పాట్ల దృశ్యం




జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

20-12Pg2exHMNWJQEo/p:Layout 1 1/1/02 7:35 AM Page 1






మంగళవారం న్యూఢిల్లీలో సమావేశమైన ఇండియా కూటమి నేతలు

# సీట్ల షేరింగ్‌పై 'కూటమి' కమిటీ

## ఎంపిల సస్పెన్షన్‌పై 22న దేశవ్యాప్త ఆందోళనకు 'ఇండియా' పిలుపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్షాల కూటమి 'ఇండియా' నేతలు మరోసారి భేటీ అయ్యారు. ఢిల్లీలోని అశోక్ హోటల్ ఈ సమావేశానికి వేదికైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, శరద్ పవార్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, పశ్చిమబెంగాల్ సీఎం మమత బెనర్జీ, రాహుల్ గాంధీ, ఉద్ధవ్‌ఠాక్రే ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపిని ఎదుర్కొనే వ్యూహాలు, ఉమ్మడి ప్రచారం, పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వంటి అంశాలే ప్రధాన అజెండాగా ఈ సమావేశంలో చర్చించనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తుల కోసం చర్చలు జరిపేందుకు కాంగ్రెస్ పార్టీ ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. 22న దేశవ్యాప్త ఆందోళనకు ఇండియా కూటమి పిలుపునిచ్చింది. ఎంపిల సస్పెన్షన్‌ను నిరసిగా కూటమి దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించింది. జాతీయ కూటమి కమిటీ పేరుతో ప్రకటన చేసిన ఈ కమిటీ కన్వీనర్‌గా పార్టీ సీనియర్ నేత ముకుల్ వాస్నిక్‌ను నియమించింది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లోత్, భూపేష్ బఘేల్, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, సీనియర్ నేత మోహన్ ప్రకాశ్‌లు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఇది తక్షణమే అమలులోకి వస్తుందని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తులు ఏర్పరచుకునే విషయమై అన్ని అంశాలను ఈ కమిటీ పరిశీలిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా మల్లికార్జునఖర్గే పేరును ఈ సమావేశంలో పశ్చిమబెంగాల్ సిఎం, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ప్రతిపాదించారు. పిఎం రేసులో తన పేరును తెరపైకి తీసుకురావడం పట్ల ఖర్గే విముఖత వ్యక్తం చేస్తూ సున్నితంగా తిరస్కరించారని విపక్ష కూటమి వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికల ముందు ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిపై ఎలాంటి నిర్ణయం తీసుకోదని, ఎన్నికల అనంతరమే ప్రధాని ఎవరనేది ఖరారు చేస్తారని మమతా సోమవారం వెల్లడించగా మరుసటి రోజే ఈ విషయంలో ఆమె యూటర్న్ తీసుకున్నారు. ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ నిర్వహిస్తున్న ఈ నాలుగవ సమావేశంలో లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల షేరింగ్ అంశమే ఈ సారి సమావేశంలో కీలక ఎజెండాగా ఉంది. పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘన వ్యవహారంలో హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలనే డిమాండ్‌పై విపక్షాలు, బీజేపీకి మధ్య రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇండియా కూటమి సమావేశం జరుగుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, లోక్‌సభలో సీట్ల షేరింగ్ కోసం ఐదుగురు సభ్యులతో కూడిన నేషనల్ అలయెన్స్ కమిటీని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. సీట్ల సర్దుబాటు వ్యవహారాలకు సంబంధించి కూటమి భాగస్వాములతో కమిటీలోని నలుగురు సీనియర్ నేతలు సంప్రదింపులు జరుపుతారు. ఈ కమిటీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముకుల్ వాస్నిక్ సారథ్యం వహిస్తారు. ఆయన కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మాజీ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లోట్, భూపేష్ బఘేల్, కేంద్ర మాజీ మంత్రులు సల్మాన్ ఖుర్షీద్, ముకుల్ వాస్నిక్ ఉంటారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేషనల్ అలయెన్స్ కమిటీని ఏర్పాటు చేశారని, తక్షణం ఇది అమల్లోకి వస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రకటించారు.

# మార్పులపై నేతల్లో టెన్షన్

≫ రాన్ని బట్టి అభ్యర్థులను మారుస్తామని, కొందరిని నియోజకవర్గంనుంచి పోటీకి ఆదేశి స్తామని సీఎం జగన్ వారికి చెప్పినట్లు సమాచారం.ఎవ్వరికైనా పార్టీ టిక్కెట్లు రాకపోతే,వారిని పార్టీ దూరం పెట్టిందని భావించవద్దని,ఆ స్థాయిలో వారికి సముచిత స్థానంతో కూడిన పదవులు,గుర్తింపు ఇస్తామని సీఎం జగన్ తెలిపినట్టు సమాచారం.ప్రస్తుతం సీఎం జగన్ మంతనాలు జరిపిన కృష్ణా,గుంటూరు,తూర్పుగోదావరి జిల్లాల ఎంఎల్ఏలో ఐయుదుగురి తిరిగి వచ్చే ఎన్నికల్లో అవకాశం లేదంటున్నారు.సీఎం జగన్ మంత్రులు జోగి రమేష్,ఉషాశ్రీ చరణ్ తదితరులతో సీఎం జగన్ వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోని పరిస్థితిపై సమీక్షించారు.తమ,తమ నియోజకవర్గాలపైనే దృష్టి పెట్టి పనిచేయాలని ఆదేశించారు.తమకు విదేయంగా ఉంటే సరిపోదని, ప్రజలకు అందుబాటులోనూ ఉండాలని సీఎం జగన్ వారితో ముక్కుసూటిగా చెప్పినట్లు సమాచారం.ఇద్దరు మంత్రుల నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టంగా ఉందని,మరింత మందిని పార్టీ దిశగా ఆకర్షించే దిశలో చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.మద్దాలి గిరి,తిప్పల నాగిరెడ్డి,బీజేపీ సుధాకర్‌బాబులకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు లభించే అవకాశం లేదని ఇప్పటికే అధికార పార్టీ స్పష్టం చేసింది.వారి,వారి నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌చార్జీలను నియమించి,వారికే టిక్కెట్లు కేటాయిస్తున్నామని తెలిపింది.సీఎం జగన్ అభ్యర్థులను మార్పు చేస్తున్న నియోజకవర్గాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు అధికంగా ఉన్న నియోజకవర్గాలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులను మార్పులు చేస్తున్నారు.ఆయా నియోజకవర్గాల్లో బీసీ అభ్యర్థులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చే దిశలో సీఎం జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారు.ఈ పర్యాయం పలువురు ఎంపీలను ఎంఎల్ఏలుగా రంగంలోకి దింపే అవకాశం ఉందంటున్నారు.అభ్యర్థుల మార్పులు,చేర్పులు లేని చోట సిట్టింగ్ ఎంఎల్ఏలు,ఇన్‌చార్జీలు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రచారాన్ని సాగించాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం.ఆ నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను బలిష్టం చేసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.



మంగళవారం భోగాపురం వద్ద యువగళం ముగింపు సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న టిడిపి నేతలు

# ఇది రాష్ట్ర భవిష్యత్తు మార్చే ఆయుధం

≫లో 110 ఎకరాల విశాల ప్రాంగణంలో సభ ఏర్పాటు చేశారు. 8 అడుగుల ఎత్తు , 200 అడుగుల పొడవు, 100 అడుగుల వెడల్పుతో వేదిక సిద్ధంచేశారు. వేదికపై 600 మంది ఆసీనులయే విధంగా ఏర్పాట్లు చేశారు. ఐయిదు కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించిన యువగళం. అరాచకపాలనపై సమరశంఖం పూరించిన యువగళం జైత్రయాత్ర. 226 రోజుల్లో 3132 కిలోమీటర్ల యువగళం పాదయాత్ర సాగిన విషయం పాఠకులకు తెలిసిందే.సోమవారం సాయంత్రంతో గాజువాక ,ఆగనంపూడి వద్ద యువగళం పాదయాత్ర పైలాన్ ఆవిష్కరించి ,పాదయాత్ర ముగిసింది. ఈ సందర్భంగా భారీఎత్తున యువగళం -నవశకం పేరుతో భారీ స్థాయిలో టీడీపీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఆరులక్షల మంది ప్రజలు, అభిమాన్లు, కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుతోపాటు సినీనటులు , ఎమ్మెల్యే బాలకృష్ణ, జనసేన అధినేత ,సినీనటుడు పవన్ కల్యాణ్‌లు హాజరవు తున్నారు.యువగళం -నవశకం బహిరంగసభ రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పనున్నాయని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇదీ ఇలా ఉండగా, ఈ సభకు రాష్ట్ర నలుమూలాల నుంచి అభిమాన్లు, కార్యకర్తలు, అభిమాన్లు హాజరుకావడానికి టీడీపీ సన్నాహాలు చేసింది.అయితే ప్రభుత్వం జనం రాకుండా చేసేందుకు పలు అడ్డంకులు సృష్టిం చిందని టీడీపీ ఆరోపిం చింది. రాష్ట్ర నలుమూ లలు నుంచి ప్రజలు , కార్యకర్తలు అందుబా టులో ఉన్న వాహనాలతో సభా ప్రాంగణానికి చేరుకునే విధంగా టీడీపీ చర్యలు చేపట్టింది. టీడీపీ ఐదు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. చంద్రబాబు, లోకేష్ , పవన్ కళ్యాణ్ ఒకే వేదికపై మాట్లాడటం ఇదే మొదటిసారి.ఈ సభ వీక్షించేందుకు కుర్చీలు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూల నుంచి సభకు వచ్చే ప్రజలు తరలించడానికి విశాఖ, విజయనగరం రైల్వే స్టేషన్ల వద్ద ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సుమారు మూడున్నర లక్షల మంది జనాలను, కార్యకర్తలను తరలించడానికి టీడీపీ ఏర్పాట్లు చేసింది. విశాఖ-విజయనగరం మధ్య కట్టిన కటౌట్లు, జెండాలతో ఆ ప్రాంతమంతా పసుపు జాతరను తలపిస్తోంది.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రజావిధానాల సలహాదారుగా నేమాని

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ విధానాల సలహాదారులుగా సీనియర్ పాత్రికేయుడు నేమాని వివిఎస్ భాస్కరామం (భాస్కర్) నియమితులయ్యారు. కొద్ది కాలం నుంచి ఖాళీగా ఉన్న ఈ పదవిలో నేమాని నియమితులయ్యారు. విశాఖలో ఓ దినపత్రిక గాజువాక ప్రాంత కంట్రిబ్యూటర పనిచేసిన నేమాని అనంతర కాలంలో పాత్రికేయరంగంలో పలు బాధ్యతలను నిర్వహించారు.ప్రస్తుతం ఆయన ఓ టీవీ చానల్‌లో ఎడిటర్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.ఆయనను ప్రభుత్వ విధానాల సలహాదారుగా ప్రభుత్వం నియమించింది.



మంగళవారం తిరుమల ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న గవర్నర్ నజీర్

# స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి: గవర్నర్ జస్టిస్ నజీర్

**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించినట్లు రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ తెలిపారు. రెండురోజుల తిరుమల పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న గవర్నర్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్,డైరీలను అందజేశారు. ఆలయం వెలుపల భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు నడిచారు. గవర్నర్ వెంట తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ నందకిశోర్ ఉన్నారు.

# అప్రమత్తంగా ఉండండి

≫ ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం,అదే తరహాలో వెంటనే కేంద్రం తాజా హెచ్చరికలు రీత్యా సర్వే నిర్వహించాలని, కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1 లక్షణాలు ఎవ్వరిలోనైనా గుర్తిస్తే వెంటనే ఆ దిశలో చర్యలు తీసుకోవాలన్నారు.కోవిడ్ సెకండ్ వేవ్ సమయంలోనే మనం ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. దీని వలన మనం చాలా వరకు కోవిడ్‌ను సమర్ధవంతంగా ఎదురో ్కన్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40వేలకుపైగా ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో వచ్చాయన్నారు. రోజుకు 60వేలపైగా కోవిడ్ పరీక్షలు నిర్వహించే సామర్ధ్యానికి ఏపీ చేరుకుంది.

తాజా సమాచా రాన్ని అనుసరించి ఆక్సిజన్‌బెడ్డులు,కోవిడ్ గుర్తింపు పరీక్షల అంశంలో మరింత సమర్ధవం తంగా వ్యవహరించాలన్నారు.విలేజీ క్లినిక్ నుంచి బోధనాస్పత్రి వరకు కుడా కోవిడ్ వైద్యసేవలు అందించే దిశలో చర్యలుండాల న్నారు. ఆక్సిజన్ ఉత్పత్తి యూనిట్లు, కాన్‌సెన్‌ట్రేటర్లు ఎక్కువ సంఖ్యలో అందు బాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని స్ధాయిల ఆస్పత్రుల్లో అవసరమై మందులు అందుబాటులో ఉంచాలన్నారు.మందుల విషయంలో ఎక్కడా రాజీ ఉండకూడదన్నారు. కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1పై ప్రజలకు విస్తృతంగా తెలిసి,వారిని ఏ విధంగా ఆ వ్యాధి శోకకుండా ఉండవచ్చో అనే విషయంలో అవగాహన కల్పించాలన్నారు. మాస్కులు, స్టేరిజైర్స్ విని యోగం దిశలో వారిని సిద్ద ం చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ నూతన స్మార్ట్ కార్డుల పంపిణీ సందర్భంలోనే కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1పై గురించి ప్రయోజనదారులకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఈ అంశంపై అన్ని స్థాయిల వైద్యాధికారులతో సమీక్షించి,వారిని కార్యోన్ముఖులను చేసినట్లు ఏపీ వైద్య ఆరోగ్యశాఖాధికారి ముమ్మా తిరుమల కృష్ణబాబు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.ఇది మంచి చర్యని సీఎం జగన్ అంటునే ప్రతి ఆస్పత్రిలో కోవిడ్ వార్డులు. చికిత్సగదులు ప్రత్యేకంగా ఉండాలన్నారు. ఆరోగ్యసిబ్బందికి చిక్సితా సమయంలో వారు వ్యక్తిగతంగా తీసుకోవాల్సిన చర్యలు గురించి అప్రమత్తం చేయాలన్నారు.ప్రతి ఆసుపత్రిలోను ప్రపంచ ఆరోగ్యసంస్ధ స్టాండర్స్ అనుగుణంగా నాణ్యమైన మందులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఆస్పత్రిలో మందుల నాణ్యాతా ప్రమాణాలపై దృష్టి పెట్టాలన్నారు.

ఇదే సమయంలో ప్రజారోగ్య వ్యవస్ధ కచ్చితమైన పనితీరుతో వ్యవహరిం చాలన్నారు. పారిశుద్ధ్య పరిస్ధితులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు.ఆ అధికారి పరిధిలోని వివిధ స్ధాయిల యం త్రాంగాన్ని కోవిడ్ నియంత్రణ పర్యవేక్షణ చర్యల్లో అప్రమత్తం చేయాలన్నారు, సాధ్యమైనంత వరకు ముందస్తు చర్యలతో కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1 మన రాష్ట్రంలోకి విస్తరించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# 17మంది ఐఎఎస్‌ల బదలీ,పోస్టింగ్‌లు

≫సేతు మాధవన్, మధ్యాహ్న భోజనం పథకం ప్రత్యేకాధికారిగా ఎస్ఎస్ శోబిక,పాడేరు సబ్ కలెక్టర్‌గా పెద్దిటి ధాత్రిరెడ్డి,పెనుకొండ సబ్‌కలెక్టర్‌గా అపూర్వ భరత్,కొవ్వూరు సబ్ కలెక్టర్‌గా అశుతోష్ శ్రీవాస్తవ, కందుకూరు సబ్ కలెక్టర్‌గా జి,విద్యార్థి, తెనాలి సబ్‌కలెక్టర్‌గా ప్రభాకర్ జైన్, మార్కాపురం సబ్ కలెక్టర్‌గా రాహుల్‌మీనా, ఆదోని సబ్ కలెక్టర్‌గా శివనారాయణ శర్మ, రంపచోడవరం సబ్‌కలెక్టర్‌గా ఎస్.ప్రశాంత్‌కు మార్లు నియమితులయ్యారు.వీరిలో9మందిని బదిలీ చేసింది.8మంది కొత్తవారికి పోస్టింగ్‌లు ఇచ్చింది.

# మరో 49 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు

## 141కి పెరిగిన బహిష్కృత సభ్యుల సంఖ్య

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** ఈ రోజు లోక్‌సభలో గందరగోళం సృష్టించిన 49 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. ఈ ఎంపిలు మొత్తం శీతాకాల సమావేశాల్లో పాల్గొనే అవకాశం లేకుండా పోయింది. ఈ చర్యతో ప్రస్తుత సెషన్‌లో సస్పెన్షన్‌కు గురైన ఎంపిల సంఖ్య 141కి చేరింది. సోమవారం 33 మంది లోక్‌సభ ఎంపిలు, 45 మంది రాజ్యసభ ఎంపిలు అంటే మొత్తం 78 మంది ఎంపిలు సస్పెన్షన్‌కు గురయ్యారు. సస్పెండ్ అయిన ఎంపిల్లో డానిష్ అలీ, ప్రతిభాసింగ్, దినేష్ చంద్ర యాదవ్, ఎస్టీ హసన్, శశిథరూర్, సుప్రియాసూలే, డింపుల్ యాదవ్, రవ్‌నీత్ సింగ్ బిట్టు ఉన్నారు. దీంతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి సుశీల్ కుమార్ రింకూ, కాంగ్రెస్‌కు చెందిన మనీష్ తివారీ, చందేశ్వర్ ప్రసాద్, మాలారాయ్, కార్తీ చిదంబరం కూడా సస్పెండ్ అయ్యారు. ఎంపిల సస్పెన్షన్ ప్రతిపాదనపై పలువురు విపక్ష సభ్యులు నినాదాలు చేస్తూనే ఉన్నారు. ఎంపిని తిట్టినవాడు సభలో కూర్చుంటాడని, ప్రశ్నించిన వారిని సస్పెండ్ చేస్తున్నారని, ఇది ఏ ప్రజాస్వామ్యమని ఓ ఎంపి అన్నారు. నియంతృత్వానికి స్వస్తి పలకాలి. లోక్‌సభలో ప్లకార్డులతో నిరసన తెలిపి, హెచ్చరించిన తర్వాత కూడా రచ్చ కొనసాగించినందుకు ఈ ఎంపిలను సస్పెండ్ చేశారు. మహాబలిసింగ్, ఎం.దనుష్కుమార్, ఎస్.సెంథిల్‌కుమార్, దినేశ్వర్ కామత్‌లను కూడా సస్పెండ్ చేశారు. కొత్త సభకు ఎవరూ ప్లకార్డులు తీసుకురాకూడదని ఇప్పటికే నిర్ణయించామని, అయినా అదే చేశారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఈ ఎంపిలందరినీ శీతాకాల సమావేశాల మొత్తానికి సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ తర్వాత, డింపుల్ యాదవ్ మాట్లాడుతూ, మేము మా అభిప్రాయాలను తెలియజేయాలను కుంటున్నాము కాబట్టి ఈ చర్యతీసుకున్నాము. పార్లమెంట్ భద్రత విషయంలో జరిగిన పొరపాట్లపై చర్చ జరగాలని, ప్రభుత్వం సమాధానం చెప్పాలని మాత్రమే కోరుతున్నామని అన్నారు. పోలీసులంతా అమిత్ షా ఉన్న తర్వాత ఇక్కడికి వచ్చి ఎందుకు మాట్లాడలేకపోయారని ఫరూక్ అబ్దుల్లా అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
అష్టమి మ.1.07, ఉత్తరాభాద్ర రా.11.10,
వ.ఉ.7.24-8.55, దు.ఉ.8.44-9.28,
2) రా.10.47-11.38
శుభసమయం లేదు, మూల కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** గంటలు గంటలుగా ప్రతివిషయంలోనూ ఆలోచించే విధానాలకు స్వస్తి చెబుతారు.

**వృషభం:** పొరపాటు సమాచారాన్ని విని నిజమని నమ్ముతారు. పొదుపు పథకాలపైన దృష్టిని సారిస్తారు.

**మిథునం:** మీ ప్రణాళికలు ఆలోచనలు, పద్ధతులు నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకోగలుగుతాయి.

**కర్కాటకం:** ఆధునిక కాలానికి తగిన విధంగా వ్యవహార శైలిలో మార్పులను చేయాలని భావిస్తారు.

**సింహం:** అనుకూలమైన ఉత్తర్వులను అందుకుంటారు. చురుకుదనాన్ని కలిగి ఉంటారు.

**కన్య:** గృహం మార్పు చేయాలన్న ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ఓర్పు కలిగి ఉంటారు.

**తుల:** అధిక ధనవ్యయం ఉన్నప్పటికీ సర్దుబాట్లను చేయగలుగుతారు. ఆర్థిక స్థితి ప్రతికూలంగా ఉంటుంది.

**వృశ్చికం:** చాలా వరకు నేడు మీ అభిప్రాయాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడతాయి. ధనలాభం.

**ధనుస్సు:** వస్త్రధారణ, అలంకరణ పట్ల ఎక్కువ శ్రద్ధను కనబరుస్తారు. సమస్యలు తగ్గుముఖం పడతాయి.

**మకరం:** ఉన్నత విద్య, విధి నిర్వహణలో సంతృప్తిని వ్యక్తపరుస్తారు. వస్తు కొనుగోలు.

**కుంభం:** ఇంచుమించుగా ప్రతివిషయంలోనూ ఎంతోకొంత అనుకూలతను సాధిస్తారు.

**మీనం:** నిజమైన ప్రేమాభిమానాలను కనబరచే వారిని గుర్తించగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:19/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 126845
2nd Prize Rs.7000/- 04872
3rd Prize Rs.3500/-
13836 20385 28792 56292 56498
71423 83856 87543 89372 99698
4th Prize Rs.200/-
0906 1291 2147 2285 3319 4188 5096
6008 6300 9927
5th Prize Rs.100/-
1282 1883 2110 2601 6019 6602 8575
9028 9475 9477
6th Prize Rs.50/-
0022 1352 2590 4731 6585 7736 8890
0048 1491 2605 4909 6599 7794 8960
0172 1560 2927 5046 6672 7809 9066
0178 1574 3364 5188 6716 7886 9174
0266 1702 3478 5415 6740 7892 9327
0360 1842 3672 5511 6876 8210 9361
0473 1897 3843 5538 6907 8320 9421
0746 1946 3885 5587 6941 8408 9437
0794 1970 3891 5859 7005 8443 9518
0848 2031 4037 5968 7093 8586 9841
0948 2340 4146 6031 7214 8604
1203 2387 4239 6067 7230 8729
1220 2399 4307 6210 7231 8738
1233 2412 4339 6405 7301 8801
1236 2568 4547 6459 7321 8804

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 417284
2nd Prize Rs.7000/- 61924
3rd Prize Rs.3500/-
00842 09850 19908 38953 43529
47179 49662 79701 82744 99051
4th Prize Rs.200/-
0383 0704 3313 4696 5992 6328 7994
8114 8804 9638
5th Prize Rs.100/-
1073 2303 3421 3553 3802 4394 4856
7090 8309 9191
6th Prize Rs.50/-
0022 1348 2733 4398 6219 8085 9219
0025 1480 2734 4646 6240 8252 9534
0176 1581 2956 4759 6424 8323 9573
0219 1653 3188 4776 6735 8415 9664
0264 1712 3559 4920 6743 8486 9678
0354 1813 3586 4990 6746 8489 9688
0359 1903 3640 5002 6897 8552 9730
0361 2063 3645 5042 7005 8611 9780
0447 2064 3820 5242 7219 8708 9786
0490 2105 4038 5266 7332 8777 9960
0647 2213 4156 5497 7384 9003
0738 2384 4159 5823 7689 9062
0823 2528 4167 5951 7914 9108
1035 2538 4179 6116 7924 9143
1209 2708 4350 6206 7969 9171

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:19/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 174949
2nd Prize Rs.7000/- 94206
3rd Prize Rs.3500/-
03804 12146 38750 44113 57800
60773 64700 68915 83116 85602
4th Prize Rs.200/-
0708 1882 2421 2860 3664 5226 5571
6744 7565 9246
5th Prize Rs.100/-
0543 1993 2079 3654 5125 5172 7901
7932 8852 8901
6th Prize Rs.50/-
0011 1577 3214 4028 5706 7017 8550
0054 1623 3249 4155 5732 7047 8621
0422 1799 3261 4245 5942 7125 8988
0503 1948 3264 4311 5981 7137 9015
0587 2036 3306 4364 6103 7251 9080
0630 2296 3352 4551 6309 7307 9230
0646 2304 3476 4578 6415 7342 9308
0705 2360 3504 4741 6483 7430 9506
0706 2538 3584 4807 6487 7528 9707
0809 2595 3691 4827 6580 7594 9821
0930 2647 3710 4835 6582 7660
0952 2664 3740 5132 6692 7665
0994 3020 3887 5210 6747 8145
1339 3082 3923 5427 6759 8273
1529 3126 3942 5474 6818 8289

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 739303
2nd Prize Rs.7000/- 26719
3rd Prize Rs.3500/-
14126 26735 27714 38649 39666
47533 63727 70432 78308 91027
4th Prize Rs.200/-
1659 2355 4706 5594 5596 7655 7662
8652 8928 9243
5th Prize Rs.100/-
0418 0496 1889 2834 5147 5879 7217
8409 8476 8911
6th Prize Rs.50/-
0099 1342 3159 5514 6931 8142 9480
0114 1495 3277 5604 6953 8170 9504
0158 1674 3534 5770 7144 8179 9595
0495 1679 3711 5847 7317 8486 9607
0522 1864 4277 5891 7333 8765 9689
0586 2087 4417 5911 7504 8822 9762
0654 2103 4433 5976 7526 8887 9811
0748 2264 4531 6240 7597 8969 9823
0759 2354 4546 6470 7608 9103 9881
0823 2615 4673 6539 7623 9141 9939
0871 2619 4701 6576 7737 9296
1120 2650 5074 6602 7786 9319
1149 2705 5301 6619 7815 9385
1175 2910 5379 6733 8015 9407
1295 3104 5511 6859 8054 9425

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:19/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 252115
2nd Prize Rs.7000/- 61458
3rd Prize Rs.3500/-
00175 29104 30715 40546 50467
55977 66274 77920 80822 94476
4th Prize Rs.200/-
0037 1586 2013 3689 4392 5928 8637
8940 9942 9989
5th Prize Rs.100/-
1031 1951 2010 5803 6990 7441 8054
8176 8555 8933
6th Prize Rs.50/-
0056 1670 2800 4472 5893 7374 9010
0087 1751 3162 4500 5980 7451 9080
0095 1855 3301 4529 6020 7478 9109
0247 2017 3611 4734 6308 7498 9213
0356 2024 3645 4910 6353 7730 9235
0436 2077 3665 5094 6497 7811 9462
0588 2171 3680 5097 6549 8225 9540
0606 2179 3747 5104 6655 8303 9794
0824 2211 4031 5309 6659 8315 9828
0915 2316 4034 5345 6667 8459 9935
1075 2361 4129 5363 6918 8504
1109 2408 4251 5367 6921 8550
1163 2561 4277 5779 6954 8707
1227 2718 4301 5824 7121 8743
1274 2784 4368 5839 7308 8852

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 386891
2nd Prize Rs.7000/- 13003
3rd Prize Rs.3500/-
32845 56415 58096 74922 78214
82569 87627 88388 88755 90322
4th Prize Rs.200/-
0090 1679 1888 2388 3435 4794 5469
5644 6055 7047
5th Prize Rs.100/-
1491 1944 1960 3404 3483 5208 6442
7762 8042 8997
6th Prize Rs.50/-
0037 1167 2580 3782 6181 8229 9377
0114 1260 2660 4272 6393 8242 9484
0243 1419 2716 4314 6453 8298 9505
0255 1426 2906 4604 6589 8392 9513
0333 1477 2917 4891 6606 8448 9520
0377 1547 2970 5053 6724 8520 9726
0458 1749 3006 5178 6846 8650 9762
0495 1759 3019 5231 6871 8677 9803
0550 1822 3047 5289 7044 8737 9834
0696 1851 3122 5414 7108 8764 9892
0699 2263 3371 5588 7151 8850
0945 2342 3497 5605 7550 8923
1023 2437 3535 5706 7759 9115
1047 2444 3657 5740 7761 9204
1103 2556 3686 6166 7832 9298

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:19/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 292174
2nd Prize Rs.7000/- 80311
3rd Prize Rs.3500/-
05844 10001 21186 50572 54963
66355 66707 67303 77590 91598
4th Prize Rs.200/-
0352 0827 1306 2971 3853 4872 4917
5159 6508 6546
5th Prize Rs.100/-
1291 1663 1855 2846 3612 4314 5418
7158 7173 8455
6th Prize Rs.50/-
0189 2448 4173 5730 7187 8342 9517
0531 2458 4184 5750 7269 8357 9536
0752 2567 4346 5833 7294 8454 9623
0847 2810 4365 5960 7335 8524 9639
0939 2998 4433 6135 7357 8525 9670
0967 3055 4442 6419 7403 8580 9690
1073 3126 4510 6428 7551 8723 9693
1150 3165 4685 6544 7610 8829 9697
1382 3505 4712 6566 7840 8856 9915
1617 3618 4974 6625 7946 8870 9916
2022 3633 5219 6854 7988 8874
2164 3636 5355 6872 8015 8984
2233 4003 5413 6882 8025 9004
2309 4113 5628 7096 8204 9071
2360 4149 5700 7144 8279 9117

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 697492
2nd Prize Rs.7000/- 57359
3rd Prize Rs.3500/-
00434 14491 38730 38765 40880
55409 62733 73889 78839 87253
4th Prize Rs.200/-
0999 1946 4399 5102 6116 7347 7844
8498 8801 9507
5th Prize Rs.100/-
1637 3222 3986 6903 7227 8067 8311
8714 9652 9721
6th Prize Rs.50/-
0151 1304 2933 4089 5245 6746 9189
0260 1459 3014 4105 5304 7162 9413
0323 1554 3068 4391 5368 7175 9471
0396 1557 3088 4442 5406 7369 9500
0450 1797 3097 4489 5410 7402 9551
0551 1853 3276 4503 5473 7496 9587
0557 2027 3283 4816 5632 7650 9631
0615 2154 3330 5004 5777 7767 9837
0756 2178 3451 5019 5876 8264 9913
0774 2272 3489 5021 5883 8365 9944
1040 2318 3510 5039 6122 8485
1079 2632 3562 5040 6131 8657
1163 2641 3765 5135 6153 8918
1217 2687 3805 5197 6230 9099
1247 2832 3981 5232 6422 9166

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:19/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 425146
2nd Prize Rs.7000/- 36764
3rd Prize Rs.3500/-
07594 09389 11565 19441 32550
53741 58082 58379 61526 70421
4th Prize Rs.200/-
0597 0824 1086 3040 4626 6023 6078
7516 8430 9417
5th Prize Rs.100/-
0634 2395 2434 3434 4847 5534 6612
8288 8712 9031
6th Prize Rs.50/-
0001 1551 2826 4095 5777 7076 8793
0094 1612 2934 4135 5906 7081 8864
0203 1660 3042 4136 5943 7216 8985
0265 1715 3156 4229 5948 7269 9087
0343 1817 3206 4247 6019 7331 9563
0613 1853 3227 4366 6028 7420 9624
0620 1972 3315 4445 6121 7457 9684
0767 1974 3461 4600 6151 8012 9918
0860 2119 3464 4978 6726 8092 9950
0984 2125 3644 5058 6785 8127 9967
1059 2211 3713 5085 6836 8191
1190 2230 3860 5098 6895 8319
1200 2478 3975 5246 6905 8343
1239 2672 3990 5402 7039 8511
1248 2759 4027 5737 7052 8623

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 534241
2nd Prize Rs.7000/- 53347
3rd Prize Rs.3500/-
11149 35436 38921 55717 57569
67750 88438 90891 92953 97332
4th Prize Rs.200/-
1123 2268 2470 2573 3594 5938 6157
6395 7292 8076
5th Prize Rs.100/-
0390 1216 1279 5441 6370 6499 7417
7811 8323 9733
6th Prize Rs.50/-
0167 1256 2624 4954 6789 8197 9484
0207 1275 2644 4972 7019 8276 9515
0219 1302 2663 5024 7104 8295 9618
0258 1331 2734 5154 7295 8381 9643
0279 1355 2748 5166 7328 8578 9654
0317 1676 2787 5378 7411 8611 9719
0318 1743 3233 5399 7433 8721 9777
0574 1901 3290 5506 7584 8826 9814
0691 2038 3300 5521 7699 8853 9825
0779 2258 3441 6084 7769 8984 9919
0821 2337 3818 6312 7800 9120
1050 2346 3969 6352 7880 9299
1054 2517 4406 6447 7934 9412
1078 2568 4758 6656 8002 9434
1253 2616 4785 6753 8148 9437

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:19/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 843327
2nd Prize Rs.7000/- 54464
3rd Prize Rs.3500/-
19364 21622 32210 32759 43919
65448 76139 76900 87455 98637
4th Prize Rs.200/-
1898 2314 3246 6493 6853 7117 7576
8014 8450 9129
5th Prize Rs.100/-
0402 0622 0950 1381 3231 4320 4349
8256 8596 8792
6th Prize Rs.50/-
0002 0876 2257 3307 4744 5971 8182
0105 1017 2305 3430 4753 6029 8200
0126 1042 2309 3519 4774 6274 8606
0227 1062 2556 3563 4877 6585 8635
0277 1127 2674 3584 4998 6589 8854
0290 1200 2687 3626 5025 6795 8987
0341 1341 2761 3865 5030 6813 9504
0354 1434 2819 3899 5113 7012 9652
0445 1527 2853 3974 5134 7129 9747
0458 1551 2894 4019 5253 7342 9851
0612 1684 3030 4107 5344 7484
0679 1794 3047 4136 5385 7545
0698 1802 3084 4173 5465 7600
0711 1836 3232 4286 5611 7762
0803 1911 3263 4705 5885 8034

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 742977
2nd Prize Rs.7000/- 42146
3rd Prize Rs.3500/-
18137 29418 31626 39917 42212
53384 64986 75732 86244 97727
4th Prize Rs.200/-
0148 1511 4680 5006 5040 5936 6878
8197 8489 8932
5th Prize Rs.100/-
1270 1704 4511 5429 6186 6611 8831
9291 9296 9826
6th Prize Rs.50/-
0113 0984 2565 4969 6094 7113 8712
0209 1103 2970 5077 6099 7182 8897
0303 1456 3172 5163 6103 7314 9167
0311 1600 3216 5287 6130 7322 9262
0340 1734 3329 5289 6324 7387 9308
0377 1800 3388 5425 6385 7420 9399
0445 2002 3551 5467 6432 7646 9490
0471 2024 3654 5503 6514 7695 9692
0515 2152 3820 5561 6609 8073 9743
0643 2185 3845 5596 6681 8110 9964
0723 2245 4024 5699 6725 8247
0731 2257 4062 5749 7022 8313
0732 2267 4141 5776 7033 8324
0762 2429 4405 5993 7080 8332
0976 2522 4562 6068 7101 8705

20-12Pg3exHMNWJQECR:Layout 1 1/1/02 6:53 AM Page 1



## జగన్‌రెడ్డికి అంగన్‌వాడీల ఆవేదన కనిపించడం లేదా?

### - 8 రోజులైనా వారి సమస్యలు పరిష్కరించలేదు
### - అంగన్‌వాడీల సమ్మెలో మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో**

వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి అంగన్‌వాడీ మహిళల శాపం తగలక తప్పదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. గత ఎనిమిది రోజులుగా సమ్మె బాటలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు మంగళవారం, ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేస్తుండగా పరిటాల సునీత, కలిసి తన మద్దతు తెలిపారు. మీ పోరాటంలో చివరి వరకు తెలుగుదేశం పార్టీ కలిసి ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు అంగన్‌వాడీలకు కేవలం 4200 మాత్రమే వేతనం ఉండేదని, కానీ చంద్రబాబు ఏకంగా 10500కు ఆ వేతనాన్ని పెంచారని గుర్తు చేశారు. అలాగే ఆయాలకు 3వేలు ఉండగా 6వేలు పెంచారన్నారు. కానీ సీఎం జగన్ నాలుగున్నరేళ్లలో కేవలం 1000 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. ఎన్నికల ముందు తెలంగాణ కంటే 1000 రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పిన జగన్‌వారిని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇచ్చిన హామీలు అడుగుతుంటే అంగన్‌వాడీల సమ్మెను అణిచివేసే ప్రభుత్వం చేస్తున్నారన్నారు. 8 రోజులైనా వారితో చర్చలకు జరపకుండా సచివాలయ సిబ్బంది ఇతర ఉద్యోగులతో అంగన్‌వాడీ కేంద్రాలు తెరిపిస్తున్నారని మండిపడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఏవైనా వస్తువులు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ఆమె ప్రశ్నించారు. చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలపై ఆధారపడి ఎంతో మంది పిల్లలు పేదలు ఉ న్నారని, ప్రస్తుతం వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇవన్నీ జగన్ మోహన్‌రెడ్డి కళ్లకు కనిపించడం లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలను రేపు జరగనున్న యువగళం ముగింపు సభలో చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని పరిటాల సునీత హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ ఆయాలు పాల్గొన్నారు.

## జెమ్స్ హాస్పిటల్ కేంద్రంగా ముగ్గురు పేషెంట్ల అవయవదానం

**శ్రీకాకుళం, డిసెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీకాకుళంలోని జెమ్స్ హాస్పిటల అవయవ దానానికి కేంద్ర బిందువుగా నిలిచింది. గత ముప్పయి రోజుల వ్యవధిలో ముగ్గురు బ్రెయిన్ డెడ్ పేషెంట్ల కుటుంబీకులు తమ వారి అవయవాలు దానం చేసేందుకు ముందుకొచ్చారు. తాజాగా బ్రెయిన్ డెడ్ అయిన పేషెంట్ పి.రాజేశ్వరరావు అవయవదానానికి ఆయన కుటుంబ సభ్యులు సుముఖత వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం రావివలస గ్రామానికి చెందిన రాజేశ్వరరావు అనే వ్యక్తి మెదడులో రక్త నాళాలు చిట్లి చికిత్స కోసం ఈనెల 14వ తేదీన జెమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఆస్పత్రి వైద్యులు గత ఐదు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. అయితే, రాజేశ్వరరావు చికిత్సకు ఏమాత్రం స్పందించలేదు. దీంతో వైద్యులు అవయవదానంపై ఆయన కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన కుటుంబ సభ్యులు సుముఖత వ్యక్తం చేయడంతో రాజేశ్వరరావు గుండెను తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి, లివర్‌ను విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, కళ్ళను రెడ్‌క్రాస్‌కు శ్రీకాకుళం జెమ్స్ హాస్పిటల్ నుంచి విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు హెలీకాప్టర్ ద్వారా తరలించారు. అవయవదానం చేసిన రాజేశ్వరరావుకు జెమ్స్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు.

## భవానీ మాల దీక్ష విరమణలకు పనులు ప్రారంభం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 19, ప్రభాతవార్త' :**

దుర్గమ్మభక్తులు ఏటా స్వీకరించే భవానీ మలల దీక్షల విరమణల పనులకు మంగళవారం నాంది పలికారు. ముందుగా ఆలయ పండితులు పూజాదికాలు నిర్వహించిన తదుపరి ఇఓ కెఎస్‌రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబులు పాల్గొని పనులు ప్రారంభించారు. అనంతరం ఇఓ దీక్ష విరమణలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆలయ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో దీక్ష విరమణలకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## తిరుమల సమాచారం

## సంప్రదాయంతో వందల సంవత్సరాలుగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### - ఉదయం 11గంటలకు సర్వదర్శనం ప్రారంభం



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:**

ధనుర్మాసంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం పురస్కరించుకుని వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు మంగళవారం వేడుకగా కోయిల్ ఆళ్వారు తిరుమంజనం నిర్వహించారు. తిరుమల ఆలయంలో వందలసంవత్సరాలుగా ఈ మహాయజ్ఞం కార్యక్రమం చేపడుతున్నట్లు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. గర్భాలయం, ఉప ఆలయాల గోడలకు ముప్పు వాటిల్లకుండా సుగంధ భరితమైన పరిమళ ద్రవ్యాలతో ప్రోక్షణం చేసినట్లు చెప్పారు. మంగళవారం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు నాలుగు గంటలపాటు దేవదేవుని ఆలయంలో కోయిల్ ఆళ్వారు తిరుమంజనం చేపట్టారు. మూల విరాట్టును పట్టుపరదాతో కప్పివేసి ఆనంద నిలయం నుండి బంగారువాకిలి, వెండివాకిలి, ధ్వజస్తంభం, ఆలయంలోని ఉప ఆలయాలు, ఆలయప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామాగ్రి వస్తువులను నీటితో శుభ్రంచేశారు. శుద్ధిపూర్తయిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు. పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ,కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. చివరగా స్వామివారికి కప్పిన పరదాను తొలగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యం నివేదించారు.

ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, అశ్వర్థనాయక్, నాగసత్యం, డాక్టర్ తిప్పేస్వామి, తిరుపతి నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి,

ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్, ఆలయ పేష్కార్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి కలియుగవైకుంఠం ముస్తాబు

### - ఆలయం ముందు పుష్పాలంకరణలతో భారీ సెట్టింగ్స్

**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:**

వైష్ణవాలయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనంద నిలయంలోని వైకుంఠ ద్వారాలను తెరచే శుభముహూర్తాన భక్తులు భారీగా తరలిరానున్నారు. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం లోపల, పరిసరాలను పూర్తిగా విద్యుద్దీపాలంకరణలు, పుష్పాలంకరణలు పనులు మొదలుపెట్టారు. స్వామివారు దేవ వైకుంఠాన్ని తలపించేలా ఆలయం ముందుభారీ సెట్టింగ్స్ రూపుదిద్దుకుంటోంది. టిటిడి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. టోకెన్,టిక్కెట్ లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. ఈ నేపధ్యంలో ఇలాంటి భక్తులకు వైకుంఠద్వార దర్శనం చేసుకున్న అనుభూతి కల్పించేలా ఈ సెట్టింగ్స్,శ్రీమహావిష్ణువు, వైకుంఠద్వారం, వివిధ దేవతారూపాల సెట్టింగ్స్ చేస్తున్నారు.

## బహుముఖ ప్రతిభతోనే పోటీ ప్రపంచంలో రాణింపు

### - సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి
### - విజయవాడ వేదిక 26వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్

**విజయ వాడ, డిసెంబరు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో బహుముఖ ప్రతిభను కనబరిచినప్పుడే ఆశించిన లక్ష్యాలను తీనుకుంటున్నామని తెలిపారు. సాధించగలుగుతామని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. కేవలం విద్యకే పరిమిత్త కాకుండా క్రీడా విభాగంలో సైతం విద్యార్ధులు తమదైన ప్రతిభను చాటాలన్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం 26వఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను కమీషనర్ ప్రారంభించారు. అతిధ్య జట్టు నుండి క్రీడా జ్యోతిని స్వీకరించిననాగరాణి, శాంతి కపోతాలను ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో క్రీడా సౌకర్యాల పెంపుకు అవసరమైన చర్యలు



క్రీడలతో విద్యార్ధులు మానసిక వత్తిడిని అధికమించి మరింతగా విద్యపై దృష్టి నిలపగలుగుతారిన చదలవాడ నాగరాణి పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలలో కృష్ణా రీజియన్‌కు చెందిన 19 పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 508 మంది క్రీడాకారులు తమ సత్తా చాటేందుకుపోటీ పడుతున్నారు. మొత్తం 18 రకాల క్రీడాంశాలలో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్య, శిక్షణా మండలికార్యదర్శి కెవి రమణ బాబు, పంయిక్త కార్యదర్శి జానకిరామయ్య, ప్రాంతీయ సంయిక్త సంచాలకులు జెఎస్ఎన్ మూర్తి, ఉప సంచాలకులుకె విజయభాస్కర్, ఎంవివి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయసారధి తదితరులు పాల్గొన్నారు.



వైద్యులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## అనంత సూపర్ స్పెషాలిటీ మైలురాయి

### - 100 యాంజియోప్లాస్టీ, 300 యాంజియోగ్రాం పూర్తి
### - కార్డియాలజీ, న్యూరో వైద్య సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

అనంత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మైలురాయి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో దిగ్విజయంగా నూరు యాంజియోప్లాస్టీ, 300 యాంజియోగ్రామ్ శస్త్ర చికిత్సలు పూర్తి అయిన సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, కియా సిఇఒ డాంగిలిలు కేక్ కట్ చేసి వైద్యులను అభినందించారు. ఈ సందర్భంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలకు సంబంధించిన వెబ్ సైట్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెనుకబడిన అనంతపురం వంటి ప్రాంతంలో అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నానరు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 7 విభాగాలలో స్పెషలిస్ట్ వైద్యులతో సేవలు అందించడం జరుగుతోందన్నారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరో సర్జరీ విభాగాలు అందుబాటులోకి రావడం వల్ల పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గతంలో తాను ఎంపిగా ఉ న్న సమయంలో మెడికల్ కళాశాలకు అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు అయిందన్నారు.

కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో సూపర్ స్పెషాలిటీని అందుబాటులోకి తీసుకొచ్చి రోగులకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా కార్పోరేట్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమాల్లో భాగంగా కియా ఆర్డిటి వంటి సంస్థలు మ ఉందుకు వచ్చి సూపర్ స్పెషాలిటీకి అవసరమైన వైద్య పరికరాలు అందించడం అభినందనీయమన్నారు. రాయలసీమలోనే అనంతపురం సూపర్ స్పెషాలిటీ మైలురాయిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## చెంగల్వరాయునికి కోటి దండాలు షణ్ముఖునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి,తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది,స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.



## ట్రోలింగ్ చేసిన వారిపై దాఖలైన కేసుపై హైకోర్టు విచారణ

**ట్రోలింగ్‌కేసులపై విచారణ 4 వారాలు వాయిదా**

విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి: శాసనసభలో విపక్షనేత చంద్రబాబు అరెస్ట్ సందర్భంలో న్యాయమూర్తులపై సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ జరిగింది.వీటికి బాధ్యులపై క్రిమినల కంటెంప్ట్ కింద దాఖలైన పిటిషన్లపై మంగళవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది.తదుపరి విచారణను న్యాయస్ధానం మరో నాలుగు వారాలు వాయిదా వేసింది.ఈ కేసులో గత విచారణ సందర్భంలో న్యాయస్ధానం 26 మంది ప్రతివాదులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.నేటి విచారణ సందర్భంగా అడ్వోరేట్ జనరల్ శ్రీరామ్ మాట్లాడుతూ కోర్టు ఆదేశించిన ప్రతివాదులో అయిదుగురికి నోటీసులు జారీ కాలేదని వెల్లడించారు.వారి ఆచూకి గుర్తించటం కష్టంగా మారిందని కోర్టుకు తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో నకిలీ అకౌంటుతో పోస్టింగ్‌లు పెట్టినట్లు ఆయన న్యాయస్ధానం దృష్టిలో పెట్టారు.న్యాయమూర్తులను దూషిస్తూ పెట్టిన పోస్టుల్లో ఎక్కువ భాగం ఫేక్ అకౌంట్లు అని వివరించారు.వారికి నోటీసులు ఇవ్వటానికి సమయం కావాలని ఆయన న్యాయస్ధానాన్ని కోరారు.ఈ కేసులో కౌంటరు దాఖలు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

నాలుగు వారాల్లో తదుపరి విచారణ జరుగనున్న దృష్ట్యా ఆ లోపు కౌంటరు దాఖలు చేయాలని సూచించింది.ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌ల చంద్రబాబు అరెస్ట్ తరువాత ఆయన పిటిషన్ల విచారించిన న్యాయమూర్తులు,వారికుటుంబ సభ్యులపైన, విజయవాడ ఏసీబీ కోర్టు మహిళా న్యాయమూర్తిపైన దూషణలతో,

అశ్లీలమైన రీతిలో పోస్టింగ్స్ పెట్టడంతో వాటిని ఏపీ ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళింది. న్యాయమూర్తులపై సామాజిక మాధ్యమాల వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని గుర్తించి,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది.

## ఏసిబికి చిక్కిన అవినీతి అధికారి

### - లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సెబ్ ఉద్యోగి

**ఒంగోలు, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లాలో ఏసీబీ అధికారులు అవినీతి మరిగిన చేపలను పట్టుకోవడంలో కాస్త వేగం పెంచారు. వరుసగా అవినీతి అధికారులను కటకటాల వెనక్కు పంపుతున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం ఒంగోలు సెబ్ జాయింట్ డైరక్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు చేపట్టి లంచం తీసుకుంటున్న మహ్మద్ ఫరూక్ అనే అధికారిణి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలుకు చెందిన స్వర్ణ మల్లిఖార్జునరావుకు చెందిన ఓ కారును టంగుటూరు మండలం జమ్ములపాలెంకు చెందిన డ్రైవర్ పట్టెల కుమార్ తీసుకుని ఇతర రాష్ట్రాల మద్యం తీసుకువచ్చి జిల్లాలో విక్రయాలను సాగిస్తుండేవారు. ఈ నేపధ్యంలో కుమార్‌ని పట్టుకున్న సెబ్ అధికారులు కారును స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. కారు యజమాని మల్లిఖార్జునరావు తన కారు కోసం సెబ్ ఉన్నతాధికారులకు అప్పీలు చేసుకోవడంతో రూ.60వేలు ఫైన్ విధించారు. అధికారులు విదించిన అపరాధ రుసుమును చెల్లించిన అనంతరం మల్లిఖార్జున అధికారులను సంప్రదించారు. అయితే ఫైన్ చెల్లించినా కారు రిలీజ్ ఆర్డర్ కోసం క్యాంప్ క్లర్క్ ఫరూక్ అహ్మద్ రూ.15వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ముందుగా రూ.8వేలు చెల్లించిన మల్లిఖార్జునరావు తాజాగా మరో రూ.7వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు ఫరూక్ అహ్మద్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



## దేశవ్యాప్తంగా భావి ఇంజనీర్ల ప్రతిభ వెలికితీసేందుకే ఆదిత్యలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. భారతదేశం అంతటా 47 నోడల్ కేంద్రాల్లో ఏకకాలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుండగా న్యూఢీల్లీ లో ప్రారంభమైన కార్యక్రమానికి ఏఐసిటీఇ చైర్మన్ ప్రొ టి.జి.సీతారాం అధ్యక్షత వహించగా ఆదిత్య క్యాంపస్ నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసిటీఇ ప్రతినిధులు ముఖ్య అతిథిగా "యుక్తి" అంకుర సంస్థ వ్యవస్థాపకుడు ప్రణవ్ దీక్షిత్, గౌరవ అతిథి ఐ4 సి కంపెనీ మేనేజర్ సౌరభ్ ఉబాలే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువ ఇంజనీర్లు ఈ రోజు ఉదయం నుంచి రేపు రాత్రి వరకు నిర్విరామంగా విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలకు పదును పెడుతూ నూతన ఆవిష్కరణలు ప్రపంచం ముందుకు తీసుకు వస్తారని అవి ఫల ప్రథంగా విజయవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన ఆవిష్కరణలతో దేశ వ్యాప్తంగా ఉన్న భావి ఇంజనీర్ల ప్రతిభను వెలికి తీయడానికి గౌరవ ప్రధాని మోడీ ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వివరించారు. ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో దేశం నలుమూలల నుండి మొత్తం 27 టీంలు 189 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆలోచనలను ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లక్ష్మణరావు, డీన్ డాక్టర్ ఎస్. రమాశ్రీ, డీన్ జే.డి. వెంకటేష్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



భట్టివిక్రమార్కను శాలువా కప్పి అభినందిస్తున్న రుద్రరాజు

## తెలంగాణా డిప్యూటి సిఎంకు రుద్రరాజు అభినందనలు

**విజయవాడ, డిసెంబర్ 19, ప్రభాతువార్త' :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కను ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మంగళవారం అభినందించారు.

ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. హైదరాబాద్‌కు వెళ్ళిన రుద్రరాజు డిప్యూటి సిఎంను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురూ తెలుగు రాష్ట్రాల రాజకీయ అంశాలపై అంతర్గత చర్చలు జరిపారు.

## 2024లో నగరి నుండే పోటీ

### - ఎవరికైనా టిక్కెట్ రాకుంటే అది వారిపొరబాటే - జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అందరూ కోరుకుంటున్నాం - మంత్రి రోజా



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం వల్ల స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవలందించే శక్తిని ఇస్తారని రాష్ట్రమంత్రి,నగరి ఎమ్మెల్యే ఆర్‌కె రోజా విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రప్రజలు బాగుండాలని, మళ్ళీ ముఖ్యమంత్రి జగన్ రావాలని ,ప్రజా సమస్యలు దూరమై అందరూ బాగుండాలని స్వామివారిని ప్రార్థించానన్నారు. వైసిపి కార్యక్రమాల్లో, మంత్రివర్గ సమావేశాల్లోనూ ముందువరుసలోనే నేనుంటానని, రెండుసార్లు నగరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచానని, 2024లో కూడా తనకు టిక్కెట్ ఇస్తారని, రాదు అని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తూ శునకానందం పొందుతున్నారని రోజా మండిపడ్డారు.

## ఏడుగంగమ్మల ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన - రూ.39లక్షలతో కొత్త ఆలయం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త** కాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఏడు గంగమ్మల ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలసి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు.మంగళవారం ఆయన పరిశీలించిన మీదట మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధ ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే జాతరలకు భిన్నంగా శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల జాతర నిర్వహించటం ఆనవాయితి అని వివరించారు. దేవస్థానం సారధ్యంలో నిర్వహించే జాతరకు సంబంధించి ముత్యాలమ్మగుడివీధిలో ఏడు గంగమ్మల ఆలయాన్ని నిర్మించారు. అయితే ఇది పురాతనమైన ఆలయం కావటంతో నూతన ఆలయాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించుటకు నిర్ణయించినట్లు శ్రీనివాసులు తెలిపారు. రూ.39లక్షలు నిధులు కేటాయించినట్లు తెలిపారు.

వార్త


మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.

-లాంగ్‌ఫెలో

# కలవరపెడుతున్న కరోనా?


కరోనా రక్కసి మళ్లీ విస్తరిస్తున్నదన్న వార్తలు సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. పూర్తిగా కనుమరుగైపోయిందని భావిస్తున్న ఈపిశాచి మళ్లీ దేశంలో బుసలుకొట్టేందుకు ప్రయత్నిస్తున్నదనే సమాచారంతో అధికారవర్గాలు అప్రమత్తమయ్యాయి. వాతావరణంలో వచ్చిన మార్పులో, ఇతర కారణాలో ఏమోకానీ ప్రపంచం మొత్తాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి శాంతించడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అస్తవ్యస్తమైన ప్రజాజీవితంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రయాణ సౌకర్యాలు, బస్సులు, రైళ్లు, విమానాలతోపాటు, హోటళ్లు, వాణిజ్యసముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు గత యేడాదిగా యధావిధిగా నడుస్తున్నాయి. ట్రాఫిక్ పరిస్థితి మామూలుస్థాయి కంటే పెరిగిపోయింది. కరోనాకాలంలో వచ్చిన నష్టాన్ని పూడ్చుకునేందుకు కొందరు వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పతాకస్థాయికి చేరింది. పాలకులు కూడా ఆదాయం పెరుగుతున్నదని సంతోషపడ్డారు. మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రచారాలు ఉధృతంగానే నిర్వహించుకున్నారు. కరోనా విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదనే చెప్పొచ్చు. దాదాపు కరోనా అంతర్థానమైందనే అనుకుంటున్న సమయంలో మళ్లీ ఆ మహమ్మారి దేశంలోకి ప్రవేశించింది. కొవిడ్ కేసులు పెరుగుతున్నాయని, గత 24 గంటల వ్యవధిలో కొత్తగా 260 కేసులు నమోదు కాగా ఐదుగురు మృతి చెందినట్లు సోమవారం కేంద్ర, ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేరళలో నలుగురు మరణించగా, ఉత్తరప్రదేశ్‌లో మరొకరు పరలోకానికి పయనం కట్టారు. కేరళలో ఈ కరోనా కొత్తరూపంలో జెఎన్-1 బయటపడినట్లు కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా అరవై ఏళ్లపైబడిన వారు ఇతర అనారోగ్య సమస్యలున్నవారు తప్పనిసరిగా మాస్క్‌లు ధరించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సోమవారం లేఖ రాసింది. జిల్లాల్లో అవసరం మేరకు కొవిడ్ పరీక్షలు జరిగేలా చూడాలని, ఆర్టీపిసిఆర్ టెస్ట్‌లను పెంచాల్సిందిగా సూచించింది. ముఖ్యంగా రాబోయే పండుగల సందర్భంగా వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్రం సూచించింది. జెఎన్-1 ఇన్ఫెక్షన్ ఇతర వేరియంట్ల కంటే భిన్నంగా వ్యాధి లక్షణాలను కలుగచేస్తుందా? అనే అంశంపై ఇంకా స్పష్టతలేదని కేంద్రం పేర్కొంది. పొరుగునున్న సింగపూర్‌లో భారీగా కేసులు నమోదవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే లాక్‌డౌన్ దిశగా ఆ దేశం అడుగులు వేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. మలేషియాలో కూడా కొత్త కేసులు వెలుగుచూస్తున్నాయి. డిసెంబరు రెండోవారంలోనే ఇరవైవేల కేసులకుపైగా నమోదయ్యాయి. జెఎన్-1 వేరియంట్ సోకిన వారికి జలుబు, సాధారణ జ్వరం, దగ్గు, ముక్కుకారడం, తలనొప్పి, ఒంటినొప్పులతోపాటు సాధారణ వైరల్ ఫీవర్ లక్షణాలు ఉండొచ్చని డాక్టర్లు చెబుతున్నారు. ఏదిఏమైనా పొరుగు రాష్ట్రాల్లో, దేశాల్లో వైరస్ పెరుగుతుండడంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇది ఏ రూపంలో ఎలా ఎవరికి సోకుతుందో ఇప్పటికీ శాస్త్రజ్ఞుల అంచనాలకు అందడం లేదు. డాక్టర్లకే అంతుబట్టడం లేదు. అసలు ఈ కరోనా సూక్ష్మక్రిములు ఆయా దేశాల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కొత్త కొత్త రూపాలతో, గుణాలతో విస్తరిస్తుందనేది మరొకవాదన. అయితే ఈ వ్యాధి సోకిన తర్వాత ప్రజల ప్రాణాలు కాపాడుతారనే నమ్మకం ప్రజల్లో రాను రాను సన్నగిల్లుతుందనే చెప్పొచ్చు. అందుకు కారణాలు ఎన్నోఉన్నాయి. అవసరమైన డాక్టర్లు కిందిస్థాయి సిబ్బంది లేకపోవడం అటుంచి మందుల కొరత కూడా తీవ్రంగానే ఉంది. మొదటిదశ, రెండోదశ కరోనా రక్కసివిజృంభణ తరుణంలో మనదేశ వైద్యఆరోగ్యవ్యవస్థ డొల్లతనం బయటపెట్టింది. ప్రాణవాయువు లాంటి కనీస అవసరాలు తీర్చలేకపోవడంతో ఎందరోప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది పాలకులనే. పొరపాట్లు, తప్పులు చేయడం మానవ సహజం. ఎండకు ఎండని, వానకు తడవని మనుషులు ఎలాఉండరో తప్పులు, పొరపాట్లు చేయని మానవులు ఉండరు. కానీ పొరపాట్లు, తప్పులు జరిగినప్పుడు అవే తప్పులు పొరపాట్లు మళ్లీమళ్లీ జరగకుండా తమను తామే సంస్కరించుకోవాల్సిన గురుతర బాధ్యత విజ్ఞుల లక్షణం. కరోనా మొదటి దశ ప్రారంభమైనప్పుడు దాని కదలికలో చేసే నష్టాల గూర్చి అంతగా తెలియకపోవచ్చు. కొన్ని నెలలసమయం మొదటి దశలో ఉన్నా ఆ ప్రయత్నం చేయలేదు. చప్పట్లు, దీపాలు లాంటి కార్యక్రమాలతో కాలం గడిపారే తప్ప పటిష్టమైన చర్యలు చేపట్టలేదు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అలాంటివి ఉపయోగపడి ఉండొచ్చు. చివరకు లాక్‌డౌన్‌వరకు వెళ్లాల్సి వచ్చింది. లాక్‌డౌన్ వల్ల దేశంఎంత నష్టపోయిందో వేరేచెప్పక్కర్లేదు. కోట్లాదిమంది కార్మికులు పడిన కష్టాలు వర్ణనాతీతం. ఒకరకంగా చెప్పాలంటే ప్రజాజీవితమే స్తంభించిపోయింది. ఆర్థికనష్టాన్ని అంచనా వేయలేం. ఇన్ని అనుభవాలు, ఇంతటి అపార నష్టం వాటిల్లిన తర్వాత కూడా రెండోదశగూర్చి అంచనా వేయలేకపోవడం పాలకులకు ముందుచూపు లేకపోవడమే. రెండో దశలో కూడా అవే తప్పులు, అవే పొరపాట్లతో భారీ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడే అసలువిషయం బయటపడుతుంది. ఇప్పుడు మళ్లీకరోనా కదలికలు కన్పిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు ప్రజారోగ్యంపై దృష్టిపెట్టాలి. అవసరం మేరకు నిధులు కేటాయించాలి. మొత్తం వైద్యరంగానికే చికిత్స చేయాలి.

మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్యౌషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

మహాత్ములు సంపద కలిగినప్పుడు వికసించిన తామర పువ్వులా ఉంటారు. ఆపదలను ఎదుర్కొనేటప్పుడు పెద్ద గండశిలవలె ధైర్యం చెడక ఉండరు.



భర్తృహరి

## ప్రజావాక్కు



### స.హ కమిషన్‌లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిది. పాలనలో పారదర్శకత పెంచి అవినీతిని నిర్మూలనకు బీజం వేసి, జవాబుదారీతనం పెంచే ఈ చట్టం అమలులోకి వచ్చి సుమారు 18 సంవత్సరాలు అవుతూ ఉన్నది. కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలి. గత ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం అయింది. ఈచట్టంప్రకారం ప్రతిప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన ప్రజా సమాచారఅధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి అందు బాటులో ఉంటారు. సమాచార బోర్డులు ఉండాలి. ప్రజలు వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తు చేస్తే నెల రోజులలోపు సమాచారం ఇవ్వాల్సి ఉన్నా ఏదో ఒక వంక చెబుతున్నారు. ఎన్ని అప్పీలు చేసినా కమిషన్ లేకపోవడం వల్ల చట్టం పూర్తిగా నీరుగారిపోయింది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### బోగస్ ఓట్లు తొలగించండి

రాష్ట్రంలో బోగస్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. దీనివల్ల మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం లేకుండా పోతుంది. మరణించినవారి ఓట్లను తొలగించాలి. ఒకే వ్యక్తికి రెండు చోట్ల అంటే స్వగ్రామంలో, వలసవెళ్లి పనిచేసే చోట ఓటు హక్కు కలిగి ఉంటున్నారు. అలాగే మహిళలు పెళ్లిఅయిన తరువాత ఇటు అత్తవారిఊరిలో, అటు కన్నవారిఊరిలో ఓటు హక్కు కలిగి ఉంటున్నారు. వీటిని తొలగించాలి. ప్రలోభాలకు ఆశపడి రెండు చోట్ల ఓటు హక్కుకలిగి ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఓటర్ ఐడికి కచ్చితంగా ఆధార్ నంబర్ లింక్ చేయబడితేనే ఓటు వేసే అవకాశం ఇవ్వాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ఉపాధి కల్పించాలి

అర్హులైన నిరుద్యోగులకు వారిప్రతిభను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి. కూర్చుండితింటే గుట్టలు కూడా కరిగిపోతాయి. పైగాప్రభుత్వం అత్తగారిచ్చే కానుకగా భావించి వారు బద్ధకస్తులుగా తయారయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఆర్థికంగాకుంటుపడిన వ్యవస్థనుగాడిలో పెట్టుటకు కొత్త ప్రభుత్వం జీవనోపాధి కల్పిస్తే వారి కాళ్లపై వారేనిలబడతారు. నిరుద్యోగులకు ఊపిరి పోసినట్లే.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### సమస్యలు పరిష్కరించాలి

అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు 12వ తేదీ నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను ఉపసంహరింపచేయకుండా అంగన్‌వాడీ పిల్లలను ప్రభుత్వపాఠశాలకు అటాచ్ చేసి మిడ్ డే మీల్ పెట్టమని చెప్పడాన్ని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య వ్యతిరేకించడం జరిగింది. కానీ నంద్యాల జిల్లా కలెక్టర్ అంగన్‌వాడీ ఉపాధ్యాయుల విధులు ప్రభుత్వ ఉపాధ్యాయులకు కేటాయించారు. దీన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ ఉపాధ్యాయుల మీద పని ఒత్తిడి అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అంగన్ వాడీ విధులు కూడా ఉపాధ్యాయులకు చేర్చడం వల్ల ఉపాధ్యాయుల బోధనా విధులకు ఆటంకం కలుగుతుంది. కావున ప్రభుత్వం వెంటనేఅంగన్‌వాడీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఉచిత ప్రయాణం ఎందుకు?

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది. ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం అవుతుంది. పూర్వాపరాలు అన్ని పరిశీలించి అర్హులకు మాత్రమే పథకం అందించేలా చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేట జిల్లా

### ధర్నాచౌక్‌ని ఏర్పాటు చేయాలి

తెలంగాణ ప్రభుత్వం మరో సముచితమైన నిర్ణయం తీసుకున్నది. ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉన్నదని వారి ప్రాథమిక హక్కులలో అది కూడా అంతర్భాగం అని రాజ్యాంగంలో ఉన్నదని గుర్తించి ధర్నాచౌక్‌ను నిరసన స్థలంగా గుర్తించడమే దాని పరమార్థం. ఆర్టికల్ 19ఏప్రకారం తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే ఉందని 19 బి ప్రకారం సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉందని 19సి ప్రకారం సంఘాలు స్థాపించే హక్కు ఉందని మనకు తెలుసు. స్వయంగా పోలీసు కమిషనరే ధర్నా చౌక్‌ని పరిశీలించాలి.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సామాజిక న్యాయానికి కులగణన ఏకైక సాధనం!

***1931 వరకు జనగణనతో కలిసి కులగణన జరిగింది. కానీ 1951తర్వాత జాతీయ ఐక్యతపేరుతో కులగణన నిర్వహిం చడం నిలిపివేశారు. జనాభా గణనతోపాటు ఎస్సీ, ఎస్టీల వివరాలు సేకరించడం జరుగుతుంది. కానీ ఓబిసిలు, ఇతర కులాలకు సంబంధించిన వివరాలను జనగణనలో సేకరిం చడం లేదు. కులగణన చేయడం ద్వారా కులవ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక విభజనకు దారి తీస్తుంది అనే విమర్శలు ఉన్నప్పటికీ సామాజిక అసమానతలను రూపుమాపి వెనుకబడిన తరగతుల వారికి సమాన అవకాశాలు కల్పించడానికి సామాజిక న్యాయాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన ఒక బలమైన ఏకైక సాధనం.***

**జి. వెంకటేశ్వరరావు**

చారిత్రకంగా భారతదేశంలో సామాజిక ఆర్థిక అంశాలు కులం ఆధారంగా నిర్ణయించబడ్డాయి. అందువలన కులం ఆధారంగానే రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి. అయితే రిజర్వేషన్లు ఒక్కటే అసమానతలను రూపుమాపలేవని 75 వసంతాలు అమలు తర్వాత కూడా మనకళ్లకు కనబడుతున్న సత్యం. అంతేకాక 1990ల తర్వాత నూతన ఆర్థిక సంస్కరణలు అమలులో భాగంగా ప్రైవేటీకరణ పెరిగిన తర్వాత రిజర్వేషన్ల ఫలితాలు నానాటికి కుదించుకుపోతున్నాయి. మొత్తం ఉద్యోగాలలో కేవలం రెండు శాతం మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలున్నాయి. ప్రస్తుతం 90 మంది కేంద్ర ప్రభుత్వం కార్యదర్శిలో ముగ్గురు మాత్రమే ఓబిసిలు ఎందుకు ఉన్నారు అనిప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవసరమైన ఉన్నత విద్యలో 2020-21 ప్రకారం జిఇఆర్ బీసీలు 35.8శాతం, ఎస్సీలు 23.1శాతం, ఎస్టీలు 18.9శాతం ఉంది. ఇది పెరిగినా ఉన్నత విద్య ఆకాంక్షలకు అవకాశాలకు మధ్య అంతరాన్ని సూచిస్తుంది. ఉన్నతవిద్యలో ప్రభుత్వ పెట్టుబడి పూర్తిగా తగ్గించడం, ప్రైవేటీకరణ పెరగడం వంటి కారణాలు వెనుకబడిన వర్గాల వారు వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత విద్య అవకాశాలను పొందడానికి ఆటంకంగా మారాయి. ఎఐఎస్‌హెచ్ఇ ప్రకారం భారతదేశంలో 65.1శాతం కాలేజీలుప్రైవేట్ రంగంలో 21.4శాతం మాత్రమే ప్రభుత్వరంగంలో ఉన్నాయి. ప్రభుత్వ కాలేజీల్లో ప్రవేశాలు 35శాతం మాత్రమే. ఓబిసిలు కేంద్రప్రభుత్వం ఉద్యోగాలలో రిజర్వేషన్ కోటా కూడా చేరుకోలేకపోతున్నారు. కేంద్రబడ్జెట్ గణాంకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 2014లో 33.38 లక్షల నుండి 2022 నాటికి 31.69లక్షలకు, గ్రూప్ ఎ సర్వీసులలో ఈ సామాజిక తరగతులు కోటా కన్నా తక్కువగా ఉన్నారు. 2014 నుండి 2022 మధ్య ప్రభుత్వరంగ సంస్థలలో ఐదులక్షల ఉద్యోగాలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు 8.86 లక్షల (2012-13) నుండి 7.5 లక్షలకు తగ్గారు. ఈ గణాంకాలు వెనుకబడిన తరగతుల ఉద్యోగ అవకాశాలను ఎంత తీవ్రస్థాయిలో కుదించి వేస్తున్నాయో తెలియచేస్తున్నాయి. ఇటీవలకాలంలో బీహార్‌లో నిర్వహించిన కులగణనల్లో వాస్తవాలు వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ప్రభుత్వ జోక్యం చేసుకోవలసిన అవసరాన్ని తెలియచేస్తుంది. మొత్తం జనాభాలో అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతం, మధ్యస్థవెనుకబడిపోయినవారు 27.13 శాతం, మొత్తం వెనుకబడిన తరగతులు 63.13 ఉన్నారు. కానీ రాష్ట్రంలో 16శాతంతో మైనారిటీగా ఉన్న ఉన్నత కులాల వారి చేతుల్లో అత్యధిక శాతం భూమి, ఇతర వనరులున్నాయి. ప్రభుత్వరంగ సంస్థల ఆధిపతులలో కూడా వారే అధికంగా ఉన్నారు. అత్యధికంగా ఉన్న దిగువ తరగతులవారు అనగా బిసి, ఎస్సీ, ఎస్టీలు భూమిలేని పేదలుగా, పట్టణాలలో కార్మికులుగా మిగిలారు. ఈ నేపథ్యంలో మేమెంతో మాకు అంత అనే వాదన పెరగడం సహజమైన, న్యాయమైన విషయం. దాని కొరకు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ వెనుకబడిన తరగతుల నుండి పెరిగింది. దీనికి దాదాపు మెజార్టీ రాజకీయ పక్షాలు మద్దతుగా నిలుస్తున్నాయి. కానీ కేంద్రంలో అధికార పార్టీ కులగణనను ఎస్సీ, ఎస్టీలకు మినహా మిగిలిన కులాల లెక్కలు సేకరించే ఉద్దేశ్యంలేదని పార్లమెంటు సాక్షిగా ప్రకటించారు. భారతదేశంలోని సమగ్రమైన సామాజిక విస్తృతిని తెలుసుకొనడానికి సామాజిక అసమానతలు రూపుమాపడానికి, వనరులను జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయడానికి, సామాజికంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి తగిన పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన మాత్రమే సమర్థవంతమైన సాధనం. రాజ్యాధికారంలో కూడా జనాభా అనుగుణంగా ప్రాతినిధ్యం ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు అసెంబ్లీ, లోక్‌సభ సీట్లలో రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జనగణన ఆధారంగానే కేటాయించడం జరుగుతుంది. అదేవిధంగా వెనుకబడిన తరగతుల కులగణన నిర్వహించి రాజకీయ రంగంలో కూడా రిజర్వేషన్లను కల్పించడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది.



భారత రాజ్యాంగం ఆర్టికల్ 340 ద్వారా సామాజికంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులు అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. మొదటి వెనుకబడిన తరగతుల కమిషన్ను 1953లో కాక కలేల్కర్ ఆధ్వర్యంలో నియమించిన కమిషన్ నివేదికను 1955లో ఇచ్చారు. కానీ దీనిని కేంద్రప్రభుత్వం అమలు చేయలేదు. రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ను బి.పి. మండల్ చైర్మన్‌గా 1978లో నియమించిన మండల కమిషన్ నివేదికను 1980లో ఇచ్చారు. మండల కమిషన్ మొత్తం జనాభాలో 52శాతం మంది వెనుకబడిన వారు ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో 12.5 శాతం మాత్రమే ఉన్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆర్టికల్ 15(4), 16(4)లపై వ్యాఖ్యానిస్తూ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని అభిప్రాయపడింది. కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉన్నత కులాలలోని వారికి ఈడబ్ల్యూఎస్ పేరిట 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సూచించింది. దీనిని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం 1989లో అమలు చేసింది. దీనికి వ్యతిరేకంగా ఆనాటి బిజెపి పార్టీ ప్రచారం నిర్వహించింది. ఆనాడు మండల్ వర్సెస్ కమాండల్‌గా గుర్తింపు పొందింది. 102వ రాజ్యాంగ సవరణ ద్వారా వెనుకబడిన తరగతులను గుర్తించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆ అధికారం లేకుండా తొలగించారు. కానీ 127వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రస్థాయిలో వెనుకబడిన తరగతులు గుర్తించే అధికారం రాష్ట్రపతికి, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు వారి సొంత వెనుకబడిన తరగతుల జాబితాను తయారు చేసే అధికారాన్ని ఇచ్చింది. దీని ఆధారంగా బీహార్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రస్థాయిలో కులగణన చేపట్టింది. 1931 వరకు జనగణనతో కలిసి కులగణన జరిగింది. కానీ 1951తర్వాత జాతీయ ఐక్యతపేరుతో కులగణన నిర్వహించడం నిలిపివేశారు. జనాభా గణనతోపాటుఎస్సీ, ఎస్టీల వివరాలు సేకరించడం జరుగుతుంది. కానీ ఓబిసిలు, ఇతర కులాలకు సంబంధించిన వివరాలను జనగణనలో సేకరించడం లేదు. కులగణన చేయడం ద్వారా కులవ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక విభజనకు దారి తీస్తుంది అనే విమర్శలు ఉన్నప్పటికీ సామాజిక అసమానతలను రూపుమాపి వెనుకబడిన తరగతుల వారికి సమాన అవకాశాలు కల్పించడానికి సామాజిక న్యాయాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన ఒక బలమైన ఏకైక సాధనం●

# వ్యవసాయరంగంలో సంస్కరణలు అవసరం

**మోటె చిరంజీవి**

దేశంలో వ్యవసాయ రంగం యేటేటా అతివృష్టి లేకపోతే అనావృష్టి కోరల్లో విలవిల్లాడుతుంది. అందువల్ల ఈ రంగంలోని కొన్ని అంశాలలో సంస్కరణలు చేపట్టవలసి ఉంది. దేశంలో ఆహార భద్రతకు ఢోకాలేని నేపథ్యంలో వ్యవసాయాభివృద్ధి మందకొడిగా ఉందని చెప్పవచ్చు. ఇది ప్రస్తుత వ్యవసాయరంగ ముఖచిత్రం. ఆహార భద్రత ఇప్పుడొక సమస్య కాకపోయినప్పటికీ వ్యవసాయరంగంలో ప్రపంచ దేశాలమధ్యపోటీలు పెరిగిన దృష్ట్యా, భారత ప్రభుత్వం ఈ రంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఏర్పడింది. నేటికీ ఆర్థిక రంగంలో వ్యవసాయం బలమైన శక్తి అని తక్కిన అన్ని రంగాలు దీని చుట్టూ పరిభ్రమిస్తాయనే విషయాన్ని విస్మరించారు. మరి ఈ వ్యవసాయం అభివృద్ధి సాధించాలంటే దానికి వెన్నుముఖ గ్రామ రైతు. గాంధీజీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం, గ్రామం నుండి మొదలవుతుంది అన్నట్లుగా దేశ ప్రగతికి పట్టుకొమ్మలు గ్రామాలని చెప్పవచ్చు. రోజురోజుకు వ్యవసాయం చేసే వారి సంఖ్య తగ్గిపోతుంది. మరి వ్యవసాయం తగ్గడానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. అలాగే వాటికి అడ్డంకులు, సంస్కరణలు కూడా కచ్చితంగా అవసరమని చెప్పకనే చెప్పవచ్చు. దురదృష్టవశాత్తు ఆర్థిక రంగాన్ని పరిపుష్టం చేయడానికి వ్యవసాయం శక్తివంతమైన సాధనం అనే విషయాన్ని భాతర విధాన నిర్ణేతలెవరూ గ్రహించడం లేదు. ఆర్థిక సంస్కరణలు ఊపందుకున్న తర్వాత ఆర్థిక పెరుగుదలకు వాణిజ్య, పారిశ్రామిక రంగాలపైననే దృష్టిని కేంద్రీకరించారు. వ్యవసాయ రంగాన్ని కూడా పరిశ్రమగా గుర్తించే విషయంలో నేటివరకు చిత్తశుద్ధిగా ప్రయత్నం జరగలేదనే చెప్పాలి. వ్యవసాయాభివృద్ధి మందకొడిగా ఉండడం, లాభాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశాలలో ముఖ్యమైనవి. వ్యవసాయరంగంలో దినదినం లాభాలు చాలా తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితి నివారించడం నేటికీ జరగ లేదనే చెప్పాలి. ఇంతవరకు వ్యవసాయరంగంతో ప్రమేయం ఉన్న ప్రతిరంగం దేనికదే విడివిడిగా వ్యవహరించిందే తప్ప అవి పరస్పర సమన్వయంతో కుంటుపడ డానికి ఇది కూడా ముఖ్య కారణం. వ్యవసాయాభివృద్ధికి ఈ గందరగోళ పరిస్థితి నివారించాలన్నది అందరూ అంగీకరించిందే. అయితే లాభాల



కోసం వ్యవసాయాభివృద్ధికి వ్యవసాయోత్పత్తుల పెరుగుదలకు, ఇతర కీలకరంగాల సంస్కరణల ఫలితాలను ఒక్కతాటి మీదకి తీసుకురావాలన్న విషయం మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏదిఏమైనా వ్యవసాయం చేస్తున్న రైతు నలుదిక్కులా చూస్తున్నాడే తప్పఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నాడు. దీనికితోడు వాతావరణం కూడా సహకరించడం లేదు. వర్షాకాలంలో వర్షాలులేవు. చలికాలంలో చలిఉండదు. ఇలా ఏ కాలంలో అవిలేక పంట చేతికివచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతులు తమ పంట దిగు బడిని పొందలేకపోతున్నారు. ఎలాగో కష్టపడి పంటపండిస్తే మార్కెట్లోకి వచ్చాక పండించిన పంటకు సరైన గిట్టుబాటుధర లేక ఆ ధరలను దళారుల చేతిలో మోసపోతున్నారు. చాలా వరకు కొన్ని రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయంకోసం కొన్ని సబ్సిడీలను అందచేస్తున్నాయి. అందులో వ్యవసాయం విద్యు చ్ఛక్తి, ఎరువులు, రుణమాఫీ వంటి పథకాలతో రైతులకు కొంత చేరువైనప్పటికీ అవి పూర్తిగా ఫలప్రదం కావడంలేదనే చెప్పాలి. అలాగే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి కూడా సెక్యూరిటీగా ఇన్సూరెన్స్‌లను చేయించుకోవాలని, రైతు ఆత్మహత్యలు ఆగిపోతాయని, అప్పులనుండి రైతులు బయటపడే అవకాశం ఉందని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అలాగే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని అభివృద్ధిపరచడంకోసం అనేక బృహత్తర కార్యక్రమాలు మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, నిరంతర విద్యుచ్ఛక్తి వంటివి ఇచ్చినా కాని ఇంకా వ్యవసాయం అనుకొన్న స్థాయిలో జరగడం లేదనే విషయం వాస్తవం. ఇంకా చెప్పాలంటే వ్యవసాయ కేంద్రంలో పనిచేసే శాస్త్రవేత్తలుఎంతో కష్టపడి కొత్త వంగడాలను సృష్టించి వాటిని రైతులకు అందచేయడంలోను, రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లలో వాతావరణాలకు అనుకూలంగా రైతుల పంటలు పండించే భూమిలో ఏ విధమైన పంటలుపండుతాయో పరిశీలించిన తర్వాతనే పంటలు వేసుకుంటే రైతుకు లాభదాయకం. లేనట్లయితే పెట్టుబడికి తెచ్చిన డబ్బులు కూడా రాక ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఏదిఏమైనా ఊకే వేసిన పంటలే వేయకుండా పంటల మార్పు చేసుకోవాలి. అలాగే అంతర పంటలను ఆరుతడి పంటలను వాతావరణాలకు అనుకూలంగా వేసుకోవాలి. వ్యవసాయంఅంటే ఒక పంటలు పండించడమే కాకుండా పంటల హరితవిప్లవం, చేసిన శ్రమకుతగినంత ఫలితం ఉంటేనే గిట్టుబాటుధర ఉంటేనే రైతు పది కాలాల పాటు చల్లగా ఉంటాడు. యువతను సైతం వ్యవసాయ రంగంవైపు ఆకర్షించాలి. ●

# ప్రాగ్ కోర్టులో మగ్గుతున్న నిఖిల్ గుప్తా కేసు!

**లక్కాకుల కృష్ణమోహన్**

అమెరికా పౌరుడు, ఖలిస్థాన్ వేర్పాటు వాది గురుపత్వంత్ సింగ్ పన్ను హత్యకు భారత ఉన్నతాధికారుల కుట్ర ఉందంటూ అమెరికా ఆరోపిస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు బెడిసికొట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికాలోని భారత రాయబారి కార్యాలయంలో ఉన్నతాధికారి నిఖిల్‌గుప్తా అమెరికాలో కిరాయి హంతకులతో మాట్లాడి పన్నును న్యూయార్క్‌లో కానీ, లేదా కాలిఫోర్నియాలో చంపాలని లక్ష డాలర్లకు బేరం కదుర్చుకున్నట్లు అమెరికా అధికారులు ఆరోపిస్తున్నారు. తీరా గుప్తా మాట్లాడుకున్న కిరాయి ముఠా సభ్యుడు అమెరికాకు సీక్రెట్ ఏజెంట్ కావడంతో సీన్ రివర్స్ అయింది. గత కొన్ని నెలల నుంచి అమెరికా ఇదే విషయంపై భారత్‌పై ఒత్తిడి పెంచుతోంది. ఇటీవల అమెరికా ఉన్నతాధికారులు కూడా ఇండియాకు వచ్చి విదేశాంగమంత్రి జైశంకర్‌ను కలిసి ఈ విషయంపై చర్చించి వెళ్లారు. ఇక నిఖిల్ గుప్తా విషయానికి వస్తే ఆయన ఈ యేడాది జూన్‌లో ఓ శుక్రవారం నాడు ప్రాగ్‌లోని వాక్లావ్ హావెల్ విమానాశ్రయం నుంచి బయటికి వెళ్లే సందర్భంలో అమెరికాకు చెందిన సీక్రెట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గుప్తాను ఓ నల్లటి ఎస్‌యూవీలో తోసేసి సుమారుమూడు గంటల పాటు ఆయనను ప్రాగ్ నగరంలో తిప్పి పన్ను హత్యకు సంబంధించి విచారించారు. ఆయన మొబైల్ ఫోన్‌ను లాక్కున్నారు. అటు తర్వాత గుప్తాను చెక్ పోలీసులకు అప్పగించారు. తమ అనుమతి లేకుండా ఆయనను విడుదల చేయరాదని హుకుం జారీ చేసి వెళ్లిపోయారు. గత ఐదు నెలల నుంచి ఆయన ప్రాగ్ జైలులో మగ్గుతున్నారు. ఈ ఐదునెలల తర్వాత అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్ 15 పేజీల నేరారోపణ పత్రాన్ని భారతీయ పౌరుడైన నిఖిల్ గుప్తాకు వ్యతిరేకంగా విడుదల చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురపత్వంత్ సింగ్ పన్నును హత్య చేయడానికి గుప్తా కిరాయికి మనుషులను మాట్లాడుకున్నాడని నేరారోపణ పత్రంలో వివరించింది. కాగా పన్ను విషయానికి వస్తే ఆయన అమెరికాతో పాటు కెనడాకు చెందిన పౌరుడు ద్వంద పౌరసత్వం కలిగి ఉన్నాడు. ఇదిలా ఉండగా గత శుక్రవారం నిఖిల్ గుప్తా కుటుంబం ఇండియాలోని సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది. ఈపిటిషన్‌లో భారత ప్రభుత్వం చొరవ తీసుకొని ఆయనను సురక్షితంగా భారత్‌కు రప్పించాలని కోరారు. ఇక పిటిషన్ విషయానికి వస్తే మిస్టర్ ఎక్స్ వర్సెస్ ది యూనియన్ ఆఫ్ ఇండియా టైటిల్‌గా పేర్కొన్నారు. పిటిషన్‌లో అమెరికాతో పాటు చెక్ అధికారులపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. గుప్తాను చెక్ జైల్లో చిత్ర హింసలు పెట్టారని, అమెరికా అధికారులు గుప్తాను విచారించిన విషయాన్ని బహిరంగ పర్చలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా గుప్తా కుటుంబం రిట్ పిటిషన్‌లో యూఎస్ సదరన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ జూన్ 13వ తేదీన సేల్ వేసిన నేరారోపణ కాపీతోపాటు, యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్‌జస్టిస్ ఈ యేడాది ఆగస్టులో చెక్ ప్రభుత్వానికి నిఖిల్ గుప్తాను అమెరికాకు అప్పగించాలని విజ్ఞప్తి చేసిన లేఖను జతపర్చింది. కాగా యూఎస్ డిపార్ట్‌మెంట్ నిఖిల్‌గుప్తా పన్నును హత్య చేయడానికి గల సాక్ష్యాలను కూడా జత చేసింది. వాటిలో అసిస్టెంట్ యూఎస్ అటార్నీ ఆఫ్ సదరన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ ఆష్లే సీ నికోలస్, డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ (డీఈఎ) స్పెషల్ ఏజెంట్ మార్క్ జెఫ్రాంక్స్ వీరంతా గుప్తాకు వ్యతిరేకంగా సాక్ష్యాలు సమర్పించారు. దీంతో యూఎస్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ 15పేజీల నేరారోపణ పత్రాన్ని గత నెల బహిరంగపర్చింది. అయితే గత శుక్రవారం నాడు సుప్రీంకోర్టు గుప్తా తరపున వేసిన పిటిషన్‌దారుడి పేరు మాత్రం బహిరంగపర్చలేదు. బదులుగా మిస్టర్ ఎక్స్ అని మాత్రం ప్రస్తావించారు. అనుబంధ పత్రాల్లో రెండు చోట్ల తప్పించి మిగిలిన చోట్ల గుప్తా పేరు ప్రస్తావించకుండా జాగ్రత్త పడ్డారు. అయితే ఈ యేడాది జూన్ 13వ తేదీన ఆయనపై మోపిన చార్జీల్లో అధికారికంగా గుప్తాను అమెరికాకు అప్పగించాలని కానీ, ఇండియన్ గవర్నమెంట్ ఏజెంట్ ప్రమేయం ఉన్నట్లు ఎక్కడా ప్రస్తావించలేదు. అయితే ఇటీవల విడుదల చేసిన నేరారోపణ పత్రంలో మాత్రం గుప్తా పేరును ప్రముఖంగా ప్రస్తావించారు. తాజాగా గుప్తాపై వచ్చిన ఆరోపణల విషయానికి వస్తే కీలక సమాచారాన్ని నేరారోపణ పత్రంలో వెల్లడించింది. ఈ యేడాది ఆగస్టులో యూఎస్ ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ గుప్తాకు వ్యతిరేకంగా నేరారోపణ చేసింది. గుప్తా డబ్బు ఇచ్చిన నాలుగు రోజుల తర్వాతఅంటే జూన్ 13న సౌథరన్ డిస్ట్రిక్ ఆఫ్‌న్యూయార్క్ కౌంట్ క్లర్క్ గుప్తా పేరుపై అరెస్టు వారెంట్ జారీ చేశాడు. ఇక గుప్తా విషయానికి వస్తే అమెరికా ఏజెంట్లు మాత్రం ఆయనపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఆయన డ్రగ్స్‌తో పాటు ఆయుధాలు స్మగ్లర్ అని 2016నుంచి ఆయన ఫోన్ సంభాషణలు విన్నట్లు తెలిపారు. కొలంబియాకు చెందిన కొకైన్ సప్లయర్స్‌తో సంబంధాలున్నాయని కూడా చెబుతున్నారు. ఈ యేడాది జూన్ 9వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు మధ్యవర్తి ద్వారా 15వేలడాలర్లను ఇచ్చి గుప్తాను చంపాలని బేరం కుదుర్చుకున్నారు. ప్రస్తుత ఈ డబ్బే కీలక సాక్ష్యంగా అమెరికా అధికారులకు లభించింది. ఇదిలా ఉండగా సుప్రీంకోర్టులో గుప్తా కుటుంబం వేసిన పిటిషన్‌లో చెక్ రిపబ్లిక్ జైలులో నిఖిల్‌గుప్తా పట్ల మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపించారు. ఆయనకు సరైన ఆహారం సమకూర్చడం లేదని, శాఖాహారి అయిన గుప్తాకు బీర్, పోర్క్ పెడుతున్నారని, వెజిటేరియన్ ఫుడ్ ఇవ్వమన్నా ఇవ్వకుండా వేధించారని చెబుతున్నారు. అదీకాకుండా జైల్లో ఏకాంతంగా విసిరేసినట్లు ఒక్కడిని ఉంచడంతో ఆయన మానసికంగా కుంగిపోతారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రాగ్‌లోని భారత రాయబారి కార్యాలయ అధికారులు కూడా గుప్తాను అరెస్టు చేసిన 20 రోజుల తర్వాత మాత్రమే కలిశారు. అటు తర్వాతి నుంచి వారు ముఖం చాటేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదని గుప్తా ఆరోపిస్తున్నారు. కాగాగుప్తా కుమారుడు ఈ యేడాది అక్టోబర్ 10న విదేశాంగమంత్రి జైయశంకర్‌కు ఈ-మెయిల్‌లో తన తండ్రి పట్ల ప్రాగ్ జైల్లో జరుగుతున్న దారుణాల గురించి ప్రస్తావించారు. మొత్తానికి గత శుక్రవారం నాడు గుప్తా కుటుంబం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణను జనవరి 4కు వాయిదా వేసింది●

20-12Pg5:Layout 1 1/1/02 6:08 AM Page 1



# ఇజ్రాయెల్‌కు షాక్..'ఐరన్ డ్రోమ్'పై హిజ్బుల్లా దాడులు



**జెరూసలెం, డిసెంబరు 19:** హమాస్ నెట్‌వర్క్‌ను అంతం చేయడమే లక్ష్యంగా గాజాపై విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్‌కు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. హమాస్‌కు మద్దతుగా లెబనాన్‌లోని మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లా ఇజ్రాయెల్‌పై ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా అత్యంత దుర్భేధ్యమైన ఐరన్ డోమ్ గగనతల రక్షణ వ్యవస్థపై ఈ సంస్థ దాడి చేసింది. ఈ దాడిలో ఇజ్రాయెల్‌కు గణనీయంగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఉత్తర ఇజ్రాయెల్‌లోని కబ్రి ప్రాంతంలో రెండు ఐరన్ డోమ్ వ్యవస్థలపై దాడి చేసినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. దీంతో రెండు లాంచింగ్ ప్లాట్‌ఫామ్‌లు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపింది. అయితే హెచ్‌బొల్లా ప్రకటనపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించలేదు. మరోవైపు ఈ మిలిటెంట్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని దక్షిణ లెబనాన్‌పై ఇజ్రయెల్ క్షిపణి దాడులు చేసినట్లు కొన్ని కథనాలు వచ్చాయి. ఈ దాడుల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగనట్లు తెలుస్తోంది. దీంతో ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత నుంచి గాజాపై ఇజ్రాయెల్ సైన్యం విరుచుకుపడుతున్న విషయం విదితమే. దీంతో హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా రంగంలోకి దిగి పలుమార్లు రాకెట్లు, మోర్టార్ షెల్స్‌ను ప్రయోగిస్తోంది. వాటిని ఐడిఎఫ్ తిప్పికొట్టింది. హెజ్‌బొల్లా ఇలాగే దాడులు కొనసాగిస్తే, లెబనాన్‌ను మరో గాజా వలే మార్చేస్తామని ఇప్పటికే ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఐరన్ డోమ్‌ను హెజ్‌బొల్లా దాడి చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసినట్లయింది. ఐరన్ డోమ్ అనేది ప్రపంచంలోనే అత్యుత్తమ గగనతల రక్షణ వ్యవస్థల్లో ఒకటి. ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ సంస్థ దీన్ని అభివృద్ధి చేసింది. దీనికి అమెరికా తోడ్పాటు అందించింది. దీన్ని ఇజ్రాయెల్‌లో పలు చోట్ల మోహరించారు. శత్రువులు ప్రయోగించే రాకెట్లను ఐరన్ డోమ్‌లోని డిటెక్షన్ అండ్ ట్రాకింగ్ రాడార్ పసిగట్టి, దాని గమనానికి సంబంధించిన సమాచారాన్ని ఆయుధ నియంత్రణ వ్యవస్థకు చేరవేస్తుంది. ఆ వ్యవస్థ రాకెట్ దిశగా క్షిపణిని ప్రయోగించి ప్రత్యర్థి అస్త్రాన్ని గాల్లోనే ధ్వంసం చేస్తుంది. 2006లో జరిగిన లెబనాన్ ఘర్షణల సమయంలో హెజ్‌బొల్లా ఇజ్రాయెల్‌పై వేల రాకెట్లతో విరుచుకుపడింది. అనేక మంది పౌరులు అప్పట్లో ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి దాడులను తిప్పికొట్టడానికి గగనతలం రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఇజ్రాయెల్ నిర్ణయించింది. దీంతో 2011లో ఐరన్ డోమ్‌ను వినియోగంలోకి తీసుకొచ్చింది.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం..

### ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో

### 24 గంటల్లో 110 మంది దుర్మరణం

**జబాలియా (గాజాస్ట్రిప్), డిసెంబరు 19:** హమాస్ మెరుపుదాడి తర్వాత నిరంతరాయంగా కొనసాగిస్తున్న భీకర దాడులను ఇజ్రాయెల్ మరింత



పెంచింది. ఉత్తర గాజాలోని జబాలియా పట్టణంలో గత 24 గంటల్లో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 110 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. డజన్లకొద్దీ మంది గాయాలపాలయ్యారు. 'శిథిలాల కింద ఇంకా చాలా మంది చిక్కుకున్నారు. నా బంధువుల పిల్లలు ముగ్గురు ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. 110మంది మృతదేహాలను దగ్గర్లోని అల్- ఫలూజా శ్మశానవాటికకు తరలించలేని పరిస్థితి. అక్కడ ఆగకుండా బాంబుల వర్షం కురుస్తోంది. దిక్కులేక దగ్గర్లోని నిరుపయోగంగా ఉన్న పాత శ్మశాన వాటికలో పూడ్చిపెట్టాం' అని గాజా ప్రాంత ఆరోగ్య విభాగ డైరెక్టర్ జనరల్ మునీర్ చెప్పారు.

# చైనా భూకంపంలో 6వేలకుపైగా ఇళ్లు ధ్వంసం

**చైనా, డిసెంబరు 19:** చైనాలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రతతో పలు భవనాలు నేలమట్టం కాగా, సుమారు 116 మందికిపైగా మృతి చెందారు. 400 మందికిపైగానే గాయపడినట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చైనాలోని వాయువ్య గన్సు, కింగ్‌హై ప్రావిన్స్‌ల్లో భూకంపం సంభవించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.2గా నమోదైంది. అక్కడి కాలమానం ప్రకారం సోమవారం అర్ధరాత్రి దాటాక భూకంపం సంభవించినట్లు వెల్లడైంది. ప్రస్తుత విపత్తు నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ రంగంలోకి దిగారు. అధికారులను అప్రమత్తం చేశారు. రాత్రి సమయంలో ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనతో రోడ్లపై పరుగులు తీశారు. భూకంపం ధాటికి ఇప్పటి వరకు 6,381 ఇళ్లు నేలమట్టం అయినట్లు తెలుస్తోంది. చాలా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రోడ్లు ధ్వంసమయ్యాయి. ఎల్లో రివర్‌పై వంతెన బీటలువారింది. సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. నేలకూలిన భవనాలకు సంబంధించిన ఫోటోలు,



విడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కింగ్‌హై ప్రావిన్స్, టిబెట్‌కు సమీపంలో ఉంటుంది. ఆ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. కింగ్‌హై పక్కన ఉండే గ్జిన్జియాంగ్ ఉయ్‌గుర్‌లో మంగళవారం మరోసారి భూమి కంపించింది. భూకంపం కారణంగా ప్రాణనష్టాన్నితగ్గించేందుకు పూర్తిస్థాయి సహాయక చర్యలు చేపట్టాలని అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారులను ఆదేశించారు. తక్షణ సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, గాయపడినవారికి తక్షణమే చికిత్స అందించాలని అధికారులకు స్పష్టంచేశారు. భూకంపం ప్రభావంతో సంభవించే మార్పుల వల్ల పరిస్థితులు మరింత దిగజారకుండా చూడాలన్నారు.

# హెచ్1బి వీసా రెన్యూవల్ ఇక అమెరికాలోనే..

## జనవరి నుంచే అమలు





**వాషింగ్టన్, డిసెంబరు 19:** అగ్రరాజ్యం అమెరికాలో హెచ్1బి వీసాతో ఉద్యోగం చేస్తున్న భారత సంతతి పౌరులకు భారీ ఊరట లభించనుంది. ఇకపై హెచ్1బి వీసా రెన్యూవల్ కోసం ఇండియాకు రావాల్సిన అవసరం లేకుండా అమెరికా చర్యలు చేపట్టింది. వీసా నిబంధనలలో మార్పులు చేసింది. అమెరికాలోనే ఈ వీసాలను రెన్యూవల్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. పైలట్ ప్రాజెక్టుగా 20వేల హెచ్1బి వీసాలను రెన్యూవల్ చేసే ప్రక్రియకు అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చే యేడాది జనవరిలో ఈ ప్రక్రియను అమల్లోకి తీసుకువచ్చేందుకు అక్కడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అమెరికాలోని భారత సంతతి ఉద్యోగులకు ఊరట లభించనుంది. ఈ వీసా రెన్యూవల్‌కు సంబంధించి విధివిధానాలపై ప్రస్తుతానికి స్పష్టత లేదని, ఎవరు అర్హులనే విషయం ఫెడరల్ రిజిస్టర్ నోటీసు విడుదలయ్యాకే తెలుస్తుందని బ్లూమ్ బర్గ్‌లా వెల్లడించింది. ఈ ప్రాసెస్‌కు సంబంధించి వైట్ హౌస్ యంత్రాంగం ఈ నెల 15న చర్చించి ఆమోదం తెలిపింది. హెచ్1బి వీసా రెన్యూవల్ కోసం వీసా హోల్డర్లు ఒక్క మెయిల్ చేస్తే సరిపోతుందని అధికారులు తెలిపారు. గతంలో వీసా రెన్యూవల్ కోసం హెచ్1బిహోల్డర్లు అమెరికా దాటి వెళ్లాల్సి వచ్చేది. పక్క దేశాలకు లేదా మాతృదేశానికి వెళ్లి అక్కడి నుంచి రెన్యూవల్ దరఖాస్తు చేసుకునేవారు. గత జూన్‌నెలలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించినప్పుడు ఈ వీసా రెన్యూవల్ కష్టాలను తప్పించేందుకు డొమెస్టిక్ రెన్యూవల్ పద్ధతిని తీసుకొస్తామని అమెరికా ప్రకటించింది.



# ఐస్‌లాండ్‌లో పేలిన అగ్నిపర్వతం

## ఉబికివస్తున్న లావా

**ఐస్‌లాండ్, డిసెంబరు 19:** ఐస్‌లాండ్ దేశంలో నైరుతి భాగంలో సోమవారం రాత్రి అగ్నిపర్వతం పేలుడు సంభవించింది. ఆ అగ్నిపర్వతం నుంచి పెద్ద ఎత్తున లావా ఉబికివస్తున్నది. దాంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఐస్‌లాండ్ వాతావరణ విభాగం అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. అగ్నిపర్వతానికి సమీపంలోని పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూమి కింది శిలలు ద్రవంగా మారడంతో ఐస్‌లాండ్‌లో కొన్ని వారాల క్రితం పలు భూకంపాలు సంభవించాయి. వాటి ప్రభావతంతో ఇప్పుడు రెయిక్‌జాన్స్ ద్వీపకల్పంలో అగ్నిపర్వతంలో పేలుడు సంభవించింది. అగ్నిపర్వతం పేలుతుందన్న అంచనాల నేపథ్యంలో నాలుగువేల మందిని ఖాళీ చేయించారు. ఐస్‌లాండ్ రాజధానికి దక్షిణంగా హాగాఫెల్‌కు దగ్గరలో ఉన్న అగ్నిపర్వతం పేలిందని ఐస్‌లాండ్ అధికారులు తెలిపారు. కాగా, అగ్నిపర్వతం విస్ఫోటనం పరిమాణం, కచ్చితమైన ప్రదేశాన్ని నిర్ధారించడానికి కోస్ట్‌గార్డ్ హెలికాప్టర్ బయలుదేరింది. ఇదిలా ఉంటే ఐస్‌లాండ్ దేశంలో మొత్తం 33 అగ్నిపర్వతాలు ఉన్నాయి. ఇవి తరచుగా పేలుతుండటంతో ఐస్‌లాండ్ ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు.

# శబరిమలలో భారీ రద్దీ, తొక్కిసలాట, లాఠీఛార్జి

**తిరువనంతపురం, డిసెంబర్ 19:** శబరిమలలో అయ్యప్ప భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. అయ్యప్ప భక్తుల రద్దీతో శబరిగిరులు కిక్కిరిసిపోతున్నాయి. పంబ నుంచి శబరిమల వరకు అయ్యప్ప భక్తులతో భారీ క్యూలైన్ ఏర్పడింది. దీంతో అధికారులు అయ్యప్ప భక్తుల్ని మధ్యలో నిలిపివేస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఇలా చేస్తున్నామని వారు చెబుతున్నారు. ఇక, భక్తులల్ని నియంత్రించే క్రమంలో పోలీసులు వారిపై ఇప్పటికే పలుసార్లు లాఠీచార్జ్ చేశారు. దీంతో కేరళ ప్రభుత్వంపై పోలీసులపై అయ్యప్ప భక్తులు మండిపడుతున్నారు. అయితే, అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చిన భక్తులతో కంపార్ట్‌మెంట్ అన్ని కిక్కిరిసిపోయాయి. స్వామి దర్శనంకోసం దాదాపు 16 గంటలకుపైగా సమయం పడుతుంది. శబరిమల మార్గమధ్యంలోనే భక్తుల్ని గంటల తరబడి పోలీసులు నిలిపివేస్తున్నారు. దీంతో ఆలయ ట్రస్ట్ బోర్డు ట్రావెన్స్‌కోర్ తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి నిల్చుని ఉండటంతో ఇబ్బంది పడుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. దాదాపు 10గంటలకు పైగా భక్తులు మార్గమధ్యంలోనే నిలుచుని ఉండాల్సిన పరిస్థితి ఉంది. దాదాపు 2కిలో మీటర్లకు పైగా క్యూలో వేచి ఉన్న అయ్యప్పభక్తులు నిలుచున్నారు. భారీ క్యూ కారణంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తొక్కిసలాట తర్వాతకూడా మారని కేరళ ప్రభుత్వం, ట్రావెన్స్‌కోర్‌తీరు, అధికారులు పోలీసుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితిఏర్పడిందని భక్తులు అంటున్నారు.

# ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ స్పీకర్‌గా రమణ్‌సింగ్ ప్రమాణం

## గతంలో మూడుసార్లు సిఎంగా ఉన్న రమణ్‌సింగ్



**రాయ్‌పూర్, డిసెంబరు 19:** మూడు రాష్ట్రాల్లో విజయకేతనం తర్వాత బిజెపి అనూహ్య నిర్ణయాల పరంపర కొనసాగుతోంది. ఈ మూడు రాష్ట్రాలకు కొత్త ముఖ్యమంత్రులను నియమించి రాజకీయ పండితులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఛత్తీస్‌గఢ్‌కు మూడుసార్లు సిఎంగా విధుల నిర్వర్తించిన రమణ్‌సింగ్‌ను ఈసారి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా ఎంపిక చేసింది. ఆయన మంగళవారం సరికొత్త బాధ్యతలు చేపట్టారు. రమణ్‌సింగ్ స్పీకర్ పదవికి ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం ప్రతిపక్ష నేత చరణ్‌దాస్ మహంత్, మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, బిజెపి సభ్యులు రమణ్‌సింగ్ పేరును ప్రతిపాదించారు. దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. రమణ్‌సింగ్ మొత్తం ఏడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాజ్‌నంద్‌గావ్ నియోజకవర్గం నుంచి ఆయన నాలుగుసార్లు (2008, 2013, 2018, 2023) గెలిచారు. స్పీకర్‌గా ప్రమాణస్వీకారం సందర్భంగా రమణ్‌సింగ్ మాట్లాడుతూ తాను సాధారణ బిజెపి కార్యకర్తనని చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్ ఆయనను అభినందించారు.

**అనూహ్యంగా మిత్రుడికి పీఠం అప్పగించి..**

ఈసారి చత్తీస్‌గఢ్ ఎన్నికల్లో బిజెపి 54 ఎమ్మెల్యే స్థానాలు సాధించి అధికారం చేజిక్కుంచుకొంది. దీంతో ముఖ్యమంత్రి పీఠం కోసం మాజీ సిఎం రమణ్‌సింగ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్ సావో, ప్రతిపక్ష నేత ధరంలాల్ కౌశిక్, మాజీ ఐఎఎస్ అధికారి ఒపి చౌదరి తీవ్రంగా పోటీపడ్డారు. కానీ, చివరికి అధిష్ఠానం వీరందరినీ కాదని కేంద్ర మాజీ మంత్రి విష్ణుదేశ్‌సాయ్ వైపు మొగ్గు చూపింది. సాయ్ పేరును రమణ్‌సింగే ప్రతిపాదించారు. వారిద్దరూ సన్నిహితులుగా పార్టీలో పేరుంది. ఇప్పుడు తాజాగా స్పీకర్ హోదాలో తన మిత్రుడితో కలిసి రమణ్‌సింగ్ పనిచేయనున్నారు. సాధారణంగా రాజకీయాల్లో ముఖ్యమంత్రి స్థాయి పదవిలో ఒక్కసారి పని చేసినా.. రాష్ట్ర స్థాయిలో మరో పదవి చేయడానికి నేతలు ఇష్టపడరు. కానీ మూడుసార్లు ముఖ్య మంత్రిగా చేసిన రమణ్‌సింగ్ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టడం విశేషం.

# బిజెపి ప్రభుత్వాన్ని కూలదోయడమే 'ఇండియా కూటమి' లక్ష్యం: మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** దేశానికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. కానీ కేంద్రంలోని తమ ప్రభుత్వాన్ని కూలదోయడాన్నే ఇండియా కూటమి లక్ష్యంగా పెట్టుకుందని ఆయన విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల వ్యవహారశైలిని ఆయన తప్పుపట్టారు. పార్లమెంటులో జరిగిన భద్రతా ఉల్లంఘనను ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఖండించాలి. కానీ ప్రతిపక్షాలు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. ఇలాంటి ప్రవర్తన కారణంగా 2024 సార్వత్రిక ఎన్నికల్ల వారి సీట్ల సంఖ్య మరింత తగ్గి, బిజెపి అధిక స్థానాల్లో విజయం సాధిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రతిపక్షం తీవ్ర నిరాశకు గురైంది. అందుకే పార్లమెంట్ నిర్వహణకు అడ్డుపడుతోంది. దేశానికి ఉజ్వల భవిష్యత్తు అందించాలని బిజెపి లక్ష్యంగా పెట్టుంటే, కేంద్ర ప్రభుత్వాన్ని కూలదోయాలని 'ఇండియా కూటమి' లక్ష్యంగా పెట్టుకుంది అని ప్రధాని నరేంద్ర మోడీ ఎంపీలతో వ్యాఖ్యానించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియాకు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి బిజెపి ఎంపిలకు ప్రధాని కీలక సూచనలు చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు, విమర్శలకు మర్యాదపూర్వకంగా స్పందించాలని, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచాలని ఆయన ఎంపీలకు సూచించారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఎంపీలు సరిహద్దు గ్రామాల్లో పర్యటిచాలని ప్రధాని కోరినట్లు ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఇండియా కూటమి నేతలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో మంగళవారం భేటీ అయ్యారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇండియా కూటమి తొలి సమావేశం ఢిల్లీలో జరగనుంది.

# కర్ణాటకకు కరవు సాయంగా 18177కోట్లు మంజూరు చేయాలి

## ప్రధానిని కోరిన సిఎం సిద్దరామయ్య



మంగళవారం ఢిల్లీ పార్లమెంట్ అనుబంధ సభా ప్రాంగణంలో ప్రధాని మోడీను కలిసిన సిఎం సిద్దరామయ్య,రెవెన్యూశాఖ మంత్రి కృష్ణ బైరేగౌడ

**బెంగళూరు,డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటకలో కరవు వలన 223 తాలూకాల్లో జరిగిన పంటనష్టం నుంచిరైతులకు పరిహారం ఇచ్చి ఆదుకునేందుకు కేంద్రప్రభుత్వం వెంటనే 18177 కోట్లు మంజూరు చేయాలని సిఎం సిద్దరామ య్య ప్రధాని మోడీకి మనవి చేశారు.ఆయన మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ పార్లమెంట్ అనుబంధ సభాంగణంలో ప్రధాని మోదీ ను భేటీచేసి కర్ణాటక కరవు పరిస్థితుల గురించి వివరించారు.ఈ ఏడాది జూన్ నుంచి రాష్ట్రంలో వానలు కురవకపోవటంతో 223 తాలూకాల్లో భీకరమైన కరవు పరిస్థితి నెలకొందని ప్రధానికి తెలిపారు.48లక్షల హెక్టార్లలో సాగుచేసిన పంటలు నీరు లేక ఎండిపోవటంతో రైతులు అప్పుల బాధలో మునిగిపోయారని చెప్పారు.రైతులను ఆదుకునేందుకు కేంద్ర సర్కారు వెంటనే 12577కోట్లు ఎమర్జన్సీ పరిహారం,4663కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ, 566కోట్లు తాగునీరు సరఫరాకు మరియు పశువుల సంరక్షణ కోసం363కోట్లు మంజూరు చేయాలని మనవి చేశారు.కరవు పరిస్థితుల గురించి సెంట్రల్ టీం అధికారులు కర్ణాటకలో పర్యటించి మూడునెలలు దాటిందని ఈమేరకు కేంద్ర అధికారుల బృందం కేంద్రానికి మనవి పత్రం సమర్పించిందని చెప్పారు. ఎన్‌డిఆర్ఎఫ్ సాయంగా4633 కోట్లు విడుదల చేయాల్సిందిగా ప్రధాని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ను ఆదేశించాలని కోరారు. వానలు జాడలేక ఉద్యానవన పంటలు,ఖరీఫ్,రబీ పంటలు పూర్తిగా ఎండిపోయాయని చెప్పారు. కేంద్ర సాయం విడుదల చేస్తే 83లక్షలమంది రైతులకు ఉపయోగం ఉంటుందని పరిహారం దొరుకుతుందని చెప్పారు.రైతులు మళ్లీ స్వల్ప కాలిక పంటలను సాగు చేసుకునేందుకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వాలని మనవి చేశారు.సిఎం మనవికి స్పందించిన ప్రధాని మోదీ తాను అమిత్‌షాతో మాట్లాడి కర్ణాటక పరిహారం గురించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సిఎం తెలియ జేశారు. సిఎం వెంట రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి కృష్ణ బైరేగౌడ ఉన్నారు.

# విపక్ష ఎంపిల సస్పెన్షన్ వేళ లోక్‌సభలో 'క్రిమినల్ లా బిల్లుల'పై చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** బ్రిటిష్ హయాం నుంచి అమల్లో ఉన్న భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, సాక్ష్యాధార చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చేందుకు రూపొందిన మూడు నేర శిక్షాస్మృతి బిల్లుల పై లోక్‌సభ చర్చ చేపట్టింది. లోక్‌సభలో 2,3 వంతుల మంది విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేటు అనంతరం ఈ బిల్లులపై దిగువ సభలో చర్చ జరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మూడు చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య పేరుతో మూడు కొత్త బిల్లులను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ యేడాది ఆగస్టులో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో తొలిసారి ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. అయితే వీటిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో తాజా శీతాకాల సమావేశాల్లో వీటిని కేంద్రం వెనక్కు తీసుకుంది. ఆ తర్వాత వీటిల్లో కొన్ని మార్పులు చేసి, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య బిల్లు 2023 పేరుతో మళ్లీ కొత్తగా బిల్లులను ప్రవేశపెట్టారు. వీటిపై మంగళవారం లోక్‌సభ చర్చ చేపట్టింది.





శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లులను ఆమోదించుకోవాలని కేంద్రం ఆశిస్తోంది. అయితే విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేళ ఈ బిల్లులపై లోక్‌సభలో చర్చ జరుగుతుండటం గమనార్హం. పార్లమెంట్‌లో ఇటీవల చోటు చేసుకున్న భద్రతా వైఫల్యం ఘటనపై చర్చకు పట్టుబట్టి నిరసన వ్యక్తం చేసిన విపక్ష సభ్యులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభలో 95, రాజ్యసభలో 46 మందిని సభల నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్షాల సంఖ్య మూడో వంతుకు పడిపోయింది. ఈ మూకుమ్మడి సస్పెన్షన్‌పై విపక్షాలు భగ్గుమన్నాయి.

కొన్ని కీలకమైన చట్టాలను ఏకపక్షంగా పార్లమెంట్‌లో ఆమోదించుకునేందుకే తమను సస్పెండ్ చేశారంటూ ప్రతిపక్ష ఎంపిలు కేంద్రంపై మండిపడ్డారు.

# ఎర్రసముద్రంలో ఏకకాలంలో రెండు నౌకలపై దాడి

**సన, డిసెంబరు 19:** ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారులు వాణిజ్య నౌకలే లక్ష్యంగా దాడులను మరింత తీవ్రం చేశారు. 'స్వాన్ అట్లాంటిక్' అనే వాణిజ్య నౌకపైకి యెమెన్‌లోని తమ ఆధీనంలో ఉన్న భూభాగం నుంచి ఓ డ్రోన్, యాంటీషిప్ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించారు. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. సరిగ్గా స్వాన్ అట్లాంటిక్‌పై దాడి జరిగే సమయంలోనే మరో బల్క్ కార్గో షిప్ ఎం/వి క్లారాకు అత్యంత సమీపంలో భారీ పేలుడు జరిగింది. ఈ రెండు దాడుల్లో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు తమకు సమాచారం లేదని యుఎస్ సెంట్రల్ కమాండ్ చెప్పింది. మరోవైపు హౌతీ వర్గాలు మాత్రం ఈ నౌకలకు ఇజ్రాయెల్‌తో సంబంధాలు ఉండడంతోనే దాడి చేశామని వెల్లడించాయి. తాము చేసే కాల్స్‌కు నౌకలోని సిబ్బంది స్పందించకపోవడంతో బలప్రయోగానికి దిగినట్లు వెల్లడించాయి. కాగా స్వాన్ అట్లాంటిక్ నౌక నార్వేకు చెందినదిగా తెలుస్తోంది.

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై చర్చించేందుకు అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్, టెల్ అవీవ్‌లో ఉన్న వేళ ఈ దాడి జరగడం విశేషం. దీనిపై ఆస్టిన్ స్పందిస్తూ, ఎర్ర సముద్రంలో నౌకలపై జరుగుతున్న దాడులపై చర్చించేందుకు పశ్చిమాసియాలోని రక్షణ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. నౌకల రక్షణ కోసం తాము 'ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్'ను ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ బహుళపక్ష భద్రతా కార్యక్రమంలో వివిధ దేశాలతో సంయుక్త సముద్ర బలగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి ఎర్ర సముద్రంలో కార్యకలాపాలు పర్యవేక్షించే 'టాస్క్ ఫోర్స్ 153' నాయకత్వం వహిస్తుందని చెప్పారు. ఎర్ర సముద్రంలో ప్రయాణిస్తున్న వివిధ దేశాల నౌకలపై జరుగుతున్న క్షిపణి, డ్రోన్ దాడులను ఎదుర్కొనేందుకు, అంతర్జాతీయ చట్టాల ప్రకారం ప్రాంతీయ శక్తులు సమష్టిగా పోరాడాలని పేర్కొన్నారు. యెమెన్ నుంచి హౌతీ తిరుగుబాటుదారులు నిర్లక్ష్యంగా చేస్తున్న దాడులు వాణిజ్యానికి, నౌకల్లోని అమాయక సిబ్బందికి, అంతర్జాతీయ చట్టాలకు ప్రమాదకరంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ప్రారంభించిన





కార్యక్రమంలో బ్రిటన్, బహ్రెయిన్, కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్, నార్వే, సీషెల్స్, స్పెయిన్ భాగస్వాములు కానున్నాయి.

20-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:58 AM Page 1



# ఆరు నెలల్లో రూ.3వేల కోట్లు స్వాహా!



## పేలుడు పదార్థాలు ఉన్నా పట్టించుకోని అధికారులు

## పోలీసులు ప్రజారక్షకులా, వైఎస్సార్సీతొత్తులా?: సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు డిసెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** దేశంలోనే అతిపెద్ద కుంభకోణం నెల్లూరు జిల్లా మైనింగులో జరిగిందని, తెల్లరాయి (క్వాడ్జ్) పై సుమారు రూ.3వేలకోట్లు, సిలికాలో రూ. 5వేలకోట్ల పైచిలుకు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించాడు. తాడిపర్తి గ్రామంలో సత్యాగ్రహ శాంతియుత నిసనన చేస్తున్న సోమిరెడ్డిని అర్ధరాత్రి రెండుగంటలకు చొక్కాపట్టుకుని వ్యానులో వేసుకుని చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో వేసిన దానిపై, మంగళవారం అల్లీపురంలోని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుస్తుం మైన్స్ 37 ఎకరాలు, భారత్ మైన్ దాదాపు 70 ఎకరాలని వాటికి మైనింగ్ లీజులేదని, కనీసం వారికి రెన్యువల్ కూడా చేయలేదన్నారు. ఆయా మైన్లలో క్వాడ్జ్‌ని దోపిడీ చేస్తుంటే అక్కడ వెళ్ళామన్నారు. దోపిడీ చేస్తున్న వారిపై హైకోర్టు చర్యలు తీసుకోమని చెప్పినా అధికారులు, పోలీసులుకాని ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. మైనింగ్ వద్దకు తాను వెళ్ళానని అక్కడ కేజీఎఫ్-3సినిమా కనిపించిందన్నారు. 14హిటాచ్‌లు, పేలుడు పధార్థాలు అన్నింటిని జిపిఎస్ పెట్టిమరీ చీఫ్ సెక్రెటరీ, డిజిపి, డిఎంజికి అందరికి ఆధారాలను పంపించానని, అక్కడ నుండే ఫోనులో కలెక్టర్, ఎస్పీలకి మైనింగ్ దగ్గర పరిస్థితులను వివరించానని వారికి చెప్పినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారికి సిగ్గుగా అనిపించడం లేదాని ఆయన ప్రశ్నించాడు. ప్రాణాంతకమైన ఇల్లీగల్‌గా పేలుడు పధార్థాలను వాడుతుంటే ఎస్పీ ఏమి చేస్తున్నాడని మండిపడ్డాడు. ఈపేలుడు పధార్థాలు అసంఘటిత వ్యక్తులకు దొరికితే ఏమౌతుందనే ఆలోచన భయాన్ని గొలుపుతోందని, ఐఎఎస్, ఐపిఎస్‌ల పవర్ ఏమైపోయిందని ఆయన ప్రశ్నించాడు. కాకాణి బాస్‌కి ప్రతినెల లోటస్‌పాండ్‌కి కమిషన్‌లు చేరుతున్నాయన్నారు. జగన్ పేరు చెప్పుకుని సైదాపురం, పొదలకూరు, గూడూరు మండలాలను ఎమ్మెల్యే నుంచి ఇన్‌చార్జులు ఊర్లు పంచుకున్నారని సోమిరెడ్డి మండిపడ్డాడు. అధికారులు అవేమీ పట్టించుకోకుండా కిమ్మనకుండడాన్ని చూస్తూంటే ప్రజాప్రతినిధులా లేక వైసీపీ తొత్తులో అర్థం కావడంలేదన్నారు. శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తుంటే అర్ధరాత్రి నన్ను ఒక దోపిడీ దొంగలాగా పోలీసులు ఎత్తి జీపులో వేస్తారని చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశాడు. ట్రాన్స్‌జెండర్‌తో కలిసి వైసీపీ రౌడీమూకలతో తనను కొట్టేందుకు పంపాడంటే ఎంత నికృష్టుడో ఈ కాకాణి గోవర్ధన్‌రెడ్డి అర్థం చేసుకోవచ్చున్నాడు.

ట్రాన్స్‌జెండర్స్ తనను ఆశ్వీరదించి అక్కడ వెళ్ళిపోయారన్నారు. మరలా పోలీసులు వాళ్ళని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికే ఎన్నోచోట్ల న్యాయంకోసం పోరాటం చేస్తుంటే కేసులు పెడుతున్నారని, ఇక్కడ కూడా పేలుడు పధార్థాలు మేమే అక్కడ పెట్టినట్లు మామీదే కాకాణి ఆధ్వర్యంలో పోలీసులు కేసులు పెడతారేమోనని, ప్రజాధనాన్ని కొల్లగొట్టేందుకు తన ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి వెనకాడబోనని ఆయన తెలిపారు. త్వరలోనే మా ప్రభుత్వం వస్తోందని, కాకాణితో సహా ఎవరిపైనా తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. సీఎంకి ప్రత్యేకమైన చట్టాలు ఏమీలేవని, ఆయన అవినీతికి పాల్పడితే శిక్షపడకుండా ఉండేందుకు చట్టం ఉందాని సోమిరెడ్డి నిలదీశారు. కలెక్టర్ స్పందన కార్యక్రమంలో మీడియా సమక్షంలో డిడి మైనింగ్ అధికారే స్వయానా క్వారీల్లో తవ్వకాలకి ఎలాంటి అనుమతులు లేవని చెప్పినా కలెక్టర్, ఎస్పీలకి ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉండడానికి మీకు సిగ్గులేదాని చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తాడు. పార్టీలకి అతీతంగా కలిసికట్టుగా అవినీతిని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించాడు.

# ఎపిని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

## - ఎస్ ఇబి అబ్కారీ శాఖ అధికార యంత్రాంగానికి సిఎం జగన్ ఆదేశాలు
## - డ్రగ్స్, గంజాయిలకు సంబంధించి ఫిర్యాదులకు 14500 టోల్ ఫ్రీ నెంబరు

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు, రాష్ట్రంలో ఎక్కడా నార్కోటిక్స్ ఎక్కడా కన్పించకూడదన్నారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులను నిర్ధాక్షిణ్యంగా అణచివేయాలన్నారు. ఆ మేరకు సీఎం జగన్ ఎస్ఈబీ అబ్కారీ శాఖ అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై పోలీసులు, అబ్కారీ శాఖ దృష్టి పెట్టాలన్నారు.ఈ విషయాన్ని రెండు శాఖలు దృష్టిపెట్టి నియంత్రించాలన్నారు.రెండు శాఖలు కలిసి సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా.విక్రయంపై పోలీసులు,ఎక్సైజ్‌శాఖ పూర్తి స్థాయిలో నిఘాను అమలు చేయాలన్నారు.యువత మత్తు పదార్థాలు,,మాదక ద్రవ్యాలకు బారిన పడుతున్న పరిస్థితులపై అప్రమత్తంగా వ్యవహరించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన అంశాలపై పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏదైనా విద్యాసంస్థలో డ్రగ్స్ వాడకం సమాచారం వస్తే స్పందించాలన్నారు.వెంటనే ఆ కాలేజి,విశ్వవిద్యాలయాన్ని మ్యాపింగ్ చేయాలన్నారు.విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల ఆనవాళ్ళు ఉండకూడదన్నారు,పోలీసులు ఈ విషయాన్ని సవాల్‌గా స్వీకరించాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏ కాలేజీలోనైనా డ్రగ్స్‌కు సంబంధించిన ఉదాంతాలు కన్పిస్తే.అక్కడ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.అనుమానమున్న ప్రాంతాల్లో నిఘా పెంచి అక్రమరవాణాకు అడ్డుకట్ట వేస్తోంది.ఎక్కడికక్కడ మత్తుపద్దారాలను నియంత్రించే దశలో చర్యలను చేపట్టింది. క్రమం తప్పకుండా విశ్వవిద్యాలయాలు,కాలేజీలపైన పర్యవేక్షణ ఉండాలన్నారు.కార్యచరణ తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలన్నారు.ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నామో ఎప్పటికప్పుడు తనకు కచ్చితంగా సమాచారం అందించాలన్నారు.గంజాయి విషయంలో చాలా నిశితంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు,రాష్ట్రంలో గంజాయి వినియోగం,అక్రమ రవాణా అధికంగా ఉన్నాయనే అభియోగాలు ఉన్నాయనే ప్రచారం విస్తృతంగా ఉంది.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నివేదికలో రాష్ట్రంలో అత్యధికంగా మాదక ద్రవ్యాలు పట్టివేత,సంబంధిత కేసులు అధికంగా ఉన్నాయనే విషయం వెల్లడైంది.ఆ దిశలో రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్,గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టింది.ఎక్కడిక్కడ నిఘాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటుంది.విశాఖ,విజయవాడలో యువత డ్రగ్స్ ప్రభావం అధికంగా ఉందనే అంశంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఎక్కడెక్కడ డ్రగ్స్,గంజాయిల లభ్యతపై ప్రభుత్వం ఆరా తీసిమరి చర్యలు చేపట్టింది. నార్కోటిక్స్‌కు వ్యతిరేకంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో భారీ హోర్డింగ్స్ పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు.విద్యా సంస్థల ప్రాంగణంలో మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి నిఘా చర్యలు ఉండాలన్నారు.





# ముఖ్యమంత్రి చొరవతో రేణిగుంట చేరిన గుండె

## అవయవదానంతో చిరంజీవి అయిన రాజేశ్వరరావు

**రేణిగుంట, డిసెంబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో ఓ నిండు ప్రాణాన్ని కాపాడడానికి అధికారులు గ్రీన్ ఛానల్ ఆపరేషన్ ద్వారా గుండెను ప్రత్యేక విమానంలో మంగళవారం విశాఖపట్నం నుంచి రేణిగుంటకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి ప్రాణపాయ స్థితిలో వారికి అమర్చడానికి తిరుపతి పద్మావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. వివరాలు ఇలా... శ్రీకాకుళం జిల్లా టెక్కిలి మండలం రావివలసకి చెందిన రాజేశ్వరరావుకు బ్రెయిన్ డెడ్ అయింది. ఆయన కుటుంబ సభ్యులు అవయవదానినిక అంగీకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

దీంతో శ్రీకాకుళం నుంచి ఆయన గుండె హెలికాప్టర్‌లో వైజాగ్ చేరుకుంది. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి పంపారు. రేణిగుంట విమానాశ్రయం వచ్చిన అవయవాన్ని విమానాశ్రయం నుంచి గుండె అవసరం ఉన్న వారికి అమర్చడానికి రోడ్డు మార్గంలో యుద్ధ ప్రాతిపదికన తిరుపతి పద్మావతి ఆస్పత్రికి పంపించారు.

# 22న జోనల్ రైల్వే వారోత్సవాలు

## - జిఎం అవార్డులకు 77 మంది ఎంపిక

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 19 ప్రభాతవార్త** భారతీయ రైల్వే 68వ వారోత్సవాల సందర్భంగా ఈ నెల 22న దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన సిబ్బందికి జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ విశిష్ట రైల్ సేవా పురస్కారాలను ప్రధానం చేయనున్నారు. ఈ మేరకు సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 22న శుక్రవారం రైల్ నిలయంలోని ఆడిటోరియంలో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వివిధ విభాగాలకు ఇప్పటికే సమర్థత షీల్డులను ప్రకటించిన విషయం విధితమే. అలాగే జోన్ పరిధలోని వివిధ డివిజన్లలోని ఆయా విభాగాల్లో పని చేస్తున్న 77 మంది సిబ్బందికి జిఎం వ్యక్తిగత అవార్డులను జైన్ అందజేస్తారు. గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇ (టిఆర్‌డి)గా పని చేస్తున్న కె.సుదర్శన్‌రెడ్డితో పాటు, గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఓఎంగా పని చేసిన వై.బాలాజీ కిరణ్, గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో డిఎంఓగా వైద్య సేవలు అందించిన డాక్టర్ కె.శశికాంత్‌రెడ్డి, డిజిఎంగా పని చేస్తున్న ఎ .శ్రీధర్, డిఇఎన్‌లుగా పనిచేస్తున్న రితీష్‌కుమార్ (నాందేడ్), కె.శ్రీధర్ (విజయవాడ), కె.దినకర్ ప్రణీత్ (సికింద్రాబాద్), నిర్మాణాల విభాగంలో ఏఎన్‌టిఇగా పని చేస్తున్న కె.రామకృష్ణలు ఎంపికయ్యారు.

అలాగే జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఇద్దరు, అకౌంట్స్‌లో ఒకరు కమర్షియల్05 మంది, విద్యుత్ విభాగంలో-13, ఇంజినీరింగ్-17 మంది, నిర్మాణాల విభాగంలో ఇద్దరు, మెకానికల్-13, పర్సనల్ విభాగంలో ఇద్దరు, మెడికల్‌లో ఇద్దరు, ఆపరేటింగ్ విభాగంలో 11, యస్ అండ్ టి విభాగంలో నలుగురు,

సెక్యూరిటీ విభాగంలో ఇద్దరు, స్టోర్స్‌లో ఇద్దరు, క్రీడల విభాగంలో ఒకరికి చొప్పున మొత్తం 14 విభాగాలలో పని చేస్తున్న 77 మంది సిబ్బందికి జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ 2023 విశిష్ట రైల్ సేవ పురస్కారాలను ప్రధానం చేయనున్నారు.

# పెనుకొండ వైఎస్సార్సీలో టెన్షన్.. టెన్షన్..

## - పార్టీ ముఖ్యులతో సమాలోచనలు - పరిశీలనలో బోయ మురళీ కృష్ణ, పొగాకు రామచంద్ర పేర్లు

**అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** పెనుకొండ రాజకీయం చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఎన్నికల్లో పెనుకొండ నుంచి వైసీపీ తరుపున ఎవరిని బరిలోకి దింపుతారన్నది హాట్ టాపిక్‌గా మారింది. తెలుగు దేశం పార్టీ నుంచి పెనుకొండ స్థానానికి బికె.పార్థసారధి పేరు దాదాపు ఖరారైందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్న నేపథ్యంలో ఆ స్థానానికి వైసీపీ తరుపున ఎవరిని బరిలోకి దింపుతారో నన్నది టిడిపి, వైసీపీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సోమవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్యాలయం నుంచి పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పిలుపు వచ్చింది. సోమవారం నుంచి విజయవాడలో శంకర్‌నారాయణ మకాం వేశారు. సోమ, మంగళవారాల్లో పార్టీ ముఖ్యులతో చర్చలు జరగలేదని, ఇంకా కొలిక్కి రావాల్సి ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైసీపీ తరుపున శంకర్‌నారాయణ పేరు దాదాపు ఖరారైనట్లేనని శంకర్‌నారాయణ మద్దతు దారులు చెబుతున్నారు. ఆ మేరకు శంకర్‌నారాయణ మద్దతు దారులకు సంబంధించిన వాట్సాప్ గ్రూపుల్లో కూడా మంగళవారం పెట్టినట్లు తెలియవచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లాకు వైసీపీ తరుపున పెనుకొండ ఎమ్మెల్యేగా ఉన్న శంకర్‌నారాయణ ప్రస్తుతం పెనుకొండ టికెట్టే ఆశిస్తున్నారు. నాలుగు నెలల క్రిందట హిందూపురం ఎంపిగా వెళ్లేందుకు సిద్ధంగా ఉండని, వైసీపీ రీజనల్ ఇన్‌చార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేకు చెప్పారు. అయితే తాను పెనుకొండ నుంచే పోటీ చేస్తానని సీఎం సార్‌ని ఒప్పిస్తానని ఎమ్మెల్యే శంకర్‌నారాయణ చెబుతూ వచ్చారు. ఈ పరిస్థితుల్లో శంకర్‌నారాయణను వైసీపీ అధిష్టాన వర్గం విజయవాడకు పిలిపించింది. ఆయనకు ఏం చెప్పి పంపిస్తారో వేచి చూడాలి. పెనుకొండ నుంచి వైసీపీ టికెట్టును ఆశిస్తున్న వారిలో బోయ మురళీ కృష్ణ, పొగాకు రామచంద్ర, రమాకాంత్‌రెడ్డి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. బోయ మురళీ కృష్ణ, ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో ఒక ఉన్నత పోలీస్ అధికారికి సమీప బంధువు, రొద్దం మండలం దంచెపల్లి వద్ద మురళీ కృష్ణ ఒక ఆలయాన్ని కూడా కట్టించినట్లు తెలుస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఓబిసి సెల్‌లో పని చేసి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు తెలియవచ్చింది. పెనుకొండ మండలం అమ్మవారి పల్లికి చెందిన పొగాకు రామచంద్ర కూడా టికెట్ ఆశీస్తున్నారు. వాల్మీకి సామాజిక రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్‌గా పొగాకు రామచంద్రను వైసీపీ అధిష్టాన వర్గం గతంలో నియమించింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండదండలతో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ అయ్యారు. అదే విధంగా సోమందేపల్లి మండలానికి చెందిన రమాకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి.రమణారెడ్డి సోదరి సానే ఉమాదేవిలు కూడా టికెట్టు ఆశిస్తున్నట్లు తెలియవచ్చింది. అయితే ప్రస్తుతం వైసీపీ అధిష్టానం వద్ద మాలగుండ్ల శంకర్‌నారాయణ, బోయ మురళీకృష్ణ, పొగాకు రామచంద్ర పేర్లు ప్రముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ మళ్లీ టికెట్ తెచ్చుకుని ఎన్నికల బరిలో దిగాలని తహతహలాడుతున్నారు. మాలగుండ్ల శంకర్‌నారాయణ ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో వేచి చూడాలి. ఇదే సమయంలో మాలగుండ్ల శంకర్‌నారాయణ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసే ముందుగా ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుడు టిడిపిలోకి వెళ్లే అవకాశం ఉందని అలాంటి వారితో వైసీపీ పార్టీ ముఖ్యులు సమావేశం ఏర్పాటు చేసి మమేము మీకు అండగా ఉంటామని చెప్పిన తర్వాతే అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేస్తే బాగుంటుందని పెనుకొండ ప్రాంతానికి చెందిన వైసీపీ సానుభూతి పరులు చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో మాలగుండ్ల శంకర్‌నారాయణ ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకులపై యాదృచ్ఛికమో.. కక్ష పూరితమో.. కానీ దాదాపు 36 కేసులు నమోదు అయ్యాయని, ఆ సామాజిక వర్గానికి చెందిన మండల నాయకులు ఎమ్మెల్యేపై కోపంగా ఉన్నారని కొందరు వైసీపీ నాయకులు చెబుతున్నారు.

ఈ పరిస్థితుల్లో అన్ని వైపుల నుంచి ఆలోచించి, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ని నియమించాలని, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని, వైసీపీ సానుభూతి పరులైన ఎ మ్మెల్యే వ్యతిరేక వర్గం చెబుతోంది. ఎమ్మెల్యే అనుకూల వర్గం నాయకులు ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు చేపట్టలేదని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఎన్నో మేలు చేశారని ఎమ్మెల్యే శంకర్ నారాయణను అభినందించే వారు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ అధిష్టాన వర్గం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# కేంద్రం నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరో రూ.5858 కోట్లు అప్ప

## - వెల్లడించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరో రూ.5858 కోట్లు అప్పుగా తీసుకునే అవకాశం లభించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడిచేసారు.కేంద్రం ఈ మొత్తాన్ని ఏపీకి ప్రభుత్వానికి అందేవిధంగా చర్యలు తీసుకుంటుంది.విద్యుత్తు రంగంలో సంస్కరణలను అమలు చేసినందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఏపీకి 0.5శాతం రుణాలు పొందేందుకు ఆంధ్రప్రదేశ్‌కు ఈ అవకాశం కల్పించింది.విద్యుత్తు సంస్కరణల్లో ప్రధానంగా మూడు అంశాలను అమలులోకి తీసుకుని వచ్చినందుకుగాను కేంద్ర ఆర్థిక శాఖ ఈ అవకాశం కల్పించింది.2021-22 ఆర్థిక సంవత్సరంలో 12 రాష్ట్రాలు ఈ అవకాశాన్ని దక్కించుకోగా 2022-23 ఆర్థిక సంవత్సరం ఆరు రాష్ట్రాలకే ఈ అవకాశం దక్కింది.15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు మార్కెట్ నుంచి అదనపు రుణాలు పొందేందుకు కేంద్రం ఆర్థిక శాఖ అనుమతిని ఇస్తున్నట్లు వివరించారు.అస్సాం,కేరళ, రాజస్దాన్,సిక్కిం,పశ్చిమబెంగాల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌కు అదనపు రుణాలను పొందేందుకు అవకాశం కల్పించారు.దాంతో రూ.3716 కోట్లు రుణం తీసుకుంది.

# అటవీ ఫలసాయం రూ.14 లక్షల లక్ష్యం పూర్తి

## : డివిజనల్ మేనేజర్ పార్వతీశం

**రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజనల్ జిసిసి కార్యాలయం పరిధిలో ఈఏడాది జిసిసి లక్ష్యం రూ.30 కోట్లు 30 లక్షలు కాగా, ఇప్పటివరకూ రూ.20 కోట్ల 65 లక్షలు ప్రగతినిసాదించడం జరిగిందని రంపచోడవరం డివిజనల్ మేనేజర్ పార్వతీశం అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులు మీదుగా జరిగిన ఉజ్వల పథకంలో జిసిసి భారత్ గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ అల్లూరి జిల్లా పరిధిలో రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, మారేడుమిల్లి సొసైటీలు, ఏలూరు జిల్లాలో కె.ఆర్.పురం సొసైటీలు రంపచోడవరం డివిజనల్ కార్యాలయం పరిధిలో ఉన్నాయన్నారు. ఈఏడాది ఏప్రిల్ నుండి నవంబరు నెలాఖరు వరకూ రూ.18లక్షలు అటవీ ఫలసాయ లక్ష్యం కాగా, రూ.14 లక్షలు లక్ష్యం పూర్తి అయ్యిందన్నారు.భద్రాచలంలో కిలో రూ.220లు, కిలో రూ.109లు వంతున మిర్చిని రూ.90లక్షలు విలువైన 1000 క్వింటాళ్ల మిర్చిని జిసిసి ద్వారా కొనుగోలు చేసామన్నారు. ఈమిర్చిని కె.ఆర్.పురంలో మిర్చి యూనిట్ ద్వారా పౌడర్ తయారు చేసి ప్యాకింగ్ అనంతరం మార్కెట్‌కు తరలించడం జరుగుతుందన్నారు. కె.ఆర్.పురంలో సూపర్ బజారు, కాఫీ యూనిట్ రూ.18లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయడం పూర్తి అయ్యిందన్నారు. ముసిడి పిక్కలు రూ.60లు నుండి రూ.70ల ధర పెరిగిందని అన్నారు. తిప్పతీగకు డిమాండ్ ఉందన్నారు. 2లారీలు తిప్పతీగ కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. కిలో రూ.10లు తీగ ధర అని వెల్లడించారు. జెడ్డంగిలో జిసిసి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు హైవే నుండి క్లియిరెన్స్ ఆదేశాలు రావాలన్నారు. ఈకార్యక్రమంలో మారేడుమిల్లి జిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజారెడ్డి, అడ్డతీగల బారత్ గ్యాస్ మేనేజర్ జి.చంద్రశేఖర్, అక్కౌంటెంట్ జి.గౌరమ్మ, గ్యాస్ సిబ్బంది బ్రహ్మాజీ, వెంకటేష్, ముంగారి శ్రీనివాస్, అప్పారావు పాల్గొన్నారు.

# ఎన్నారైల సేవలను జనసేన మరవదు: పవన్‌కళ్యాణ్



మంగళవారం రాత్రి పవన్‌కళ్యాణ్‌ను కలిసిన ఎన్నారైలు

**అమరావతి, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ ఎదుగుదల కోసం ప్రవాసభారతీయులు, ముఖ్యంగా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సహకారం ఎన్నటికీ మరువలేనని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. ఆశయాలను కాపాడుకుంటూ, రాష్ట్ర భవిషనయత్‌కోసం చేసే ఈ ప్రయాణంలో ఎన్నారైలు తమ వంతు సహకారం అందిస్తూ ముందడుగు వేయటం జనసేన ప్రస్థానంలో గుర్తుండిపతుందని అన్నారు. మంగళవారం సాయంత్రం ఇక్కడి జనసేన కేంద్రకార్యాలయంలో పార్టీ ఆస్ట్రేలియా కన్వీనర్ కొలికొండ శశిధర్ ఆధ్వరనయంలో యూకే, ఐర్లాండ్, ఆస్ట్రేలియా, జర్మనీ, నెదర్లాండ్‌కు చెందిన జనసేన ఎన్నారై బృందం పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను కలిశారు.. పార్టీ సహాయనిధికి రూ.1.30 కోట్లను విరాళంగా అందించారు.. రాష్ట్ర భవిష్యత్‌కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటామని ఎన్నారైలు పేర్కొన్నారు... అనంతరం పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రవాస భారతీయుల సేవలను జనసేన ఎప్పటికీ మరవదు అని అన్నారు. పార్టీ ముందుకు వెళ్లటంలో ఎన్నారైలు అందిస్తున్న మద్దతు, చేస్తున్న కృషి అమోఘం అని అన్నారు.

# ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల బకాయి రూ.వెయ్యి కోట్లు

## - మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి
## - రాష్ట్రంలో విచ్చలవిడగా కల్తీమద్యం, మాదకద్రవ్యాల అమ్మకాలు

అమరావతి, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో తాండవిస్తున్న ఆరోగ్య విపత్తుని కప్పిపుచ్చుకోవటానికే జగన్‌రెడ్డి జగనన్న ఆరోగ్యసురక్ష, ఆరోగ్యశ్రీ పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి విమర్శించారు..

57నెలల వైకాపా పాలనలో పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన 35లక్షల మంది జగన్‌రెడ్డి అమ్మిస్తున్న కల్తీమద్యంతో ఆసుపత్రుల పాలయ్యారని అన్నారు.

మంగళవారం ఆయన ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. తమ ఆరోగ్యాలు కాపాడుకోవటానికి ఆస్తులు అమ్ముకునే దుస్థితి నేడు రాష్ట్రంలోఉందన్నారు. ఆ మాత్రం స్తోమత లేక 30వేల మంది ప్రాణాలుకోల్పోయారన్నారు.

సిఎం తన ధనదాహంతో కల్తీ మద్యం అమ్మిస్తూ లక్షలాది ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారని దుయ్యబట్టారు. రూ.2లక్షల కోట్ల విలువైన నాసిరకం మద్యాన్ని జగన్‌రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో అమ్మించారని అన్నారు. ఈమొత్తంలో లక్ష కోట్ల సొమ్ము జగన్‌రెడ్డి, వైకాపామద్యం మాఫియాకు చేరిందన్నారు. రూ.2లక్షలకోట్ల విలువైన మద్యాన్ని పేదలతో తాగించి, 30వేల మంది ప్రాణాలు తీసి, 30లక్షల మందిని అనారోగ్యంపాలుచేసిన ఘనత జగన్‌రెడ్డిదే అన్నారు.

పేదల కష్టార్జితం వారి భార్యాపిల్లలు తినాలని, కానీ ఆసొమ్మును జగన్‌రెడ్డి కల్తీమద్యం అమ్మకాల ద్వారా తన ఖజానాకు చేర్చుకున్నారని అన్నారు. రాష్ట్రంలో వైద్యప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలియజేస్తూ నీతి ఆయోగ్ వెల్లడించిన ర్యాంకింగ్స్ సమాచారం చూస్తే జగన్‌రెడ్డి పాలనలో ప్రజారోగ్యం ఎంత అధమంగా ఉందో తెలుస్తోందన్నారు.

ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు హయాంలో దేశంలో4వస్థానంలో ఉన్న ఎపి ఇపుడు జగన్ జమానాలో10వ స్థానానికి దిగజారిందన్నారు. ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు ఉన్న బకాయిల సంగతి గురించి సిఎం మాట్లాడాలని అన్నారు. జగన్‌రెడ్డి అసమర్థతతో కరోనా సమయంలో 50వేల మంది ప్రాణాలు పోయాయన్నారు.

అంతేకాకుండా రాష్ట్రంలో సాగుతున్న మాదకద్రవ్యాల అమ్మకాలతో దాదాపు 1750మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో తెదేపా హయాంలో చంద్రబాబు 22 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారని, ఇపుడు జగన్ కేవలం 5 మాత్రమే తీసుకొచ్చారన్నారు.

పేదల ఆరోగ్యం, వారి ప్రాణాలు కాపాడాలనే చిత్తశుద్ధి జగన్‌కు ఉంటే తక్షణమే కల్తీమద్యం, మాదక ద్రవ్యాలను రాష్ట్రంలో లేకుండా చేయాలన్నారు.

ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల బకాయిలు రూ.వెయ్యి కోట్లను వెంటనేచెల్లించాలన్నారు.

ప్రచారపిచ్చి,


అక్రమార్జన కోసం ప్రజల ఆరోగ్యాన్ని గాల్లో దీపంలా మార్చిన జగన్‌రెడ్డికి వచ్చేఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధిచెబుతారని మాల్యాద్రి వ్యాఖ్యానించారు.

# వైద్యరంగంలో నూతన విప్లవానికి నాందిపలికిన సిఎం జగన్

## రూ.25లక్షలు విలువచేసే వైద్యం ఉచితంగా అందేలాచర్యలు

## వైద్యరంగంలో పెద్దఎత్తున నియామకాల్లో రోల్‌మోడల్‌గా ఎపి

## వైఎస్సార్స్ ఆరోగ్యశ్రీ స్మార్ట్‌కార్డుల పంపిణీలో మంత్రి రజనీ



**అమరావతి, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్యశాఖలో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలను తీసుకొచ్చారని ఆరోగ్య, వైద్య విద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజనీ అన్నారు.. మంగళవారం గుంటూరు భారత్‌పేటలోని 140వ వార్డు సచివాలయం వద్ద డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వైద్యసేవలు రూ.25లక్షల వరకు పెంపుదలపై అవగాహన కార్యక్రమం,. ఆధునీకరించిన స్మార్ట్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి రజనీముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు రూ.25 లక్షల విలువైన వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందేలాచర్యలు తీసుకోవటం ద్వారా సిఎం జగన్ సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు.. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతోజీవించాలన్న మహోన్నతమైన ఆలోచనలతో దివంగత సిఎం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి ప్రాణంపోస్తే,సిఎం జగన్ మరింత బలోపేతం చేస్తున్నారని అన్నారు.. గతంలో ఆరోగ్యశ్రీ పథకంలో1059 ఉన్న వైద్య చికిత్సలను సిఎం 3,257కు పెంచి పేదల ఆరోగ్యం, ఉచిత వైద్యంకు అడుగులు ముందుకు వేస్తున్నారని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 2007లో దివంగత సిఎం వైఎస్సార్ ప్రారంభిస్తే,పది సంవత్సరాల తర్వాత ఇదే పథకాన్ని ఆయుష్మాన్ భారత్ పేరుతో కేంద్రం అమలు చేయటంతో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.. గత ప్రభుత్వంలోఐదు సంవత్సరాల్లో ఆరోగ్యశ్రీ పథకానికి దాదాపు రూ.5,100 కోట్లు ఖర్చుపెడితే ప్రస్తుతం పేదల ఆరోగ్యానికి భరోసాకల్పించేందుకు మనసున్న సిఎం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.4000 కోట్లు ఖర్చు చేయటం జరుగుతుందన్నారు.. గతంలో నెట్‌వర్క్ ఆసుపత్రులు 715 ఉంటే, ప్రస్తుతం 2,350కి ఊగా ఎన్ ప్యానెల్ ఆసుపత్రులను పెంచి పేదలకు పూర్తిస్థాయిలో ఉచితంగా మెరుగైన వైద్యం అందించటం జరుగుతోందన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
బుధవారం, 20 డిసెంబర్, 2023


## అభివృద్ధికి మారుపేరుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆడారి




### గిరిజన సహకార సంస్థ చైర్‌పర్సన్

## డా.శోభాస్వాతిరాణి కాలపరిమితి పొడిగింపు



విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

గిరిజన రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న గిట్టుబాటు ధరలు గిరిజనల నుంచి సేకరించిన వస్తువులకు మార్కెటింగ్ చేయటం, అరకు కాఫీకి దేశీయ మార్కెట్‌లో గుర్తింపు, ఉద్యోగులకి హెల్త్ కార్డ్సు వంటి నిర్ణయాలతో జిసిసి ఆర్థికాభివృద్ధి దోహదం చేసిన గిరిజన సహకార సంస్థ చైర్పర్సన్ డాక్టర్ శోభాస్వాతి రాణిని ప్రభుత్వం చేర్పర్సన్‌గా కాలపరిమితి పెంచారు. ఒక గిరిజన బిడ్డగా గిరిజనలుకు మరల సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

### ఇక మొదలైంది

# టీడీపీ జైత్రయాత్ర






ఇది ముగింపు కాదు, వైసీపీకి అంతానికి ఆరంభం... -మహా ఆయుధం.. ఈ యువగళం.. -చరిత్ర కనివినీ ఎరగని రీతిలో ఉండబోతోంది -రాష్ట్ర భవిష్యత్తుకు మార్చేందుకు శ్రీకారం -వైసీపీ రాక్షస పాలనకు అంతానికి లోకేష్ యువగళం -ఈ మహాఘట్టం విజయవంతం చేయడానికి సన్నాహాలు -చంద్రబాబు, బాలకృష్ణ, పవన్‌కళ్యాణ్‌లు రాక -నేడే యువగళం- నవశకం సభ

## ఘనంగా ఆటా ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్శిటీ సహకారంతో బిజినెస్ సెమినార్




### ముఖ్య అతిధిగా హాజరైన ఐటీ మంత్రి అమర్నాధ్ -ఆటా వేడుకల చైర్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో గల వైజాగ్, ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణంలో ఆటా వేడుకల్లో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్‌లు ఆటాతో కలిసి సంయుక్తంగా బిజినెస్ సెమినార్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంపెనీలు ప్రారంభించేందుకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. నూతనంగా రాష్ట్రంలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు భూమి విద్యుత్ నీరు ఇతర మౌలిక సదుపాయాలను ఏపీ ప్రభుత్వం కల్పిస్తోంది అన్నారు. ఆటా ఆధ్వర్యంలో ఇలాంటి బిజినెస్ సెమినార్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అమెరికాలో వున్న తెలుగు వారు కూడా మన రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. అలాగే ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి ప్రెసిడెంట్ భాస్కర్‌రావు పొట్లూరి, మాజీ ప్రెసిడెంట్ సాంబశివరావు, లీ ఫార్మా ఎండీ లీలారాణి తదితరులు పాల్గొని ఫుడ్ ప్రాసెసింగ్ పోర్ట్ బేస్డ్ ఎకానమి, ఫార్మాస్యూటికల్, మహిళా సాధికారత మిగతా 11లో

## 21న చింతపల్లిలో సీఎం జగన్ పర్యటన

### సిఎం జగన్ టూర్ షెడ్యూల్ ఖరారు



పాడేరు,డిసెంబర్19,ప్రభాతవార్త

ఈనెల 21వ తేదీన అల్లూరిసీతారామరాజు జిల్లా చింతపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి పర్యటించనున్నారని పిఎం అడిషనల్ పర్సనల్‌సెక్రటరీ కె.నాగేశ్వరరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సిఎం వైఎస్ జగన్ పర్యటన వివరాలు ఈవిధంగా ఉన్నాయి.21వ తేదీ ఉదయం 8.30 గంటలకు సిఎం నివాసంనుంచి గన్నవరం విమానాశ్రయానికి రోడ్డు మార్గంలో ఉదయం 8.50నిమిషాలకు సిఎం జగన్ చేరుకుంటారని అక్కడ నుంచి విమానంలో ఉదయం తొమ్మిది గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి విశాఖపట్నం విమానాశ్రయంకు ఉదవయం 9.50 నిమిషాలకు సిఎం జగన్ చేరుకుంటారన్నారు. విశాఖపట్నం ఎయిర్ మిగతా 11లో

## పేద ప్రజలను వైసిపి ప్రభుత్వం దగా చేసింది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి



జగదాంబ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

పేద ప్రజలను వైసిపి ప్రభుత్వం ధగా చేసిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. రుషికొండను బోడికొండగా మార్చారంటు తీవ్ర స్వరంతో వైసిపిపై ఆగ్రహం వ్యక్తంచేసారు.పేదలకు ఇల్లు పేరుతో టిడ్కో ఇళ్ళపై వైసిపి ప్రభుత్వం రుణం తీసుకుంటే బ్యాంకుల నుండి నోటీసులు వస్తున్నాయని అంటే వైసిపి ప్రభుత్వం పేద ప్రజలను పచ్చి మోసంచేస్తుందని, వారికి అండగా బిజెపి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బిజెపి మాత్రమేనన్నారు. ప్రజల పక్షాన బిజెపి మాత్రమే నిలబడిందని, రైల్వేజోన్ కార్యకలాపాలకు కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించకుండా బిజెపిపై మిగతా 11లో

## ఉత్సాహంగా ప్రారంభమైన సీఎం బాక్సింగ్ కప్




### ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు



## ధర్మప్రచార మాసోత్సవాల ప్రారంభం

### ముఖ్య అతిథిగా దేవదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ




## నేడు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు రాక

విశాఖసిటీ డిసెంబర్ 19, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకంగా నిర్వహించే యువగళం పాదయాత్ర విజయోత్సవ సభలో పాల్గొనేందుకు టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు బుధవారం నగరానికి రానున్నారు. హైదరాబాద్ జూబ్లి హిల్స్ నుండి బుధవారం ఉదయం 10.10 గంటలకు బయలుదేరనున్నారు. 10.30 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకొని ప్రత్యేక విమానంలో 12.10 గంటలకు విశాఖవిమాశ్రాయానికి చేరుకున్నారు. అక్కడ నుండి రోడ్డు మార్గాం గుండా 01.30 గంటలకు సన్‌రే విలేజ్ రీస్సోకు చేరుకుంటారు. అక్కడ కొంతసేపు విశ్రాంతి తీసుకొని ముఖ్యనాయకులతో కూడా చర్చిస్తారు. 3.30 గంటలకు భూమాతాలేజౌట్ కు చేరుకుని అక్కడ జరిగే యువవగళ విజయోత్సవ సభలో పాల్గొంటారు, సభ అనంతరం 7.30 గంటలకు విశాఖపట్నం విమాశ్రయంకు చేరుకుంటారు. అక్కడ నుండి 8.30 గంటలకు విజయవాడ విమాశ్రయానికి చేరుకుని ఉండవల్లిలో గల చంద్రబాబు నివాసానికి చేరుకుంటారు. ఇదీ ఇలా ఉండగా, సినీనటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం 11 గంటలకు విశాఖ చేరుకుంటారు.నగరానికి చేరుకుని ఇక్కడ ముఖ్యనాయకులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నాం 3 గంటలకు పోలిపల్లిలో జరిగే యువగళం-నవశకం సభకు హాజరవుతారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

### ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలంటే...కార్యక్రమంలో కెకె రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు మిగతా 11లో

### విధుల్లో ఆయుధాలు, పరికరాలను

## ఎల్లవేళలా వినియోగించాలి

క్రమం తప్పకుండా వినియోగ స్థితిలో ఉండేలా తనిఖీ చేసుకోవాలి -ఆర్మ్డ్ రిజర్వు గ్రౌండ్‌లో పలు విభాగాలను సందర్శించిన సీపీ రవిశంకర్




## 26వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు




### నిరుపేదలకు మెరుగైన

## వైద్యం అందించాలన్నదే జగనన్న లక్ష్యం

### నూతన ఆరోగ్య స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆడారి



# మహిళా సంక్షేమం కోరే ప్రభుత్వం : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

## ఉచిత గ్యాస్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త

మహిళా సంక్షేమం కోరే ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని అల్లూరి జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జిసిసి డియం పార్వతీశం ఆద్వర్యంలో ఉజ్వల ఉచితగ్యాస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ రూ.5 వేలు విలువైన గ్యాస్ బండ,స్టవ్‌ను ఉచితంగా లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించకుండా నిధులు కాజేసి మహిళలను ఇబ్బందులకు గురి చేసారన్నారు. డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ అని చెప్పి మోసం చేసారన్నారు. నేడు వైకాపా పాలన మహిళల సంక్షేమానికి అనేక పథకాల లబ్దిని నేరుగా వారి ఖాతాల్లోకి జమచేయడం జరుగుతుందన్నారు. సంక్షేమం కోరే ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. యంపిపి వెంకటలక్ష్మి రూ.5వేలు విలువైన గ్యాస్ సౌకర్యాన్ని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ధనలక్ష్మి చేతులుమీదుగా 254 మందికి భారత్ ఉచిత గ్యాస్‌ను లబ్ధిదారులకు అందించారు. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, యంపిపి గోము వెఞటలక్ష్మి, దాట్ల వెంకటేష్‌రాజు, జిసిసి డియం పార్వతీశం, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, సప్పా సత్య చంద్రరాణి, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, ఆవు గడ్డ నిర్మలాదేవి, సుంద్రు లోవలక్ష్మి, కోసూరి చిన్నాలమ్మ, కానెం అచ్చియ్యమ్మ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, ఆగూరి శుబ్బలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, తొంటా ఆదిరాజు, బూసరి సత్యనారాయణ, వైకాపా నేతలు నాగులపల్లి కుశరాజు, బొడ్డు వెంకట రమణ, జుర్రా జాన్‌బాబు, చీడిపల్లి శాంతకుమారి, సింగిరెడ్డి రవి, అంకం రవికుమార్, బూసరి దేవుడు, కనిగిరి దుర్గాప్రసాద్, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, జిసిసి గ్యాప్ సిబ్బంది గ్యాస్ మేనేజర్ చంద్రశేఖర్, బ్రహ్మాజీ, వెంకటేష్, ముంగారి శ్రీను, అప్పారావు, కనిగిరి లోవ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో భిక్షాటన చేసిన అంగన్వాడీలు



రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్రస్థాయిలో చేపట్టిన నిరవదిక సమ్మె నిరసన దీక్షలు మంగళవారంతో ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో మంగళవారం అంగన్వడీ వర్కర్సు, హెల్పర్సు యూనియన్ అద్యక్షులు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆద్వర్యంలో బిక్షాటన కార్యక్రమాన్ని చేసారు. తమ సమస్యలు పరిష్కరించేవరకూనిరవదికసమ్మెను కొనసాగిస్తామని వెంకటలక్ష్మి తెలిపారు. ఈకార్యక్రమం లో చిన్నికుమారి, వెంకటలక్ష్మి, రమణి, సుందరమ్మ, చిన్నతల్లి, రాధ,సత్యవతి, చిన్నమ్ములు, లక్ష్మి, 156 మంది వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. 20 తేదీన వంటవార్పు కార్యక్రమాలను చేయడం జరుగుతుందని అన్నారు.

# కొనసాగుతున్న సమగ్ర శిక్షాభియాన్ సిబ్బంది దీక్షలు

రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఉద్యోగ భద్రత కల్పించాలంటూ సమగ్ర శిక్షాభియాన్ సిబ్బందిచేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరింది. ఉద్యోగ భద్రత, సకాలంలో జీతాలు, యంటియస్. పర్మినెంట్ చేయాలని పలు డిమాండ్లుతో దీక్షలను చేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఉషాబాల, సుజాత, సతీష్, ఆదినారాయణ శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, కొండబాబు, రూబీవసంత, హరిత, శరత్, ఏసుబాబు పాల్గొన్నారు.

# యువత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

## అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి : ఎస్ఇబి ఎస్ఐ ఫణీంద్రకుమార్



రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.శిరీష అద్యక్షతన ఎస్ఇబి ఎస్.ఐ పణీంద్రకుమార్ విద్యార్ధులకు డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని వివరించారు. యువత గంజాయి, మద్యం జోలికి పోరాదన్నారు. సారా, గంజాయికి అలవాట్లు ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని పణీంద్రకుమార్ వివరించారు. గంజాయి, సారా, డ్రగ్స్ ఎక్కువైనా ఉన్నట్లు తెలిస్తే 14500 టోల్ ఫ్రీనంబరికి ఫోన్ చేసి తెలియజేయవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, పణీంద్రకుమార్, కానిస్టేబుల్ యం.వి.సత్యనారాయణ, బి.వి.రమణ, బి.దుర్గారావు, కె.కోటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కపట'ప్రేమ'..కల్లబొల్లి 'డ్రామా'..!

## గిరిజనులను మభ్యపెట్టేందుకే సిఎం సభ-జిసిసి మాజీ చైర్మన్ 'ఎంవిపి' ధ్వజం



కొయ్యూరు, డిసెంబర్19, ప్రభాతవార్త

నాలుగున్నరేళ్లుగా గిరిజనుల అభ్యున్నతిని, గిరి జనప్రాంత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోని సిఎం జగన్, ఎన్నికలు సమీపిస్తున్నవేళ గిరిజనులపై కల్ల బొల్లి డ్రామలతో కపటప్రేమ చూపిస్తున్నారని టిడిపి రాష్ట్రకార్యదర్శి, జిసిసిమాజీచైర్మన్ ఎంవిఎస్ప్రసాద్ ఎద్దేవాచేసారు. ఈనెల21న చింతపల్లిలో సిఎం ముఖ్యఅతిథిగా బహిరంగసభ నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ఎంవిఎస్ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ- వైసిపిప్రభుత్వం గిరిజనులకు ఏం ఒరగబెట్టిందో?చెప్పి సిఎంజగన్ చింతపల్లి రావాలన్నారు. జిఒనెం.3పై కనీసం రివ్యూపిటిషన్ వేయలేకపోయారని, 1/70చట్టానికి తూట్లుపడు తున్నా పట్టించుకోలేదన్నారు. వెబ్‌సైట్‌నుండి భగత, వాల్మీకి కులాల తొలగింపు అమానుషమన్నారు. గిరిజనజాబితాలో బోయవాల్మీకులను చేర్చుతోయత్నాన్ని అసెంబ్లీ తీర్మానం చేసి గిరిజనజాతికి తీరని అన్యాయంచేసారన్నారు. గిరిజన యూనివర్శిటీ ఏమైంది? గిరిజన పంటలకు గిట్టుబాటుధర ఎక్కడుంది?అని ప్రశ్నించారు. పంచాయతీనిధులను, సబ్‌ప్లాన్‌నిధులను పక్కదోవ పట్టించిన సిఎంజగన్, ఏజన్సీలో అభివృద్ధి జాడలేకుండా చేసారన్నారు. సిఎంబర్త్‌డేని ప్రజాసొమ్ముతో నిర్వహించడం, అధికారులతో బ్లాక్‌మెయిల్‌చేయించి ప్రజలను సభకు తరలించడం సబబుకాదన్నారు. వైసిపి ప్రభుత్వం గిరిజనసంపదను కొల్లగొట్టి కుట్రచేస్తోందని విమర్శించారు. నాలుగున్నరేళ్లలో డిఎస్సీ తీయలేదని, ఒక్క గిరిజనుడికి ఉద్యోగారాలేదని దుయ్యబట్టారు. ఏజన్సీ అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని, సంపదను సృష్టించి, పరిశ్రమలను రప్పించి, ఉద్యోగాలు కల్పించే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచులు పీఠాసింహాచలం, మాకాడబాలరాజు, టిడిపినేత కొట్టేభూపాల్రావు, టి.వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సభకు మండలం నుండి 25బస్సులు!



కొయ్యూరు, డిసెంబర్19, ప్రభాతవార్త

ఈనెల21న చింతపల్లిలో సిఎంజగన్ ముఖ్య అతిథిగా నిర్వహించనున్న బహిరంగసభకు మండలం నుండి జనాన్ని తరలించడానికి 25బస్సులను ఏర్పాటుచేసినట్లు ఎంపిపి బడుగురమేష్ తెలిపారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో ఆయన తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఒ లాలంసీతయ్యలతో కలిసి పంచాయతీకార్యదర్శులు, మహిళాపోలీసులు, ఎస్‌ఆర్‌జిఎస్, వెలుగుసిబ్బందితో ప్రత్యేకసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రమేష్ మాట్లాడుతూ-మండలంలోని 33పంచాయతీలకు చెందిన ప్రజలను ముఖ్యంగా డ్వాక్రామహిళలను సిఎంసభకు తరలించి, అటుపై తిరిగి స్వస్థలాలకు క్షేమంగా చేర్చేవిధంగా బాధ్యత అధికారులు తీసుకోవాలన్నారు. ఈ సభలో విద్యార్థులకు సిఎంజగన్ చేతులమీదుగా ట్యాబ్‌ల పంపిణీ జరుగుతుందని ఎంపిపి రమేష్ వివరించారు.

# ధన్‌ధన్ దరువ్స్..గురుకుల్' వనభోజనం' అదుర్స్..!

కొయ్యూరు, డిసెంబర్19, ప్రభాతవార్త



విద్యార్థుల నృత్యాలతో, సాంప్రదాయ వంటలరుచులతో నిర్వహించిన కొయ్యూరు గురుకులపాఠశాల వనభోజనాలు అతిథులచే 'అదుర్స్' అనిపించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాలలో వనభోజనాలు ఏర్పాటుచేసారు. ఈ వనభోజనాల్లో అతిథులు పెద్దఎత్తున పాల్గొని విందును ఆరగించారు. మండలంలోని పలుపాఠశాలలు, ప్రభుత్వకార్యాలయాలకు చెందిన అధికారులు, అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు ఈ వనభోజనాల సందడిలో పాలుపంచుకున్నారు. ఈ వనభోజనాలతో పాఠశాలలో పండగ వాతావరణం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అదనపు ఆకర్షణగా నిలిచాయి.

# రైతుభరోసా సిబ్బంది అలసత్వం తగదు!

## ధాన్యంకొనుగోలుకై రైతులకు సహకరించాలి-ఎఒ ఉమాదేవి



కొయ్యూరు, డిసెంబర్19, ప్రభాతవార్త

రైతులనుండి ధాన్యంకొనుగోలు ప్రక్రియలో రైతుభరోసాకేంద్రాల సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి హెచ్చరించారు. మండలంలోని చింతలపూడి రైతుభరోసా కేంద్రం ద్వారా ఇప్పటికి 234క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతుకల్లాల వద్దకే తమ సిబ్బంది వచ్చి, తనిఖీచేసుకుని ధాన్యంతేమ సరిచూసుకుని ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ సంభంధిత రైతుభరోసా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలని ఆమె తెలిపారు. సామాన్యరకం ధాన్యాన్ని క్వింటాలు రూ.2183లకు ప్రభుత్వం కొనుగోలుచేస్తున్నట్టు ఎఒ వివరించారు. స్థానిక గ్రామవాలంటీర్లు కూడా రైతులకు సాయపడాలని ఆమె కోరారు. రైతులంతా ఈ సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని మరింత సహాయం అవసరమైతే 1967 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని ఎఒ ఉమాదేవి వివరించారు.

# ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో

## సత్తాచాటిన ఆరిలోవ యువకుడు... అభినందించిన మేయర్ దంపతులు

ఆరిలోవ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



సౌత్ గోవాలో ఈ నెల 8 నుండి 10వ తేదీ వరకు జరిగిన ఐసిఎన్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ఆరిలోవ శ్రీకాంత్‌నగర్‌కు చెందిన కె. పవన్ క్లాసికల్ ఫిట్నెస్‌లో ప్రధమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్‌తో పాటు రెండు సిల్వర్ మెడల్స్ సాధించి సత్తాచాటి అందరి నోటా శభాష్ అనిపించుకున్నాడు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక 12వ వార్డు పెదగదిలి మేయర్ క్యాంపు కార్యాలయంలో పవన్‌ను మేయర్ గొలగాని హారివెంకటకుమారి శ్రీనివాస్ అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంతానికి చెందిన పవన్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ చాంపియన్షిప్ పోటీలలో విశాఖ కీర్తిని ప్రపంచ స్థాయిలో గుర్తుంపు తెచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో పతాకాలు సాధించి అందరికి ఆదర్శంగా నిలివాలని సూచించారు.

# భిక్షాటన చేస్తున్న సమగ్ర శిక్షణ ఉద్యోగులు



కశింకోట డిసెంబరు 19 ప్రభాతవార్త

కశింకోటలో విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు తమ హక్కులు సాధన కోరారు మూడవ రోజు పేన్డౌన్ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలో పనిచేస్తున సిఆర్ఎంటిలు,డేటా ఎంట్రీ ఆపరేటర్, అకౌంటెంట్, పీటిఐలు ఖాళీ పాత్రలతో బిక్షాపన చేశారు.సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత సకాలంలో జీతాలు వంటివి అమలు చేయాలని మొత్తం 15 డిమాండ్ల రేపటి నుంచి సమ్మె బాట పడుతున్నట్లు మండల అధ్యక్షులు డి.లక్ష్మణ,పి.సత్తిబాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఝాన్సీ, రామలక్ష్మి,సురేస్,సత్యారావు,సూర్యదాసు మొదలైన సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల వంటావార్పు



కశింకోట, డిసెంబరు 19 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో అంగన్వాడి కార్యకర్తలు 8వ రోజు వంటావార్పు కార్యక్రమంతో ప్రభుత్వం పై నిరసన తెలిపారు.అంగన్వాడీలకు తెలంగాణలో మాదిరిగా 26000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కశింకోట అనకాపల్లి,అనకాపల్లి రూరల్ మండలాలు చెందిన అంగన్వాడి కార్యకర్తలు కశింకోట టెంట్‌లో కూర్చోని నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు నాయకులు దాకారపు శ్రీనివాసరావు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డిడి.వరలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు యూనియన్ నాయకులు తనుజ శ్యామల పార్వతి నాగమణి పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి కంచర్ల చేయూత



ఆరిలోవ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఎన్నో ఏళ్ళుగా పేద ప్రజలకు కష్టం వచ్చిందంటే చాలు. వారికి అండగా ఉంటూ సహాయం అందించే ఆపద్బాంధవుడు కంచర్ల అచ్చుతరావు. ఆరిలోవ దుర్గాబజార్‌లో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శ్యామల అనే మహిళ మృతిచెందారు. మృతురాలు కుటుంబం దయనీయ స్థితిలో ఉందని తెలుసుకున్న ఉపకార్ ట్రస్ట్ సభ్యులు అచ్యుతరావుకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న అచ్యుతరావు అంత్యక్రియలకు కావాల్సిన మొత్తాన్ని ట్రస్ట్ సభ్యులు ద్వారా పంపించి అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చి మరో సారి మానవత్వాన్ని చాటుకున్నారు.

# యువగళం పాదయాత్ర ఎపికే ఒక వరం

విశాఖసిటీ డిసెంబర్ 19, ప్రభాతవార్త



యువగళం పాదయాత్ర ఎపీకే ఒక వరం అని తెలుగుమహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి అన్నారు. యువగళం పాదయాత్రకి సైకోలు ఎన్ని అడ్డంకులు సృష్టించిన లోకేష్‌బాబు యువగళం 3132 కిలోమీటర్లు 226 రోజులుగా సాగిన పాద యాత్రలో అవహేళనగా మాట్లాడిన మంత్రులు ఎమ్మెల్యేలకు వాళ్ల బాగోతాలే ఈ పాదయాత్రలో బయట పెట్టే విధంగా ప్రజలు అనేక సమస్యలను లోకేష్ ముందు విన్నవించుకోవడం జరిగిందని చెప్పారు. ఇది ఆంధ్రరాష్ట్రానికి ఒక బలంగా ఒక వరంగా ఈ యువ గళం పాదయాత్ర రాష్ట్రానికి అంకితం ఇచ్చిన లోకేష్ ప్రజలందరూ ధన్యవాదాలు తెలియ జేసుకుంటూ కేక్ కటింగ్ చేయడం జరిగిందని చెప్పారు. 2024కి విజయోత్సవానికి అద్దం పట్టే లాగ ఆంధ్రరాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున జనసేన టిడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి బుధవారం జరిగే సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. మచిలీపట్నం మహిళా అధ్యక్షురాలు తలసిలా స్వర్ణలత తిరుపతి అధ్యక్షురాలు చక్రాల ఉష, స్టేట అధికార ప్రతినిధి యార్లగడ్డ యార్లగడ్డ సుచిత్ర అమరావతి రైతు విభాగం అధికార ప్రతినిధి కంభంపాటి శిరీష విశాఖ తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి గణగళ్ళ సత్య, దక్షిణ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, మధులత పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన



ఆరిలోవ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు పరిధిలోగల ఆరిలోవ పార్వతీనగర్‌లో మంగళవారం సీసీ రోడ్లుకు, డ్రైనేజీల నిర్మాణానికి నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులోని ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడమే ప్రధమ కర్తవ్యమని, ప్రతి వార్డును ఒక మోడల్ వార్డుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. వార్డుల అభివృద్ధిలో భాగంగా పార్వతీనగర్‌లో సుమారు 20 లక్షల జీవీయంసీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ ఇంజనీరింగ్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో ఈనెల 21న ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళవారం ఏర్పాట్లు పరిశీలించారు -విశాఖపట్నం, ప్రభాతవార్త

# ప్రభుత్వం దిగివచ్చేవరకు పోరాడతాం

## అంగన్‌వాడీల భారీ ప్రదర్శన, మానవహారం

విశాఖసిటీ డిసెంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యలు పరిష్కారించేవరకు పోరాడతామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు వై.తులసి తెలియజేసారు. అంగన్‌వాడీ సమ్మె 8 రోజు సందర్భంగా జీవిఎంసీ నుండి లలితా జువ్యయలర్స్ ,ద్వారక బస్‌స్టాండ్, ఎల్ఐసి, అంబేద్కర్‌విగ్రహం, ఉమెన్స్ కాలేజీ, రామ్‌నగర్ కూడలి మీదుగా తిరిగి జీవిఎంసీ వరకు అంగన్‌వాడీ ఉద్యోగుల భారీ ప్రదర్శన చేసారు. అనంతరం జీవిఎంసీ గాంధీ విగ్రహం ఎదురుగా పెద్ద ఎత్తున మానవహారం నిర్వహజంచారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలకు కనీసవేతనం అమలు చేయాలని, సుప్రింకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ చెల్లించాలని, అవసరమైన యాప్‌లను రద్దుచేయాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, చనిపోయిన కటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మొండి పట్టుదల నవిడనాడాలని, బలవంతంగా సెంటర్ల తాళాలు బద్దలగొట్టడం ఆపాలని నినాదాలు చేసారు. ధర్నా శిబిరానికి తెలుగు దేశం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు వచ్చి తమ సంఘీభావాన్ని తెలియజేసారు. అంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్‌లు న్యాయమైనపనినీటి పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. బిహెచ్ఇఎల్ యూనియన్ నాయకుటు జేటి ప్రకాష్, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల రాష్ట్ర కార్యదర్శి కట్టా మల్లేశ్వరరావు,మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు శరత్, రెహ్మాన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్, సిఐటియు నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జి.అప్పలరాజు, ఎం.సుబ్బారావు, పి.వెంకటరావు, శివ, ఎఐటియుసి నాయకులు పడాలరమణ, శంకరరావు, సత్తిబాబు, తదితరులు సంఘీభావం తెలిపారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.మణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్యం, నిరకుంశత్వం, అప్రస్వామిక చర్యల వలన అంగన్‌వాడీల సమ్మె 8 రోజులుగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి పట్టుదలకు పోకుండా అంగన్‌వాడీ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కారించాలని కోరారు. డిమాండ్‌లు పరిష్కారం అయ్యేవరకు ఎలాంటి పోరాటాలు చేయడానికి అయిన అంగన్‌వాడీ ఉద్యోగులు సిద్దంగా వున్నారన్నారు. ఈ ధర్నాలో యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.మణి, అధ్యక్షులు వై.తులసి, వెంకటలక్ష్మి, నాగేశ్వరి, నూకరత్నం, కృప. నర్సయమ్మ,దేవి, కుమారి, ఇందిర, ఈశ్వరమ్మ లతోపాటు పెద్ద ఎత్తున అంగన్‌వాడీ టీచర్లు , ఆయాలు పాల్గొన్నారు.

# యువత నమ్ముకున్న విధంగా న్యాయం చేయాలి: ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్

జగదాంబ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



వైసిపి స్టూడెంట్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసుపల్లిసంతోష్ జన్మదిన వేడుకలు బీచ్‌రోడ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ వంశీకృష్ణశ్రీనివాస్ యాదవ్, వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలాగురువులు హాజరై పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా అభిమానులు, విద్యార్థులు, యువకులు, శ్రేయోభిలాషులతో కలిసి సంతోష్ 35 కేజిల కేక్‌కటింగ్‌చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి పుట్టినరోజులు మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. యువత, విద్యార్థులకు వారునమ్ముకున్న న్యాయంచేసేలా కృషిచేయాలన్నారు.రాష్ట్ర సిఎం జగన్మోహనరెడ్డి పార్టీ బలోపేతానికి కృషిచేసిన సంతోష్ లాంటి వారిని పార్టీ గుర్తిస్తారని తెలిపారు. సంతోష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న చెప్పిన విధంగా వైనాట్ 175 వైసిపి నియోజకవర్గాల్లో 175 సీట్లు కైవసం చేసుకుని మళ్ళీ వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలోకు వచ్చేలా కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొండబాబు, విశాఖజిల్లా స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు నమ్మి లక్ష్మీయాదవ్, ఉత్తరాంధ్ర జిల్లా స్టూడెంట్ విభాగం కో ఆర్డినేటర్ జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# 21న వేటగాడు ఆడియో సిడీ విడుదల

## టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆడియో ఆవిష్కరణ

## -వైఎస్ జగన్ ప్రజా వ్యతిరేక విధానాలను అద్ధం పట్టేలా సీడీ



విశాఖసిటీ డిసెంబర్ 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు చేతుల మీదుగా వేటగాడు ఆడియో సీడిని ఈ నెల 21 వ తేదీన ఆవిష్కరింపచేస్తామని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు. వేటగాడు ఆడియో పోస్టర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా మంగళవారం మధ్యాహ్నం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అరాచక పాలన నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను వివరించే క్రమంలో వేటగాడు ఆడియో సిడీని విడుదల చేస్తున్నామన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా మహిళలు, రైతులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విసిగి వేసారిపోయారన్నారు. మరోవైపు బంగారం లాంటి అమరావతి కాదని ప్రజలకు ఇష్టం లేకపోయినా మూడు రాజధానులు అంటూ ప్రాంతీయ ఉద్దేషాలను వైఎస్ జగన్‌రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. యువగళం తో నవ శకానికి నాంది... వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనను అంతం చేయాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం విజవంతమైందన్నారు. యువగళం పాదయాత్రతో ఆంధ్రప్రదేశ్ లో నవశకానికి నాంది పడిందన్నారు. బుధవారం విజయనగరం జిల్లా పోలిపలిలో నిర్వహించే యువగళం బహిరంగ సభకు ప్రజలు లక్షలు సంఖ్యలో తరలి రావాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.విరామ్ పిలుపునిచ్చారు.

# యువగళం బహిరంగ సభకు విజయవంతం చేయాలి

## లక్షలాదిగా ప్రజలు తరలిరావాలి -ప్రతి ఒక్కరూ మన ఇంటి పండుగలా భావించాలి

విశాఖసిటీ డిసెంబర్ 19, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా పోలిపల్లిలో నిర్వహించే యువగళం బహిరంగసభకు ప్రజలు లక్షల సంఖ్యలో తరలిరావాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ పిలుపునిచ్చారు. మంగళవారం భీమిలీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. భీమిలి నిమోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కోరాడ రాజబాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్‌కార్యదర్శి మీడియా కోఆర్డినేటర్ చిట్టాబత్తుల చిట్టిబాబు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ యువగళం బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా హాజరు కానున్నారని చెప్పారు. దీని పాటుగా 21న వేటగాడు ఆడియో విడుదల చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మొల్లి లక్ష్మణరావు, కొప్పల్లి నాగేశ్వరావు, కల్లూరి నాయుడమ్మ, వింజపునాయుడు పాల్గొన్నారు.

# ఎంపీపీ గొర్లి సూరిబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఎంపీపీ గొర్లి సూరిబాబు జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామమైన గోపాలపురంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సూరిబాబు ప్రభుత్వ రాజకీయ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజల కష్టం సుఖాలను తెలుసుకుంటున్నారని అన్నారు. ప్రజల మన్ననలు పొందిన సూరిబాబు రాజకీయంగా మరింత ఎదగాలని అందరి తరపున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

తాడేపల్లి కార్యాలయంలో ఉమ్మడి ఉత్తరాంధ్ర జేసీఎస్ రాష్ట్ర కన్వీనర్ హార్షవర్ధన్ రెడ్డి అధ్యక్షన ఉమ్మడి ఉతరాంధ్ర జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ల సమావేశం జరిగింది. ఈసమావేశంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జేసీఎస్ విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్ పూర్ణ పాల్గొన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త



## దళిత జాతి మనుగడకు ముప్పుకానున్న వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలి



### దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

పాయకరావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దళిత జాతి మనుగడకు ప్రశ్నార్థకం కానున్న జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో వైసిపి ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు,సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గత చంద్రబాబు సర్కార్ దళిత జాతిని అణిచివేయడంతో వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డికి గత ఎన్నికల్లో దళిత జాతి వైస్సార్సీపీకి ఓటు వేసి మద్దత్తు ఇవ్వడంతోనే జగన్ సీఎం అయిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన చేశారు.ఆ తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగం బద్ధమైన 18 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసిందన్నారు. దళితులను హత్యలు చేసిన నేర చరిత్ర కలిగిన వారికి పదవులు ఇచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి దళిత జాతికి తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. దళితులపై దాడులు జరుగుతున్నా అధికార ప్రభుత్వ పాలకులు ఉద్దేశ్య పూర్వకంగానే దళితులను పట్టించు కోకుండా కళ్ళుప్పగించి చూస్తుండటం పట్ల కృష్ణ స్వరూప్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ సారథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి, ఆర్ఎస్ఎస్ విశ్వ హిందూ పరిషత్ తదితర సంస్థల ఆదేశాలతో దళిత జాతిని అణిచివేస్తున్నట్లు ఆరోపించారు. దళిత క్రిస్టియన్లను సైతం మోసం చేసారన్నారు. ఎస్సి, ఎస్టీ బీసీ తదితర ఆర్థిక కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా ఆయా సామాజిక వర్గాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. కుల నిర్మూలనకు విరుద్ధంగా డా.బి.ఆర్అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఎస్సి కులాల పేరుతో మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్ల ఏర్పాటు ద్వారా కుల విచ్చిన్నానికి సీఎం జగన్ పాల్పడ్డారని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు కృష్ణ స్వరూప్ తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు.గత చంద్రబాబు సర్కార్ హయాం లో తీసికొచ్చిన ఎస్సి వర్గీకరణను జగన్ మోహన్ రెడ్డి సర్కార్ కొనసాగిస్తూ రాజ్యాంగం విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణను సమర్థించఎంతో పాటు అసెంబ్లీలో వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వానికి పంపించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.కుల వివక్షతతో జాతికి ద్రోహం చేసే ప్రభుత్వాలను దళిత జాతి క్షమించదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. దళితులకు అన్యాయం చేసే ద్వంద్వ విధానాలు కలిగిన ప్రభుత్వాలను వచ్చే ఎన్నికల్లో గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి జగన్ సేవలు చాలా అవసరం

### జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా



పాయకరావుపేట,డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సీఎం జగన్ సేవలు చాలా అవసరమని జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా అన్నారు. ఏపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో బాగంగా మండల కేంద్రం పాయకరావుపేట పట్టణంలోని నాలుగవ సచివాలయంలో మండల వైసీపీ నాయకులు, ఉప సర్పంచ్ జగతా శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జడ్పిటిసి లంక సూరిబాబు సహా వైసిపి నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించిన ఆ తర్వాత ఆ సచివాలయం పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి ఫ్లెక్సీని ఆవిష్కరించారు. జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా మాట్లాడుతూ భావితరాలకు స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిందేనని నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పిటిసి లంక సూరిబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన నవరత్నాల పథకాన్ని తూ.చ తప్పకుండా అమలు జరిపిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకం కూడా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నాంది పలికిందని జడ్పిటిసి సూరిబాబు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్లు, ఎంపీటీసిలు వైఎస్ఆర్సీపి నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు ఈవోపిఆర్డి చంద్రశేఖర రావు, పంచాయతీ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, గ్రామ వార్డ్ కమిటీ కన్వీనర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నేత సరగడం పత్నిరావు ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజున ప్రజాహిత కార్యక్రమాలు



గాజువాక, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వైకాపా నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు ఆధ్వర్యంలో ఈ నెల 21వ తారీకు గురువారం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో పలు ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ ఏడాది కూడా పారిశ్రామిక ప్రాంతంలో పలు పాఠశాలలో, అంగన్వాడి, విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు రొట్టెలు, పండ్లను పంచి పెట్టి సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఇదే స్ఫూర్తితో ఈ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను కలుపుకొని నాయకులందరూ ఇదే తరహాలో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగానే గురువారం ఉదయం 10 గంటల సమయంలో 60 వార్డు పరిధి అశోక్ నగర్ ఇందిరా కాలనీ గౌరీ పరమేశ్వరుల ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేకులు కట్ చేసి స్థానిక ప్రజలకు పంచిపెట్టి అనంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## 20న జరగబోవు తెదేపా ఎన్నికల శంకరావసభను విజయవంతం చేయండి




### మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు

గాజువాక డిసెంబర్ 19,ప్రభాతవార్త

ఈ నెల 20న విజయనగరం జిల్లా భోగాపురం పోలిపల్లి గ్రామం వద్ద జరుగునున్న తెదేపా ఎన్నికల శంకరావసభలో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులను తరలించాలని పార్లమెంట్ పార్టీ పరిశీలికులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు నిచ్చారు. మంగళవారం గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంనకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా యువగళం ముగింపు యాత్రను విజయవంతం చేసిన పల్లా శ్రీనివాసరావును,వారి నాయకత్వంలో పనిచేసిన గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులను అభినందించారు. జరగబోయే ఎన్నికల శంఖారావసభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పాల్గొంటున్నారని,5 లక్షల మంది ప్రజలు ఈ సభలో పాల్గొంటారని అన్నారు. ఎన్నికల శంఖారావసభను చూసి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గుండెలు పగిలిపోవడం ఖాయం అని అన్నారు. గాజువాక నియోజవర్గ పరిశీలికులు వలవల బాబ్జి మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం నుంచి 10వేల మంది కార్యకర్తలు తరలించాలని కోరారు. విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల శంఖారావసభను గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రతిష్టాత్మంగా తీసుకోవాలని అన్నారు. కార్యకర్తలకు కావాల్సిన సహాయ సహకారాలు తాను అందిస్తానని, ఆదేశాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు,67 వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, వార్డ్ ఇంచార్జ్ పులి వెంకటరమణారెడ్డి, ఎండి రఫీ,నల్లూరి సూర్యనారాయణ, చట్టి గోపి, కర్రీ దసేంద్ర, పప్పు శంకర్రావు, టిడిపి నాయకులు సింగూర్ అనంతు, గోమాడ వాసు, అడుసుమిల్లి దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

## పిసిపిఎన్డిటి మీద అవగాహన



పీఎం పాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయ సమావేశ మందిరంనందు గౌరవ డిస్ట్రిక్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట శేషమ్మ వారి అధ్యక్షతన డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి సమక్షంలో జిల్లాలో గల గవర్నమెంట్ ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రుల గైనకాలజిస్టు, రేడియోలజిస్టు మరియు ప్రైవేటు అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రముల యాజమాన్యాలకు పిసిపిఎన్డిటి మీద అవగాహన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ పిసిపిఎన్డిటి చట్టం 1994లో ఏర్పడిందని 1996, 2003లో రూల్స్ అమెండ్మెంట్స్ వచ్చాయని తెలియచేసారు. ఫారం-ఎఫ్ ఆన్లైన్ లో మాత్రమే చేయవలెనని మరియు టిఫ్ఫా స్కాన్స్ ఆరోగ్య శ్రీ గుర్తింపు ఉన్న హాస్పిటల్స్లో మాత్రమే ఫ్రీగా చేయవలెనని, వారికి గవర్నమెంట్ వారు చెల్లిస్తారని తెలిపారు. ప్రతి అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రం వారు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గర్భిణులకు 5% ఉచిత స్కాన్స్ తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. డిఎల్ఎంఎఎ మీటింగ్ ప్రతీ 2 నెలలకు జరుగుతుందని ఈ కమిటీ చైర్మన్గా జిల్లా కలెక్టర్, సెక్రటరీగా డిఎంహెచ్ఓ, కమిటీ సభ్యులుగా జిల్లా జడ్జ్ వారు, కమీషనర్ ఆఫ్ పోలీస్ వారు ఎన్జీఓ ఉంటారని, డివిజన్లో ఆర్డీఓ వారు, డిప్యూటీ డిఎంహెచ్ఓ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్జీఓ ఉంటారని తెలిపారు. ఎం.వి.శేషమ్మ, సీనియర్-సివిల్-జడ్జ్ మాట్లాడుతూ పిసిపిఎన్డిటి చట్టాలు, సెక్షన్స్ అమలు పరిచే విధానం వాటినుండి ఉత్పన్నమయ్యే వ్యతిరేకతలు గురించి విపులంగా తెలిపారు. పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం లింగ నిర్ధారణ చేసినట్లయితే చట్ట రీత్యా నేరమని అట్లు చేసినచో బెయిల్ లేని చట్టం అని దీనివలన మగ, ఆడ నిష్పత్తి గణనీయంగా తేడా ఉంటుందని కనుక ప్రతీ గైనకాలజిస్ట్, డాక్టర్, నర్సింగ్ సిబ్బంది కానీ ఈ చట్టం గురించి విపులంగా తెలుసుకుని ఉండవలెనని, ఈ లింగ నిర్ధారణ చట్టం అడ, మగ అని నిర్ధారించకూడదని అట్లు చేసినచో మొదటిసారి తప్పుకు 3 సంవత్సరముల జైలు రూ.10వేల వరకు జరిమానా, రెండవసారి తప్పుకు 5సం.ల జైలు రూ.50వేల వరకు జరిమానా అని, నిరూపణ ఐతే డాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ రద్దు చేస్తారని తెలిపారు. డి.కాంతారావు, దిశ పోలీస్ స్టేషన్, జి.శ్రీలత, ఏసిడిపిఓ, ఐసిడిఎస్ డిపార్టుమెంటు, బి.నాగేశ్వర రావు డెమో, సిబ్బంది పాల్గొన్నారు

## లోకేష్కు టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ



పీఎం పాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్బాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 3119 కిలోమీటర్ల మైలురాయినీ పూర్తి చేసుకుని విశాఖ జిల్లా, గాజువాక నియోజకవర్గం, స్టీల్ప్లాంట్ జిడబ్ల్యుసి-1 సెక్టర్-5లో నారా లోకేష్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, హేమలత దంపతులు, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్, మధురవాడ సీనియర్ నాయకులు నాగోతి అప్పలరాజు, నాగోతి రాము, శంకర్, నాగోతి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్లోని చింతపల్లెలో వికసించిన కుంకుమ పువ్వులు



పాడేరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త

'రెడ్ గోల్డ్' అని పిలవబడే, ఈ కుంకుమపువ్వు ప్రస్తుతం మన దేశంలో జమ్మూ, కాశ్మీర్లోని శ్రీనగర్తో పాటు, కిష్వార్ జిల్లాల్లోని పాంపోర్ ప్రాంతంలోని హిమాలయ పర్వత శ్రేణులలో మాత్రమే పండిస్తున్నారు. దీని ధర అక్షరాలా కేజీ 2లక్షల రూపాయలు. ఇది ఒక రకమైన ఖరీదైన సుగంధ ద్రవ్యము. ఇరిడాసే కుటుంబానికి చెందిన ఈ కుంకుమ పువ్వును ప్రధానంగా శీతల ప్రదేశాల్లో పండిస్తారు.

### ఆంధ్రప్రదేశ్లోని చింతపల్లెలో వికసించిన కుంకుమ పువ్వులు

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలాగా చెప్పుకునే కుంకుమ పువ్వులు విశాఖ మన్యంలో వికసించి గిరిజన ఏజెన్సీకి ఉజ్వల భవిష్యత్ను ప్రసాదించాయి. విశాఖ నుండి 100 కిలోమీటర్ల దూరంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో కుంకుమ పెంపకానికి చేసిన ప్రయోజనాలు ఫలించి అవి వికసించాయి. చింతపల్లిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలోని శాస్త్రవేత్తలు ఈ కుంకుమ పంటను పండించడంలో విజయం సాధించారు. ప్రస్తుతం ఈ అత్యంత ఖరీదైన పువ్వులు వికసించి, లోయకు మరింత వన్నె తెస్తున్నాయి.

### రెడ్ గోల్డ్గా పిలవబడే ఈ పువ్వు ధర కేజీ 2 లక్షల రూపాయలు

'రెడ్ గోల్డ్' అని పిలవబడే, ఈ కుంకుమపువ్వు ప్రస్తుతం మన దేశంలో జమ్మూకాశ్మీర్లోని శ్రీనగర్తో పాటు, కిష్వార్ జిల్లాల్లోని పాంపోర్ ప్రాంతంలోని హిమాలయ పర్వత శ్రేణులలో మాత్రమే పండిస్తున్నారు. దీని ధర అక్షరాలా కేజీ 2 లక్షల రూపాయలు. ఇది ఒక రకమైన ఖరీదైన సుగంధ ద్రవ్యము. ఇరిడాసే కుటుంబానికి చెందిన ఈ కుంకుమ పువ్వును ప్రధానంగా శీతల ప్రదేశాల్లో పండిస్తారు. చింతపల్లితో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఈ పంటకు అనుకూలమైన వాతావరణం ఉన్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. కుంకుమపువ్వులో ఉపయోగపడే ప్రధాన భాగం ఎర్ర కేసరాలు. ఒక కిలో ఎర్ర కేసరాలు తయారు చేయాలంటే కనీసం రెండు లక్షల పూలు అవసరమవుతాయి. అందుకే కుంకుమ పువ్వు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యముగా పేరు గడించింది. ఈ ఎర్ర కేసరాలు రుచికి కొద్దిగా చేదుగా, తియ్యగా వుంటాయి. కుంకుమ పువ్వు గర్భిణులు ఆహారంలో తీసుకుంటే పుట్టే బిడ్డ తెల్లగానో, ఎర్రగానో పుడతుందని ప్రగాఢ నమ్మకం కూడా ఉంది.

### కుంకుమ పువ్వు డిమాండ్ 100 టన్నులు కాగా.. ఉత్పత్తి 4.46 టన్నులే

మన దేశంలో కుంకుమపువ్వుకు విపరీతమైన డిమాండ్ ఉంది. భారత దేశంలో 100 టన్నులు డిమాండ్ ఉంటే ఉత్పత్తి మాత్రం 4.46 టన్నులు మాత్రమే. ఇది కూడా జమ్మూ, కాశ్మీర్లలో 2,825 హెక్టార్ల విస్తీర్ణంలో మాత్రమే సాగు అవుతున్న పంట. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే కుంకుమపువ్వు వార్షిక ఉత్పత్తి సంవత్సరానికి 300 టన్నులు మాత్రమే. మన దేశంలోనే దీని వినియోగం ఎక్కువ ఉంటుంది. ఈ ఖరీదైన కుంకుమపువ్వు సాగు ఉత్పత్తిలో ఇరాన్ ది ఫస్ట్ ప్లేస్ కాగా.. రెండో స్థానంలో స్పెయిన్.. మన భారతదేశం మూడో స్థానంలో ఉన్నాయి.

### షేడెడ్ నెట్లు, గ్లాస్ హౌస్లలో పెంపకం

చింతపల్లి పరిశోధనా స్టేషన్లో అసిస్టెంట్ డైరెక్టర్, సీనియర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ సముద్ర మట్టానికి 1,500 నుండి 2,800 మీటర్ల ఎత్తులో ఉన్న సమశీతోష్ణ పొడి వాతావరణంలో కుంకుమపువ్వు బాగా వృద్ధి చెందుతుందని వివరించారు. పూలు పూయడానికి 17 డిగ్రీల ఉష్ణోగ్రత అవసరం ఉంటుందని తెలిపారు. చింతపల్లెలోని ఆర్ఎఆర్ఎస్ను సందర్శించి, కుంకుమ సాగుకు ప్రస్తుత పరిస్థితులను అధ్యయనం చేసిన మదనపల్లె శ్రీనిధి పర్పుల్ స్ప్రింగ్స్కు చెందిన ప్రముఖ కుంకుమ రైతు నుండి సలహాలు కోరినట్లు ఆయన తెలిపారు. వివిధ వాతావరణ పరిస్థితుల్లో షేడెడ్ నెట్లు, గ్లాస్ హౌస్లు (కుండలు), బహిరంగ పొలాల్లో వీటిని పెంచుతారని వివరించారు. షెడ్యూల్ ప్రకారం, ఆగస్టు, అక్టోబర్ మధ్య మొత్తం 6,500 కుంకుమ విత్తనాలను నాటితే గ్లాస్ హౌస్ల విషయంలో అధిక శాతం అంకురోత్పత్తి కనిపించిందన్నారు. తరువాత షేడ్ నెట్, కొంత ఆలస్యంగా బహిరంగ పొలాల్లో పేలవమైన అంకురోత్పత్తి కనిపించిందని, కాబట్టి గ్లాస్ హౌజ్ లోనే ఇది అతి వేగంగా ఉత్పత్తి సాధిస్తుందని తెలిపారు. ఆగస్టులో షేడ్నెట్లో వేసిన విత్తనాలు మొలకెత్తాయని తెలిపారు. సెప్టెంబరులో నాటిన విత్తనాలు వికసించటానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. షేడ్ నెట్ విషయానికొస్తే, మొదటి పువ్వు పూయడానికి 87 రోజులు పట్టిందని వివరించారు సురేష్ కుమార్. సెప్టెంబరులో విత్తిన పంటకు మొదటి పువ్వు పూయడానికి 56 రోజులు పట్టడం విశేషం.

## కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు

ప్రభాతవార , విశాఖపట్నం



చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాలంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....

ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత ్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...

ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి- అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్లల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...

అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్లు దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్గా రూపొందించడానికి ఏపీ పర్యాటక మ ంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరుకు నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్గా అభివృద్ధి చేస్తోంది.

## నగరంలో చెరువులను అభివృద్ధి పరచి సుందరంగా తీర్చిదిద్దండి

### -జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అమృత 2.0పథకం కింద చేపట్టిన చెరువుల అభివృద్ధి పను లను త్వరితగతిన పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్ద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అన్నారు. మంగళవారం ఆయన జోన్ 6 లంకెలపాలెం నేషనల్ హైవేకి అనుకొని ఉన్న చెరువు అభివృద్ధి పనులను పర్యవేక్షక ఇంజనీర్ కె వి ఎన్ రవి, జోనల కమిష నర్ సింహాచలంతో కలిసి పరిశీలించారు. ముందుగా కమిషనర్ మాట్లాడుతూ లంకెలపాలెం వద్ద నేషనల్ హైవేకి అనుకొని ఉన్న చెరువు అభివృద్ధి పరిచి సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ చెరువుల అభివృద్ధి అర్బన్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రారంబించబడినవి అన్నారు. లంకపాలెం చెరువు చుట్టూ రక్షణ గోడ, వాకింగ్ ట్రాక్, ఓపెన జిమ్ ఎక్విప్మెంట్ చిల్డన్ ప్లే ఏరియా ఎదురుగా ఉన్న కొండ ప్రదేశం నుంచి వచ్చే వర్షపునీరు ఈ చెరువులోకి వచ్చేటట్లు ఏర్పాట్లు చేయాలని ప్రజల ఆహ్లాద వాతావరణానికి కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్ద డిసెంబర్ నెలాఖరు నాటికి ప్రజలకు అందుబాటలోకి తీసుకు రావాలని పర్యవేక్షక ఇంజనీర్ రవిని, జోనల్ కమిషనర్ సింహాచలం ను కమిషనర్ ఆదేశించార. ఈ చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన పలు గుత్తేదారులతో సంప్రదించి త్వరితగతిన పనులను పూర్తిచేసే లా చర్యలు చేప్టాలని కమిషనర్ ఎస్ ఐ రవిని ఆదేశించారు. అనంతరం లంకెలపాలెం చెరువు నేషనల్ హైవేనకు ఆనుకొని ఉన్నందున ప్రజల ఆహ్లాదానికి వ్యాయామలకు అందుబాటులో ఉంటుందని ఈ చెరువును త్వరితగతిన అభివృద్ధి చేసే అందంగా తీర్చిదిద్దాలని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస రావు, కమిషనర్ ను కోరగా తప్పకుండా అతి త్వరలో వీటిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కమిషనర్ కార్పొరేటర్కు తెలిపారు ఈకార్యక్రమంలో 78వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ఏసిపి రామలింగేశ్వరరెడ్డి ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్ కుమార్ టిపిఓ రేవతి పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాదారుల సమావేశం

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు వాటి అభివృద్ధికి అవసరమైన రుణ సదుపాయాలను కల్పిస్తూ ఖాతా దారుల పురోగాభివృద్ధికి కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు ఎంతగానో సహాయ సహ కారాలు అందిస్తుందని బ్యాంకు చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు సూచించారు. దీంతో పాటు ఖాతా దారుల డిపాజిట్లకు రక్షణ కల్పిస్తూ అత్యధిక వడ్డీలను చెల్లిస్తూ వారికి మెరుగైన సేవలందించేందుకు కనక మహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు ఎల్లప్పుడూ ముందుంటుం దని చైర్మన్ పేర్కొన్నారు. బ్యాంకు రజతోత్స వాల సందర్భంగా చోడవరం బ్యాంకు శాఖ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఖాతాదారుల సమా వేశంలో మాట్లాడుతూ బ్యాంకు స్థాపించి 24ఏళ్లు పూర్తి చేసుకుని 25వ ఏట అడుగిడిన తరుణంలో ఇప్పటికి వివిధ జిల్లాలో 28శాఖలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. బ్యాంకు ప్రారంభమైన అతి తక్కువ కాలంలోనే అర్బన్కోఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో జాతీయ స్థాయి అవార్డులను కూడా పొందా మన్నారు. ప్రస్తుతం 17300మంది సభ్యులతో రూ. 31కోట్లు వాటా ధనము పొంది రూ.1330కోట్ల వ్యాపారంతో అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలోనే ముందంజలో ఉందన్నారు. బ్యాంకు వైస్ చైర్మన్ జి రామకృష్ణ మాట్లాడుతూ చొడవరంలో తమ బ్యాంకు ఏర్పాటైన నాటి నుంచి ఖాతాదారులకు మరిన్ని వినూత్న సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం పలువురు ఖాతాదారుల మాట్లాడుతూ బ్యాంకు ప్రస్తుతం అందిస్తన్న సేవలు తమనకు ఆశాజనకంగానే ఉన్నాయని చిరు దుకాణందారులకు రుణ సౌఖర్యాన్ని కల్పించాలని కోరారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖ ఖాతాదారులకు బ్యాంకు చైర్మన్ సాలువాతో సత్కరించి మెమోంటోలను అందజేశారు. బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణధికారి కె శ్యామ్ కిషోర్, డిప్యూటీ మేనేజర్ ప్రకాష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వ్రతాలు

జగదాంబ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా నగరంలోని వన్టౌన్ వాసవీభవన్లో ఈనెల 23వ తేదీనాడు సామూహిక సత్యనారాయణ స్వామివ్రత ములు నిర్వహించనున్నట్టు సంఘం అద్యక్షులు నల్లూరి నూకరాజు, కార్యదర్శి పూసర్ల సురేష్కుమార్ తెలిపారు.నగరంలో ఏ ప్రాంతంలో నివసిస్తున్న ఆర్యవైశ్యులైనా సామూహిక వ్రతాలతో పాల్గొనవచ్చ న్నారు. యావత్ పూజా సామాగ్రిని సంఘం వారే ఉచితంగా ఇస్తారని,భక్తులందరికి షడ్రసోపేతమైన భోజనం ఏర్పాటు చేస్తున్నట్టు కార్యక్రమం చైర్మన్లు పూసర్ల సుధీర్కట్టమూరి సూర్యనారాయణలు తెలిపారు.

## ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు పర్యాటన

విశాఖసిటీ డిసెంబర్ 19, ప్రభాతవార్త

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2024 కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ సెక్రటరీ జె.శ్యామల రావు ఓటరు జాబితా పర్యవేక్షకులు రెండవ విడత పర్యనలో భాగంగా పర్యటించనున్నారు. 20వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీకాకుళం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు, 21వ తేదీ ఉదయం విజయనగరం, సాయంకాలం పార్వతీపురం, పర్యటించనున్నారు. 22వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా పార్వతీపురం, 22 వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ను సందర్శంచనున్నారు. ఆయన కలవదలచినప్పుడు సమయాలలో ఆయా జిల్లాల హెడ్ క్వార్టర్స్ నందు అందుబాటులో ఉండగలరని తెలియజేశారు.

## కోరుకొండ సైనిక్ స్కూల్ను సందర్శించిన ఈఎన్సీ చీఫ్



విశాఖసిటీ డిసెంబర్ 19, ప్రభాతవార్త

కోరుకొండ సైనిక్ స్కూల్ శిక్షణ కార్యకలాపాలు ,మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఈఎన్సీ చీఫ్ మంగళ వారం సమీక్షించారు. ఎఫ్ఓసి ఇన్ ఈఎన్సీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వైస్అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ తన తొలి పర్యటనలో సైనిక్ స్కూల్ కోరుకొండను సందర్శించారు. అతనికి క్యాడెట్లు సెరిమోనియల్ గార్డ్ ఆఫ్ హానర్ను బహుకరిం చారు. పర్యటన సందర్భంగా పాఠశాల యొక్క 135వ స్థానిక బోర్డ్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సమావేశానికి అధ్యక్షత వహిం చారు. 18 డిసెం బర్ 23 వివిధ శిక్షణా కార్యక లాపాలు, మౌలిక సదుపాయాల ప్రా జెక్టుల పురోగతిని సమీక్షించింది, అ తను ఈక్వె స్ట్రియన్ లైన్లు, స్విమ్మింగ్పూల్, మోటివేషన్హాల్, సైకోరియన్ మ్యూజియం, బాలికల హాస్టల్తో సహా పాఠశాలలోని సౌకర్యాలను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, క్యా డెట్లతో సంభాషించారు.

రిక.నెం.1741/ఎ/తేది.16.12.2023 — తహశీల్దార్ వారి కార్యాలయం గోపాలపట్నం

**పత్రికా ప్రకటన**

గోపాలపట్నం మండలం, మాధవధార గ్రామ కాపురస్తులు శ్రీమతి రాపర్ల సుధేష్ణ భర్త శ్రీనివాస రావు (లేటు), ఇంటి నెం. 39-9-10/4, మాధవధార గ్రామం, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం నందు ఈ క్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు "నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామం పేరు | సర్వే నెం. | విస్తీర్ణము |
|---|---|---|
| ఇంటి నెం. 39-9-10/4 మాధవధార గ్రామం, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం. | 40/7A1/B2 Part | 356 చ.గజాలు |

పైన తెలిసిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 15 దినములలోగా శ్రీ జాయింటు కలెక్టరు మరియు కాంపిటేంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టరు కార్యాలయము, విశాఖపట్నం వారికి మరియు శ్రీ తహశీల్దార్, గోపాలపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**తహశీల్దార్**

గోపాలపట్నం మండలం, విశాఖపట్నం

టు,

శ్రీమతి రాపర్ల సుధేష్ణ భర్త శ్రీనివాస రావు (లేటు), ఇంటినెం. 39-9-10/4, మాధవధార గ్రామం, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం.

## అంగన్వాడి ఉద్యోగులకు యూటీఎఫ్ మద్దతు



ముంచంగిపుట్టు, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ముంచంగిపుట్ మండల కేంద్రంలో ఐసిడియస్ కార్యాలయం ఎదుట 8 రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడీ ఉద్యోగులకు మద్దతుగా ఈరోజు యుటిఎఫ్ ముంచంగిపుట్టుశాఖ తరఫున సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మొత్స్య ధర్మారావు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, వారి ఉద్యోగ భద్రతకు సంబంధించినటువంటి అంశాల ఆర్థికపరమైన అంశాల మీద వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు సమరెడ్డి రాజు మాట్లాడుతూ మినిమం టైం స్కేల్ అమలు చేస్తామని తెలంగాణ కంటే మెరుగైనటువంటి జీతభత్యాలు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఆ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ నాయకులు సీసా గోపి, సూర్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వం 8 రోజులుగా నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఏదైతే ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఉన్నాయో వాటిని నెరవేర్చమని చెప్పడం చాలా బాధాకరం మంత్రుల సమావేశంలో అంగన్వాడీ నాయకులతో చర్చించినటువంటి చర్చల్లో ప్రధానమైన ఆర్థిక అంశాల గురించి ప్రస్తావించకపోవడం శోచనీయం, ఉద్యోగ భద్రత లేకపోవడం శోచనీయం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె మరింత ఉధృతం చేస్తామని దానికి యుటిఎఫ్ గా సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీలు తెలంగాణ కంటే మెరుగైనటువంటి వేతనాలు చెల్లిస్తామని అన్నారు వాటిని వెంటనే నెరవేర్చాలని కోరడమైనది, సిఐటియు నాయకులు శంకర్ రావు, భీమ రాజు, సమగ్ర శిక్ష నాయకులు అనిల్ కుమార్, ఈశ్వర్, సురేష్, కామేష్, అంగన్వాడీ ఉద్యోగుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావేరి ట్రావెల్స్ బస్సు సీజ్...!



నక్కపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ప్రయాణానికి అనుకూలంగా లేని బస్సును ప్రయాణానికి ఉపయోగించిన సంఘటనపై ప్రయాణికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నక్కపల్లి పోలీసులు ఆ బస్సును సీజ్ చేసి ఆర్టీవో అధికారులకు సోమవారం అప్పజెప్పారు. విశాఖ నుండి హైదరాబాద్ వెళుతున్న కావేరీ ట్రావెల్స్ బస్సు ప్రయాణానికి అనుకూలంగా లేదని బస్సులో ప్రయాణం చేస్తున్న సుమారు 40 ప్రయాణికులు నక్కపల్లి పోలీస్ స్టేషన్ వద్ద బస్సు ఆదివారం రాత్రి అర్ధాంతరంగా నిలిపివేసి ఆందోళన చేపట్టి ఆవేదన వ్యక్తం చేసిన విషయం పాఠకులకు తెలిసిందే.! పోలీసులకు కావేరి ట్రావెల్స్ వాళ్ళతో మాట్లాడితే సక్రమమైన సమాధానం ఇవ్వనట్లుగా ప్రయాణికులు ఎస్సై విభీషణరావు ముందు వాపోయారు. దీనిపై విభీషణరావు ట్రావెల్స్ నిర్వాహకులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. వారి నుంచి సక్రమమైన సమాధానం రాకపోవడంతో నిర్లక్ష్య ప్రయాణీకుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే! ప్రయాణికుల ఫిర్యాదు మేరకు ప్రయాణానికి అనుకూలంగా లేకపోవడంతో బస్సు స్వాధీనం చేసుకుని సోమవారం పలు చర్యలు నిమిత్తం ఆర్టీవో అధికారులకు అప్పగించినట్లు ఎసై తెలిపారు.

## వాలంటీరుకు చుక్కలు చూపిస్తున్న హౌసింగ్ సిబ్బంది



ఎస్.రాయవరం, డిసెంబరు 18, ప్రభాతవార్త

ఆమె ప్రభుత్వపరంగా నియమించబడిన వాలంటీర్, మత్స్యకార మహిళ. ఆమెకు అన్ని అర్హతలు ఉన్నాయని గృహ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వలేదన్న సామెత చందాన ప్రభుత్వం ఇళ్ళు కట్టుకోమని అనుమతి ఇచ్చిన గృహ నిర్మాణశాఖ అధికారులు మిత్రం బిల్లులు ఇవ్వకుండా మోకాలడ్డుతున్న ఘటన మత్స్యకార గ్రామమైన కొత్తరేవుపోలవరంలో జరిగింది. బాధితురాలు దోడి బిల్లి రత్నం అందించిన వివరాల ప్రకారం కొత్తరేవుపోలవరం గ్రామంలో తాను వాలంటీర్ గా పనిచేస్తున్నట్లు ఆమె విలేకరులకు తెలిపారు. ప్రభుత్వం తన పేరున ఇంటి నిర్మాణానికి అనుమతి మంజూరు చేసిందని,గృహ నిర్మాణశాఖ అసిస్టెంట్ ఇంజనీరు ప్రసాద్ మరియు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రవళ్లికలు ఉద్దేశ్యపూర్వకంగానే తనను బిల్లు వెళ్లకుండా ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. ఇదే విషయమై పలుమార్లు అధికారులకు సమాచారమిచ్చినా స్పందన లేదన్నారు. గ్రామంలో ఇంటి నిర్మాణానికి బిల్లులు పెట్టాలంటే ఒక్కొక్కరి వద్ద నుండి ఇరవైవేల రూపాయలు వసూలు చేశారని గ్రామస్తులు తెలిపారన్నారు. లంచం ఇవ్వని ప్రతి ఒక్కరికీ బిల్లులు అడ్డుకున్నట్లు ఆమె తెలిపారు. ఇదే కాకుండా గ్రామ ప్రభుత్వంలో నిర్మించుకున్న ఇళ్ళకు కూడా బిల్లులు చేసిన ఘటన వీరికే దక్కుతుందన్నారు.ఇదే విషయమై స్పందనలో కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె కోరుతున్నారు.

## ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు పక్కాగా ఉండాలి : రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఎం.కే. మీనా

అనకాపల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లాలోని కలెక్టర్లు ఎస్పీలను ఆదేశించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ముందస్తు ఏర్పాట్ల గురించి సమీక్షించారు. 22,23 తేదీలలో జరిగే కేంద్ర ఎన్నికల కమిషన్ సమావేశానికి అన్ని రికార్డులు సిద్ధం చేయాలన్నారు. అనకాపల్లి నుండి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీ, మార్పులు చేర్పులు తొలగింపులు చేస్తున్నామని, పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసి వాటి పరిస్థితిని బట్టి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, బలిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, సిపిఓ జి.రామారావు, ఎన్నికలవిభాగం సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవికుమార్ పాల్గొన్నారు.

## ఎ.పి.టి.ఎఫ్. నూతన గౌరవ అధ్యక్షుడుగా ఎస్.ఫల్గుణరావు



నక్కపల్లి, డిసెంబరు 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నక్కపల్లి మండల శాఖ నూతన గౌరవ అధ్యక్షుడుగా పెదబోదుగల్లం హైస్కూల్ ఇంగ్లీషు ఉపాధ్యాయుడు ఎస్.ఫల్గుణరావు నియమితులయ్యారు. అధ్యక్షులుగా వై.కృష్ణ, కార్యదర్శి గా సి.హెచ్. అప్పలరాజులు నూతనంగా ఎన్నికయ్యారు. సోమవారం సాయంత్రం పాఠశాలల పనివేళల అనంతరం స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం నూతన గౌరవాధ్యక్షుడు ఎస్.ఫల్గుణరావు మాట్లాడుతూ మండలంలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని, రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకు వెళతానని అన్నారు. ఉపాధ్యాయుల జీపీఎఫ్, ఏ.పీ.జీ.ఎల్.ఐ తదితర సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. తనపై ఉపాధ్యాయులు పెట్టుకున్న నమ్మకం దిశగా కృషి చేస్తానని అన్నారు అనంతరం నూతనంగా నియామకం అయిన కమిటీ సభ్యులను దాడిశెట్టి కొండలరావు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు వెంకటపతిరావు తదితరులు అభినందించారు.


## డిమాండ్లు పరిష్కరించాలంటూ సమగ్రశిక్షా ఉద్యోగులు నిరసన



నక్కపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

సమగ్రశిక్ష ఉద్యోగుల అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని సమగ్రశిక్ష ఉద్యోగులు నల్ల రిబ్బన్ లతో స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయ ఆవరణలో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే మినిమం టైం స్కేల్ అమలుచేసి వేతనాలను పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరుచేయాలని, పార్ట్ టైం విధానాన్ని రద్దు చేయాలని,ఉద్యోగభద్రత కల్పించాలని, చైల్డ్ కేర్ లీవులను మంజూరు చేయాలని తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు.నాలుగవరోజు మండల కేంద్రంలో పెన్ డౌన్ చేస్తూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ మోకాళ్ళపై నిలబడి భోజనవిరామసమయంలో నిరసన వ్యక్తం చేశారు. వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఈనెల 20 నుండి నిరవధిక సమ్మె చేయనున్నట్లు వారు తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సి.ఆర్.పీలు శేఖర్, అప్పారావు, నాయుడు, జ్యోతి, దేవి, డేటా ఎంట్రీ ఆపరేటర్ శివ, ఝాన్సీ వివిధ పాఠశాలల సమగ్రశిక్షా ఉద్యోగులు రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు



నక్కపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వెంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మంగళవారం ఉదయం ఆలయంలో నిత్య కైంకర్యములు యథావిధిగా నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్కు, ఉత్సవమూర్తులకు ప్రత్యేక తిరుమంజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నూతన వస్త్ర అలంకరణలు నిర్వహించారు. ధనుర్మాస వ్రత దీక్షలో భాగంగా ఆలయ అర్చక బృందం గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, పీసపాటి వేంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, సంధారి వేంకట రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రసాద నివేదనలు, తిరుప్పావైలోని తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు. అనంతరం స్వామివారు, గోదాదేవి అమ్మవారి సన్నిధిలోనూ తిరుప్పావైలోని ఆరిమదలైక్కా ఒన్బనే బైకలేత్ నాలుగవ పాశురంతో నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్ఠి భక్తులందరికూ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి గ్రామానికి చెందిన శ్రీవైష్ణవ భక్త బృందం పలువురు భక్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు భగవత్ స్వరూపులు : మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు



నక్కపల్లి, డిసెంబరు 19, ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరూ దివ్యాంగుల పట్ల మానవతాదృక్పథాన్ని కలిగిలి ఉండాలని స్థానిక మండలపరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. 3న నిర్వహించాల్సిన దివ్యాంగుల దినోత్సవాన్ని మిచౌంగ్ తుఫాను కారణంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.పీ.డీ.వో శ్రీనివాసరావు మాట్లాడుతూ దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని, ఆత్మస్థైర్యం, పట్టుదల, ప్రతిభతో రాణించాలని ఆయనలి లితెలిపారు. దివ్యాంగులు ఎంతోమంది వివిధ రంగాల్లో రాణించి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. దివ్యాంగుల సంక్షేమంకోసం ప్రభుత్వం వివిధ పథకాలను అమలుచేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ మాట్లాడుతూ ఎవరూ అంగవైకల్యంతో బాధపడవలసిన అవసరంలేదని, ఆత్మన్యూనతా భావాన్ని పక్కన పెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ ఉండదన్నారు. అనంతరం వివిధ పాఠశాలలనుండి వచ్చిన దివ్యాంగవిద్యార్థులకు ముఖ్య అతిధులు చేతులు మీదుగా ట్రై సైకిళ్ళు, ట్యాబ్‌లు, అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలపోటీలు, పాటలపోటీలను నిర్వహించి ఆకర్షణీయమైన ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ విస్తరణాధికారి బి.సత్యనారాయణ, స్థానిక హైస్కూల్ హెచ్.ఎమ్.రాణీలలిత, స్పెషల్ ఎడ్యుకేటర్ షేక్ యాస్మిన్, ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, భవిత కేంద్రం ఉపాధ్యాయులు అరుణ,గౌరి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఎస్పీ కె.వి.మురళీకృష్ణతో కలిసి జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈనెల 27వ తేదీ నుండి జనవరి 12వ తేదీ వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం జరుగుతుందని ఈ వ్యాధి లక్షణాలు ఉంటే సర్వే చేసే ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేయాలని చెప్పారు. ఎస్పీ కేవీ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రథమ స్థాయిలోనే చికిత్స చేయించుకుంటే వ్యాధి వెంటనే తగ్గిపోతుందని చెప్పారు. ఆరోగ్య కార్యకర్తల ద్వారా వ్యాధి లక్షణాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్వో డాక్టర్ ఎ హేమంత్, నర్సీపట్నం ఎమ్మెల్యే పి.ఉమా శంకర్ గణేష్ డి ఎల్ ఓ డాక్టర్ ఎం ఎస్ వి కె బాలాజీ, డిఎన్ఎమ్ఓ డాక్టర్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధికి అండగా నిలుస్తున్న గిరిజన మిత్ర



రంపచోడవరం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా వెలమలకోట గ్రామంలో గిరిజన మిత్ర ఏర్పాటు చేసిన సకలజన రైతు ఉత్పత్తి దారుల సంఘంగానికి మన్యం కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా అయిదు లక్షలు రూపాయిలు అభివృద్ధి చెందడం కోసం పంపిణీ చేయడం జరిగింది. రైతులను ఉదేశించి డాక్టర్. ఉదయశ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యంగా రైతు సంఘాలు ద్వారా గిరిజన రైతులకు అనేకరకాల ఉపయోగాలు ఉన్నాయని రైతులు వ్యవసాయం కోసం విత్తనాలు మొక్కలు ఎరువులు యంత్ర పరికరాలు కోసం అనేకరకాల ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. వెలమలకోట సకలజన గ్రూప్‌లో రైతులు కూడా జాయిన్ అవ్వి రైతుల స్వయం అభివృద్ధికిలో పాలుపంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంతల అచ్చియమ్మ గిరిజన సంఘం నాయకులు సిరిమల్లెరెడ్డి సంస్థ సభ్యులు నాగేశ్వరరావు బుల్లిదొర గ్రామ పెద్దలు సారపు నరసింహ మూర్తి, రాజన్న దొర, పోడియం బుల్లిదొర యువ రైతులు పాల్గొన్నారు.

## సీతంలో ఫిట్‌నెస్, న్యూట్రిషన్, సంతులన జీవితం

## ఆరోగ్యాన్ని పెంచుతాయి అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్



మాధవధార, డిసెంబర్ 19, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఫిట్‌నెస్, న్యూట్రిషన్, సంతులన జీవితం ఆరోగ్యాన్ని పెంచుతాయి అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి అనిట్స్ ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎన్. సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ మీ బలాలను బలోపేతం చేసుకోండి – బలహీనతలు బలహీనపడతాయి. అలాగే విద్యార్థుల శక్తి స్థాయిలను మెరుగుపరిచే వెల్‌నెస్‌ను వివరించారు. విద్యార్థులు శారీరక, మానసిక బలాలు తెలుసుకోవాలని సూచించారు. ఒత్తిడికి సంబంధించిన వివిధ కారణాలను,ఒత్తిడి సడలించే పద్ధతులును వివరించారు. అతను ఫిట్‌నెస్, శ్రేయస్సు గురించి స్వామి వివేకానంద కొన్ని ముఖ్యమైన సూక్తులను వివరించారు. అతను కొన్ని ఫిట్‌నెస్ కార్యకలాపాలలో పాల్గొనమని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. సీతం డైరెక్టర్ డా.మజ్జిశశిభూషణరావు, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని ఎలా గడపాలనే అంశంపై విద్యార్థులకు వివరించారు. సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, విద్యార్థులు మంచిగా జీవించడానికి ఇతరుల అనుభవాల నుండి నేర్చుకోవాలని సూచించారు. సౌండ్ మైండ్ ఇన్ ఎ సౌండ్ బాడీ అనే సూక్తి, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ సంవత్సరం విభాగాధిపతి డా.కె.శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## 24న హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్సు అసోసియేషన్ వనభోజనాలు



మాధవధార, డిసెంబర్ 19, ప్రభాతవార్త

నాడు హార్బర్ అండ్ పోర్టు పెన్సనర్సు అసోసియేషను ఆఫీసులో మిని జెనర్ల్ బాడి మీటింగు సమావేశము చౌదరి అప్పారావు ఆధ్వర్యంలో జరిగినది. 24న ఆదివారం శ్రీ మాధవ స్వామి కోవెల వద్ద నున్న మామిడితోటలో హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోషియేషను ఆధ్వర్యములో వనభోజనములు ఏర్పాటు చేయబడిందని ఈ వన భోజనలకు పోర్ట్, డి.ఎల్.బి.లో రిటైరయిన పెన్షనర్లు కూడ అందరూ పాల్గొన వలసినదిగా కోరారు. ఈ సందర్భంగా వనభోజనములు, హార్బర్ అండ్ పోర్ట్ పెన్సనర్సు వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చీసిన ప్రాంతాదు పెన్షనర్స్ సమావేశన వివరములు తెలిపే కరపత్రమును వెల్ఫేర్ అసోసియేషన్ విడుదల చేయడం జరిగిందని సీనియర్ పెన్షనర్లకు ముగ్గురికి సన్మానం చేయడం జరుగునునని ముంబాయిలో జరిగిన బిడబ్ల్యుఎన్‌సి కమిటీ మీటింగులో 7,8 వ తారీకున గోవాలో జరిగిన పెన్నురర్సు సబ్ కమిటీ వారు ఇచ్చిన రికమండెషన్నును ఏకగ్రీవముగా ఆమోదించబడిందని తదుపరి బిడబ్ల్యుఎన్‌సి మీటింగు తేదీ 24న ఆదివారం ముంబైలో జరుగునని బేసిక్ పే స్కేల్‌పై చర్చలు ఉంచి చర్పించెదరని తెలిపారు. 24న ఆదివారం జరగబోయే వనభోజనములకు పోర్టు, డి.ఎల్.బిలో పని చేసి రిటైరయిన పెనువర్సు అందరూ హాజరు కావలసినదిగా అధ్యక్షులు చౌదరి అప్పారావు, కమిటీ సభులు కోరారు.

## అంగన్వాడీల నిరసన దీక్షకు సీపీఎం, టీడీపీ, జనసేనల సంఘీభావం



పెదబయలు, డిసెంబర్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రంలో అంగన్వాడీల 8వ రోజు నీరసనలో భాగంగా సిపిఎం గిరిజన సంఘం సీఐటీయూ టిడిపి జనసేన పార్టీలు సంపూర్ణంగా మద్దత్తు తెలిపారు. అంగన్వాడీలు చేస్తున్న పోరాటంలో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు టిడిపి జనసేన పార్టీలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు అంగన్వాడీ టీచర్స్ ప్రతి షాప్‌లకు వెళ్లి వినూత్న రీతిలో భిక్షటన చేశారు. వచ్చిన సొమ్ముతో నిరసన కార్యక్రమం ఖర్చులకు ఉపయోగించుకోవాలని నిర్ణయాలు చేశారు. ప్రభుత్వం దిగి వచ్చి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు నిరసన ఆపేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు టి రాజమ్మ సుశీల పద్మ మంగమ్మ సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు బి సన్నిబాబు టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ వి కొండయ్య లక్ష్మీపేట సర్పంచి అశోక్ ఎంపీటీసీ కె బొంజుబాబు జనసేన నాయకుడు పి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



యువగళం విజయవంతంగా ముగిసిన సందర్భంగా టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసిన 50వ వార్డు టీడీపీ ఫ్లోర్ లీడర్ మూల రాము మంగళవారం విశాఖపట్నంలో కలిశారు. (మాధవధార -ప్రభాతవార్త)

## తహసీల్దార్ పై దాడి ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించాలి




హుకుంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త

అక్రమ ఇసుక రవాణా వ్యాపారానికి అడ్డుపడుతున్నా స్థానిక తహశీల్దార్‌నీ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయం వద్ద సీపీఎం నాయకులతో కలసి విలేకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఇసుకపై అక్రమంగా వ్యాపారం చేసి అడ్డుపడ్డా అధికా రులపై దాడికి దిగిని కామయ్యపేట సర్పంచు పాంగి బేసు తన కుమారుడు అర్జున్, ఎంపీటీసీ కె నాగారాజుల పై కఠిచ చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో దిగుడుపుట్టు, తాడిగిరి, కొట్నాపల్లి, గరుడాపల్లి గ్రామాల్లో ఇసుకను అక్రమంగా తర లించి లోడు ఇసుక రూ.3000 నుంచి రూ.6000 వరకు విక్రాయాలు చేస్తున్నారని దీనిని అధికార పార్టీ నాయకులు కొమ్ముకాయటం అన్యాయం అన్నారు. మండలంలో ఇసుక మాఫియా చేసే వ్యక్తులను, వాహనాలు ఉన్నత అధికారులు పట్టుకోని క్రిమినల్ కేసులు పెట్టాలని లేని పక్ష్యంలో అక్రమ ఇసుక తవ్వకాలు అడ్డగించే అధికారులపై ఇటువంటి చర్యలు జరుగతాయని తెలిపారు. అధికారులపై దాడికి దిగిన వైకాపా నాయకులు, సర్పంచు, ఎంపీటీసీ లను కఠినంగా శిక్షించి వారుపై కేసులు పెట్టి గరుడాపల్లి, తో పాటు మిగిలిన క్వారీల ను శాస్వతంగా మూయాలని లేని పక్షన సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపడ తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు హైమావతి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సహారా పేరుతో బోర్డు తిప్పేసిన మహిళా



హుకుంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త

సహారా పేరుతో బోర్డు తిప్పేసిన మహిళా ఉదాంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలో నివాసముంటున్న సిరి శెట్టి శ్రీదేవి అనే మహిళ హుకుంపేటలో ఇంటింటా వెళ్లి సహారా పేరుతో ప్రతిరోజు డబ్బులు వసూలు చేస్తూ ప్రీమియం తీరిన తర్వాత డబ్బులు ఇవ్వకుండా ముఖం చాటేసిందని హుకుంపేట గ్రామానికి చెందిన బాధితులు ఎం.శ్వేత ఎస్.భాస్కరరావులు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమ అవసరాలకు పనికి వస్తుందని ఉద్దేశంతో ప్రతిరోజు వంద రూపాయలు నుండి 200 వరకు చెల్లించామని అలాగా సుమారు ఐదు సంవత్సరాల ప్రీమియం ముగిసిన మాకు డబ్బులు ఇవ్వకుండా మా వద్ద ఆమె ఇచ్చిన రసీదులు అన్నీ కూడా ఆమె తీసుకుంటూ మీకు త్వరలో డబ్బులు వస్తాయని కుంటి సాకులు చెబుతూ మరల మా అనుమతులు లేకుండా 15సం.ల వరకు రెన్యువల్ చేశామని సాకులు చెబుతూ ఎగనామం పెట్టిందని వారు ఆరోపించారు. ఈ విషయంపై బాధితులందరూ కలిసి ఆమెను అడగగా మా మేనేజర్ తో సంప్రదించమని చెప్పిందన్నారు. అయితే ఫోన్ ద్వారా మేనేజర్‌కు అడగక ఆమె ఎవరో మాకు తెలియదని చెప్పారని వారు పేర్కొన్నారు. హుకుంపేట గ్రామంలో సుమారు సహారా బాధితులు 500 పైగా ఉన్నారన్నారు. పైసా పైసా కూడా పెట్టి పిల్లలకు పెళ్లి చేద్దామనో లేక ఇల్లు కట్టుకుందామని అత్యవసర పరిస్థితుల్లో ఆమెను అడిగితే డబ్బులు రావడానికి సమయం పడుతుందని చెబుతూనే ఎవరికి డబ్బులు ఇవ్వకుండా కాలం వెళ్లదీస్తుందని వీటిపై అధికారులు చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మీ అమ్మాజీ ఎం రాములమ్మ బి రాధ ఆర్ రాజేశ్వరి టీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో.. అంగన్వాడీలు వంటావార్పు



గొలుగొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

అంగన్వాడీలు సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం వంటావార్పు నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. గత వారం నుండి అంగన్వాడీ కేంద్రాలను పూర్తిగా మూసేసి గొలుగొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద తమ డిమాండ్లను నెరవేర్చడం కోసం నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసనలో భాగంగానే మండల కేంద్రంలో గొలుగొండ, నాతవరం మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు ఆయాలు సంయుక్తంగా వంటావార్పు నిర్వహించి తమ నిరసనను మరింత పెంచారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చే వరకు ఈ నిరసన కొనసాగుతూనే ఉంటుందని యూనియన్ నాయకులు భ్రమరాంబ, మంగతాయ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ప్రభుత్వం తమను దొంగలుగా చిత్రికించే ప్రయత్నం చేస్తుందని తాము నిర్వహిస్తున్న అంగన్వాడీలను తెరిచేందుకు పోలీస్ శాఖ, సచివాలయ సిబ్బంది ప్రయత్నించడం హేతుబద్ధం అన్నారు. ఈ రెండు శాఖల అధికారులు ఆలోచన చేయాలని వారు కూడా మాలాగే ప్రజా సేవకులేనని గుర్తించుకోవాలన్నారు. నేడు మండల కేంద్రంలో నిర్వహించిన వంటావార్పుతో తమ నిరసనలను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్రీయ యూనియన్ పిలుపుమేరకు మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో గొలుగొండ, నాతవరం మండలాల అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## అంగన్ వాడీల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలి

### యూ.టి.ఎఫ్ సీనియర్ నేత సున్నం రాజులు



వి.ఆర్.పురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

గడిచిన ఎనిమిది రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, సిఐటియూ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న అంగన్ వాడీల దీక్షా శిబిరాన్ని మంగళవారం యూ.టి.ఎఫ్ నేతల బృందం సందర్శించి, మద్దతు తెలిపింది. అంగన్ వాడీలను ఉద్దేశించి యూ.టి.ఎఫ్ సీనియర్ నాయకులు సున్నం రాజులు మాట్లాడారు. అంగన్ వాడీలు గత ఎనిమిది రోజులుగా నిరసనలు చేపడుతున్నా, ప్రభుత్వం స్పందించక పోవటం బాధాకరమన్నారు. వారి న్యాయపరమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. వారు చేస్తున్న ఆందోళనలో అర్ధం ఉందని, అంగన్ వాడీలను నిర్లక్ష్యం చేయటం రాష్ట్ర ప్రభుత్వానికే మంచిదికాదన్నారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి వారిలో యూ.టి.ఎఫ్ నాయకులు సోడి. నాగేశ్వరరావు, నూనె రామకృష్ణ, సిఐటియూ జిల్లా సహాయ కార్య దర్శి పూనెం సత్యనారాయణ, ఎంపిపి కారం లక్ష్మీ, సిపిఎం నాయకులు సి.హెచ్ సుబ్బారావు, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సున్నం రంగమ్మ, ముసురు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో ఆయుధాలు, పరికరాలను ఎల్లవేళలా వినియోగించాలి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విధులలో ఆయుధాలు, పరికరాలను ఎల్లవేళలా వినియోగించాలని నగర ఆర్మూడ్ రిజర్వ్ అధికారులకు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యాన్నర్ సూచించారు. మంగళవారం ఆయన నగర ఆర్మూడ్ రిజర్వు గ్రౌండ్‌లో పలు విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్మూడ్ రిజర్వు అధికారులు తమ విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, రైట్ గేర్ పరికరాలు వినియోగించే తీరు, అదేవిదంగా డాగ్ స్క్వాడ్‌తో బాంబు డిటెక్షన్, నార్కోటిక్స్‌ను ఏవిదంగా వెలికి తీస్తాయో ప్రత్యక్షముగా డెమో ప్రదర్శనల ద్వారా సీపీ రవిశంకర్ గమనించారు. అనంతరం కే9 స్నిప్పర్ డాగ్ బృందాన్ని అభినందించారు. అన్ని రకాల ఆయుధాలు, పరికరాలు ఎల్లవేళలా విధులలో వినియోగించాలని, క్రమం తప్పకుండా వాటిని వినియోగ స్థితిలో ఉండేలా తనిఖీ చేసుకోవాలని తెలిపారు.అదే విధముగా మాబ్ ఆపరేషన్‌లో బాష్ప వాయువు ప్రయోగిస్తూ గుంపులను ఏ విధముగా చెదరగొడతారో పరిశీలించారు. నగరంలో ఎప్పుడైన అనుకోని విపత్తులు ఎదురై ఉగ్రవాద లేదా సంఘవిద్రోహ సంస్థలు దాడులు జరిపినపుడు వాటిని సమర్ధవంతముగా ఎదుర్కొని, తిప్పికొట్టే విధముగా ఉగ్రవాద దాడులుపై మాక్ డ్రిల్ నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి.పితో పాటుగా డీ.సీ.పీ–1 (లా అండ్ ఆర్డర్) కే. శ్రీనివాసరావు, ఆర్మూడ్ రిజర్వ్ ఉన్నతాధికారులు ఇతర అధికారులూ సిబ్బంది పాల్గొన్నారు.


## కండివరం పశు వైద్య శాల ఆకస్మిక తనిఖీ



మాడుగుల, డిసెంబర్ 19, ప్రభాతవార్త

మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు, డా. వి. చిట్టి నాయుడు మంగళవారం కండివరం పశు వైద్య శాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు పశు వైద్యశాల పరిధిలోని అన్ని గ్రామాలలో వారానికి ఒక గ్రామంలో పాడి రైతులతో నిర్వహిస్తున్న పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న లింగ నిర్ధారిత వీర్యం, 1962 అంబులెన్స్ ( డా. వైఎస్ ఆర్ సంచార పశు వైద్యసేవలు) గురించి పాడి రైతులందరికీ తెలియజేయాలని కండివరం పశు వైద్యాధికారి డా. గణేష్‌ను ఆదేశించారు.పశు వైద్య శాల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలోని పశువైద్య సిబ్బంది పనితీరును ఆయా గ్రామాలను సందర్శించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. ఆసక్తి గల పాడి రైతులకు ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం కింద పాడి రైతులకు 35 శాతం సబ్సిడీపై 2 లక్షలు వరకుఇచ్చే ఋణ సదుపాయం గురించి మరియు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కింద 50 శాతం సబ్సిడీపై 20 లక్షలు నుండి 1 కోటి రూపాయలు వరకు ఇచ్చే రుణాలుకు సంబంధించి అర్హులైన, ఆసక్తి గల రైతులను సంబంధిత బ్యాంకు లకు పంపించి, వారు నేరుగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనేటట్లు పశుసంవర్ధకశాఖ సిబ్బంది రైతులకు వివరించాలని ఆదేశించారు.

## ఘనంగా శ్రీ సత్య శ్రీనివాస్ మందిరంలో శ్రీ కాత్యాయనీ వ్రతాలు



గాజువాక,డిసెంబర్ 19,ప్రభాతవార్త

శ్రీ సత్య శ్రీనివాస్ మందిరంలో శ్రీ కాత్యాయనీ వ్రతాలు ఘనంగా జరిగాయి. జీవీఎంసీ 69వవార్డ్ తుంగ్లాం గ్రామంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసారు. అనంతరం హారతి,ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్, గ్రూపు లీడర్ కొల్లి వెంకటరావు, శ్రీ సాయి ధర్మ, విశాఖ జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో సుమారు 200మంది మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారుపేరుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ చేశారు. ఈనేపథ్యంలో మంగళవారం 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు వార్డు అధ్యక్షులు బీశెట్టి గణేష్ ఆధ్వర్యంలో అచ్చుమ నాయుడులోవ ప్రాంతంలో సిసి రోడ్లు డ్రైన్స్ సిసి స్టెప్స్ మరమ్మతులు నిర్మాణానికి రూ. 14,00లక్షలతో చేశారు గుడివాడ అప్పన్నకాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 13లక్షల తో ను త్రినాధపురం వై జంక్షన్ కొండ ప్రాంతంలోని సిసి రోడ్స్, సిసి స్టెప్స్ నిర్మాణానికి రూ. 18.50లక్షలతో అంబేద్కర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నుంచి హైస్కూల్ జంక్షన్ వరకు ఉన్న బీటీ రహదారి మరమ్మతులకు 18.95 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం అన్నారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కొన్ని కోట్ల రూపా యలతో రహదారులు కాలువలు కల్వర్టులను, కొండ ప్రాంతాల్లో మెట్ల మార్గాలను నిరా ్మణం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆయన ప్రజలకు తెలియజేశారు. భవిష్యత్తులో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదరణలో పూర్తి చేయడం జరుగుతుంది హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ మండల క్లస్టర్ పార్టీ అధ్యక్షులు బోగపల్లి నాగభూషణం రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ పీలా మాధవి ,సోషల్ మీడియా కో కన్వీనర్ స్పందన బాబురావు, ఉమ్మటి చంటి, నాయకులు సిహెచ్ కనకారావు రామకృష్ణ, ఆడారి అప్పారావు, మసీనమ్మ కామేశ్వరావు మద్దాల చిన్నారి పెద్దాడ ప్రసాద్, భారతి, సంతోష్ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గృహసారథులు, అభిమానులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు రామకృష్ణ నగర్, లలితా నగర్లో 75లక్షల బి 10వేలు రూపాయలు వ్యయంతో బీటీ రోడ్లు, పలు అభివృద్ధి పనులు కోసం శంకుస్థాపన కార్యక్రమం రామక్రిష్ణనగర్ చాకలిపేట వద్ద 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి , విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ఈకార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనరు బులుసు జగదీష్, ఈఈ రత్నాకర్‌రెడ్డి, డిఈ శ్రీనివాసరాజు, ఏఈ నిహారిక, 26వ వార్డు నాయకులు రేవాతిరావు, శేషు, నవాబ్ హరి అమ్మాజీ, విజయ్ పాల్ రామ, ప్రకాష్, గౌస్య లక్ష్మీ, సుశీల ఫరూక్ రాయ్ చిన్న, రాము, గ్రామ పెద్దలు, సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు మహిళలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు మెరుగైన...

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష ్యం అని, క్యాన్సర్ అనారోగ్యలకు పూర్తిగా ఉచితంగా వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిం దని నూతన ఆరోగ్య స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. మంగళవారం 57వ వార్డు నందు భవానీ గారెడ్నర్స్ గల యుపిహెచ్‌లో నూతనంగా మంజూరైన డాక్టర వైయస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ నూతన కార్డులను శివాని పాలెంలోని సచివాలయం 2 పరిధిలో, భవానీ గార్డెన్స్ నందు సచివాలయం పరిధిలో 688, తుమ్మల పాలెం సచివాలయం పరిధిలో 654, గణేష్ నగర్ సచివాలయం పరిధిలో 730, లబ్దిదారులకు జోనల్ కమిషనర్ 5 కృష్ణ పర్యవేక్షణలో వార్డు కార్పొరేటర్ ముర్రే వాణి నానాజీ ఆధ్వర్యంలో నూతన ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డును లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజలకు ఉపయోగకరమైన మరిన్ని వైద్య సేవలను కల్పిస్తూ అందుబాటు లో తీసుకురావడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 25లక్షల వరకు వైద్య సేవలు అందిం చాలని ఈ పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది. ఈసందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికి ఆరోగ్య శ్రీ పథకం కు సంబంధించి స్మార్ట్ ఫోన్లో యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఏ విధంగా వినియోగించుకోవాలో ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య వైద్యం అందించడం లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు. ఈకార్య క్రమంలో వైఎస్ఆర్సిపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆటా ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ సహకారంతో బిజినెస్ సెమినార్

7వ పేజీ తరువాయి..

వంటి అంశాలు గురించి చర్చించారు. అలాగే ఏపీలో ఐటీ ఉద్యోగాలు కల్పన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్, ఎన్ఆర్ఐ వ్యాపార సాధికారత వంటి అంశాలు గురించి చర్చించారు. అలాగే ఏపీలో ఐటీ ఉద్యోగాల కల్పన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్,ఎన్ఆర్ఐ వ్యాపార యజమానులు, ప్రతినిదులు, మౌలిక సదుపాయాలు వర్క్‌ఫోర్స్ లభ్యత ప్రోత్సాహకాల ఆధారంగా కంపెనీలను ఏపీకి తరలించాలని కోరారు. ఇదేసందర్భంలో ఆటా వేడుకల ఛైర్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్ల మాట్లాడుతూ ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఆటా తప్పకుండా సహకారం అందిస్తుంది అన్నారు. ఇక్కడ పరిశ్రమల నెలకొల్పడానికి తమ వంతుగా ప్రయత్నిస్తామన్నారు. ఈ బిజినెస్ సెమినార్‌కు సహకరించిన ఆంధ్ర యూనివర్సిటీ ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్స్ శ్రీధర్, తిరుపతి, కాన్ఫరెన్స్ కన్వీనర్ కిరణ్‌పాశమ్, బిజినెస్ ఛైర్స్ లక్ష చేవూరి, హరీష్, బత్తిని, ట్రస్టీని నర్సిరెడ్డి గడ్డి కోప్పు కిషోర్ గూడూరు ఆటా బిజినెస్ ఎగ్జిక్యూటివ్ రమేష్, అన్నంరెడ్డి తిరు చెల్లపల్లి ఇందు కుమార్ పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ధరలు పెరిగాయి

ఆరిలోవ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

స్కోడా ఆటో ఇండియా జనవరి ఒకటి నుంచి రెండు శాతం ధరలను పెంపు అమలులోకి వస్తుందని ఆ సంస్థ మీడియా విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. పెరుగుతున్న ఇన్ పుట్ ఖర్చుల కారణంగా ధరలు పెంచుతున్నట్లు సంస్థ ప్రకటించిందన్నారు. ఎక్స్ షోరూమ్ ధరపై దాదాపు రెండు శాతం అధికంగా ఉంటుందన్నారు. స్కోడా ఆటో ఇండియా వాహానాలపై ప్రభావం చూపుతుందన్నారు. కుషాక్ ఎస్ యూవీ, స్లావియా సెడాన్ కోడియాక్, లగ్జరీ ఫోర్ ఇంటూ ఫోర్ సంఫరా ఇన్ పుట్ నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల ధరల సవరణ జరిగిందని స్కోడా ఆటో ఇండియా జూలై 2021 లో భారతదేశం కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఆల్ న్యూ ఎంక్యూబి ఎఏఇన్ ప్లాట్ఫామ్ ఆధారంగా కొత్త కుషాక్ను పరిచయం చేసిందన్నారు. ఇదే ప్లాట్ఫామ్ ఆధారంగా ఏప్రిల్ 2022 లో స్లావియా సెడాన్‌ను ప్రవేశపెట్టిందని, రెండు కార్లు ఇప్పుడు జిసిసి, ఇతర రైట్ హ్యాండ్ మార్కెట్లకు ఎగుమతి చేయబడ్డాయని 2024లోని యాత్రాంలోకి కంపెనీ ప్రవేశానికి నాయకత్వం వహించబోతున్నాయన్నారు.

## ఆంధ్రప్రదేశ్ తమ రిటైల్ కార్యకలాపాలను విస్తరించిన ఫెనెస్టా

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద విండోస్ అండ్ డోర్స్ బ్రాండ్‌గా గుర్తింపు పొందటంతో పాటుగా తమ విభాగంలో మార్కెట్ లీడర్‌గా కొనసాగుతున్న ఫెనెస్టా మరో క్రొ షోరూమ్‌ను ప్రారంభించడంతో తమ రిటైల్ కార్యకలాపాలను విస్తరించింది. ఈప్రత్యేకమైన షోరూమ్ ఆరిలిన్ ఇంటీరియర్స్ డోర్ నెంబర్ ఆర్ఎస్ హైట్స్ మొదటి అంతస్తు లోగల లోలుగునగర్ జెన్‌రేడ్ తూర్పు గోదావరి రాజమండ్రి ఏపీ వద్ద ఉంది అత్యుత్తమ అల్యూమినియం కిటికీలు తలుపులు యూపీవీసీ విండోస్ డోర్, సాలిడ ప్యానెల్ డోర్స్ ని అందిస్తుంది. ఈసందర్భంగా ఫెనెస్టా బిజినెస్ హెడ్ సాకేత్ జైన్ మాట్లాడుతూ విభిన్న ఉత్పత్తుల శ్రేణితో మా కస్టమర్‌ల పట్ల మేము చూపుతున్న అంకితభావం స్థిరమైన వృద్ధికి తోడ్పడింది ప్రతి నూతన షోరూమ్ ప్రారంభం మా కస్టమర్లు మా పట్ల చూపుతున్న నమ్మకానికి నిదర్శనం ఇది అసమానమైన సేవలను అందించడానికి చేసిన ప్రతిజ్ఞను సైతం పునరుద్ఘటిసుత ంది ఈ షోరూమ్‌లు కేవలం ప్రాంగణాల మాత్రమేకాదు. డైనమిక్ పాయింట్‌లుమా సరికొత్త షోరూమ్ ప్రారంభోత్సవం దేశవ్యాప్తంగా సమగ్రంగా విస్తరించేందుకు కొనసాగుతున్న మా మిషన్ లో షోరూమ్ కీలకమైన ముందడుగు గా నిలుస్తుంది అని అన్నారు.

## ధర్మప్రచార మాసోత్సవాల ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ అమ్మవారి అలంకరణలు నడుమ అంగరంగా వైభవంగా ధర్మప్రచార మాసోత్స ములను మంగళవారం ఉదయం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈనెల 12వ తేదీ నుంచి జనవరి 18 2024 వరకు నిర్వహించబడును, ధర్మప్రచార మాసోత్స వములలో భాగంగా హిందూ ధర్మం విశిష్టతను , గొప్పతనమును, వివిధ ప్రాంతాలలో గల ప్రజలకు తెలియజేయుటకు గాను ఈ దేవస్థానకు చెందిన ప్రచార రథమును కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీ వరుదు కళా ్యణి, దేవాదాయ శాఖ కమిషనర్లు ఎస్ సత్యనారాయణ తో కలిసి జెండా ఊపి ప్రారంభించుట జరిగింది. ఈసందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మ విశిష్టతను మానవతావిలువలు అందులో దేవాలయాల పా త్రను సునిశితముగా వివరించడం జరిగింది. దేవస్థానంచే ఏర్పాటు చేయబడిన ప్రచారథమును జిల్లాలోని వివిధ ప్రాంతాలలో శ్రీఅమ్మవారి కుంకుమ పూజలు హిందూ ధర్మం విశిష్టతను తెలియజేయు పారాయణములు సాహిత్యపురాణ ఇతిమాస సదస్సు లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ధర్మప్రచార పరిషత్ డైరెక్టర వేదాంతం రాజగోపాలచక్రవర్తి దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎం వి సురేష్‌బాబు ఉపకమిషనర్ ఎన్ సుజాత, ఆలయ కార్యనిర్వాహనాధికారి కె శిరీష, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు ఎం ధనలత, వెంకటరత్నం, బి అనురాధ, సురేష్, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్ వి రమణ, సహాయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ వి రమణ, సహాయ కార్యనిర్వాహణాధికారి తిరుమలేశ్వర రావు, ఇతర దేవాదాయ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

7వ పేజీ తరువాయి..

కావాలంటే కార్యక్రమంలో భాగంగా స్టాండింగ్ కమిటీ మెంబర్ చల్లా రజిని ఈశ్వరరావు ఆధ్వర్యంలో 54వ వార్డు సచివాలయం పరిధి జ్యోతినగర్‌స్కూల్ వద్ద ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు పాల్గొని ముందుగా సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఓపినింగ్ చేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటు చేసినసభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయనమాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్ జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి 54వవార్డ నాయకులు, కె చిరంజీవి, అచ్యుతరావు, రమణమ్మ, లాయర్ ప్రసాద్, జగదీష్, సోమేశ్ దంతు హరినాథ్ రెడ్డి లక్ష్మీ గ్రామపెద్దలు సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇక మొదలైంది...

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి

పుడమి పులకరించేలా. చరిత్ర కొత్త అధ్యాయం లిఖించేలా యువగళం పాదయాత్ర ముగింపుసభ విజయవంతం చేయడానికి టీడీపీ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. బుధవారం విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో మధ్యాహ్నం 3 గంటలకు ముగింపు సభ ప్రారంభకానున్నది. పెద్ద ఎతున్న ఇరు పార్టీ శ్రేణులు హాజరుకానున్న నేపథ్యంలో 110 ఎకరాల విశాల ప్రాంగణం లో సభ ఏర్పాటు చేశారు. 8 అడుగుల ఎత్తు, 200 అడుగుల పొడువు, 100 అడుగల వెడల్పుతో వేదిక సిద్ధంచేశారు. వేదికపై 600 మంది ఆసీనులయే విధంగా ఏర్పాట్లు చేశారు. అయిదు కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించిన యువగళం. అరాచకపాలనపై సమరశంఖం పూరించిన యువగళం జైత్రయాత్ర. 226 రోజుల్లో 3132 కిలోమీటర్లు యువగళం పాదయాత్ర సాగిన విషయం పాఠకులకు తెలిసిందే.సోమవారం సాయంత్రంతో గాజువాక, అగనంపూడి వద్ద యువగళం పాదయాత్ర పైలాన్ ఆవిష్కరించి, పాదయాత్రకు ముగిసింది. ఈ సందర్భంగా భారీఎత్తున యువగళం –నవశకం పేరుతో భారీ స్థాయిలో టీడీపీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఆరులక్షల మంది ప్రజలు, అభిమాన్లు, కార్యకర్తలు,నాయకులు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు. అదేవిధంగా జనసేన నాయకత్వం,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యేవిధంగా చర్యలు చేపట్టింది.ఒకే వేదికపై తిరుగులేని ప్రజా నాయకులు అపూర్వ సంగమం. యువగళం –నవశకం కార్యక్రమం వేదికపై తెలుగుదేశం, జనసేన అధినేతలంతా హాజరకానున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుతోపాటు సినీ నటులు, ఎమ్మెల్యే బాలకృష్ణ, జనసేన అధినేత, సినీనటుడు పవన్ కళ్యాణ్‌లు హాజరవుతున్నారు. వీరితోపాటు ఇరుపార్టీలకు చెందిన అతిరథ మహారథులు హాజరుకానున్నారు. యూవత్ రాష్ట్రం ఈ సభపై పడింది. ఈ వేదిక నుంచి ఎన్నికల శంఖారావం టీడీపీ, జనసేన అధినేతలు పూరించనున్నారు. యువగళం –నవశకం బహిరంగసభ రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పనున్నాయని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇదీ ఇలా ఉండగా, ఈ సభకు రాష్ట్ర నలుమూలాల నుంచి అభిమాన్లు, కార్యకర్తలు, అభిమాన్లు హాజరుకావడానికి టీడీపీ సన్నాహాలు చేసింది.అయితే ప్రభుత్వం జనం రాకుండా చేసేందుకు పలు అడ్డంకులు సృష్టించిందని టీడీపీ ఆరోపించింది. రాష్ట్ర నలుమూలలు నుంచి ప్రజలు, కార్యకర్తలు అందుబాటులో ఉన్న వాహనాలతో సభా ప్రాంగణానికి చేరుకునే విధంగా టీడీపీ చర్యలు చేపట్టింది. టీడీపీ అయిదు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఇవీగాక ప్రైవేటు బస్సులు, లారీలు, కార్లు, ఇతర వాహనాల టీడీపీ అభిమాన్లు సభాస్థలికి చేరుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.. ఈ వేదికపై నుండి ఇరు పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కళా ్యణ్‌లు ఎన్నికల శంఖారావాన్ని పూరించడనుండటంతో జాతీయ, రా ష్ట్ర మీడియా ఆసక్తిని కనబరుస్తున్నాయి.చంద్రబాబు, లోకేష్ , పవన్ కళ్యాణ్ ఒకే వేదికపై మాట్లాడటం ఇదే మొదటిసారి.ఈ సభ వీక్షించేందుకు కుర్చీలు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూల నుంచి సభకు వచ్చే ప్రజలు తరలించడానికి విశాఖ, విజయనగరం రైల్వే స్టేషన్ల వద్ద ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వచ్చ ే వాహానాలకు రెండు, విశాఖ వైపు నుంచి వచ్చే వాహానాలకు రెండు భారీ పార్కింగ్‌లు సభకు ఇరువైపులు ఏర్పాటు చేశారు.ఈ నవశకం బహిరంగ సభకు ఈ దశాబ్దపు అతిపెద్ద వేడుక కావడంతో టీడీపీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే కార్యకర్తలు, అభిమాన్లు కోసం సభా ప్రాంగణం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సుమారు మూడున ్నర లక్షల మంది జనాలను, కార్యకర్తలను తరలించడానికి టీడీపీ ఏర్పాట్లు చేసింది. ఒక్కొక్కొ నియోజకవర్గం నుంచి పది నుంచి 15 వేల మంది జనాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టారు. ఇదీ ఇలా ఉండగా, పోలిపల్లి వద్ద సభ నిర్వహిస్తున్న సందర్భంగా ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఫ్లెక్సీలు, స్వాగత థోరణాలతో చేసిన ఏర్పాట్లతో పరిసర ప్రాంతమంతా పసుపుమయమైంది. విశాఖ–విజయనగరం మధ్య కట్టిన కటౌట్లు, జెండాలతో ఆ ప్రాంతమంతా పసుపుజాతరను తలపిస్తోంది.

## 21న చింతపల్లిలో సీఎం జగన్ పర్యటన

7వ పేజీ తరువాయి..

పోర్టు నుంచి ఉదయం 10గంటలకు హెలికాప్టర్‌లో అల్లూరిసీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి గ్రామానికి హెలికాప్టర్‌లో సిఎం వైఎస్ జగన్ బయలేదేరి ఉదయం 10.30 నిమిషాలకు హెలికాప్టర్‌లో 10.30 నిమిసాలకు సిఎం చేరుకుంటారన్నారు.10.30 నుంచి 10.40 నిమిసాల వరకూ ప్రజాప్రతినిధులతో ఇంట్రాక్షన్ సిఎం అవుతారన్నారు.హెలీప్యాడ్ స్థలం నుంచి 10.45 నిమిషాలకు చౌడుపల్లి గ్రామం నుంచి సిఎం రోడ్డు మార్గంలో చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ బాలురు–1 (చింతపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎదురుగా ఉన్న) వద్దకు 10.50 నిమిషాలకు సిఎం చేరుకుంటారని అక్కడ హైస్కూల్‌లో 10.50 నిమిషాల నుంచి 11.05 నిమిషాల వరకూ గిరిజన విదా ్యర్థులతో ముఖాముఖి సిఎం మాట్లాడిన అనంతరం విద్యార్థులకు సిఎం వైఎస్ జగన్ ట్యాబ్‌లను అందజేయనున్నారు.అనంతరం అక్కడ నుంచి రోడ్డు మార్గంలో 11.10 నిమిషాలకు చింతపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానం వద్దకు సిఎం చేరుకుంటారన్నారు.11.10 నుంచి 11.15నిమిషాల వరకూ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలకు సంబందించిన ఎగ్జిబిషన్ సిఎం పరిశీలించనున్నారు.11.20 నిమిషాలకు సిఎం సభా ప్రాంగణం వద్దకు చేరుకుని 12.30 నిమిషాల వరకూ వివిద కార్యక్రమాలను సిఎం ప్రారంభించి ప్రసంగించనున్నారు.సిఎం ప్రసంగం అనంతరం సభావేధిక నుంచి రోడ్డు మార్గంలో చౌడపల్లి హెలికాప్టర్ ప్రదేశానికి సిఎం చేరుకుంటారన్నారు.12.40 నిమిషాల నుంచి 1.25 నిమిషాల వరకూ స్థానిక నాయకులతో సిఎం మాట్లాడనున్నారు.అనంతరం 1.30 నిమిషాలకు చౌడిపల్లి నుంచి హెలికాప్టర్‌లో విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు సిఎం జగన్ బయలుదేరి 2గంటలకు చేరుకుంటారన్నారు.2.10 నిమిషాల నుంచి విశాఖ ఏయిర్ పోర్టు నుంచి విమానంలో సిఎం గన్నవరం బయలుదేరి వెల్లనున్నారు, మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు సిఎం చేరుకుంటారు.3.10 నిమిషాలకు గన్నవరం విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి సిఎం వైఎస్ జగన్ నివాసానికి 3.30 నిమిషాలకు చేరుకుంటారని సిఎం అడిషనల్ పిఎస్ నాగేశ్వర్వరెడ్డి వివరించారు.

## కొనుగోలుదారు, విక్రేతల మధ్య అనియత సంభాషణలపై అవగాహన

జగదాంబ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఒఎన్‌డిసి, మెటా భాగస్వామ్యంతో చిన్న వ్యాపారాలు డిజిటల్ వాణిజ్య శక్తిని అన్‌లాక్ చేయడంలో సహాయపడటమే కాకుండా మెటా వారి వ్యాపార సాంకేతిక పరిష్కార ప్రదాతల పర్యావరణ వ్యవస్థలో వాట్సాప్ ద్వారా కొనుగోలుదారు, విక్రేతల మధ్య అనియత సంభాషణ అనుభవాలను రూపొందించేలా వారికి అవగాహన కల్పించటం జరుగుతుంది. అధేవిధంగా, ఒఎన్‌డిసిఈ వ్యాపార పరిష్కార ప్రదాతకు విక్రేత యాప్‌లు తయారుచేయడంలో దానికి బదిలీ అవ్వడంలో సహాయం చేస్తుంది. వారు సర్వీస్ చేసే వ్యాపారాలను ఒఎన్‌డిసి నెట్‌వర్క్‌లోకి తీసుకురావడంలో అలాగే వారికి వాణాజ్యిన్ని నడిపించడంలో సహాయం చేస్తుంది. భాగస్వమ్య ఆరంభానికి సూచనగా వచ్చే రెండుళ్ళలో ఐదు లక్షల ఎంఎస్ఎంఇలు కూడా మెటా స్మాల్ బిజినెస్ అకాడమి ద్వారా డిజిటల్ నైపుణ్యాన్ని పెంచుకుంటాయి.దేశవ్యాప్తంగా ఉన్న 10 మిలియన్ల చిన్న వ్యాపారాలకు మెటావారి నిబద్దతతో కూడిన మెటాస్మాల్ బిజినెస్ అకాడమి దృవీకరణను అందిస్తుంది.మెటా యాప్‌లలో వృద్ది చెందేలా క్లిష్టమైన డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాలను పొందేందుకు వ్యవస్థాపకులు విక్రయదారులను శక్తివంతం చేస్తుంది.

## పేద ప్రజలను వైసిపి ప్రభుత్వం దగా చేసింది...

7వ పేజీ తరువాయి..

బురద జల్లేప్రయత్నం ఏంటని ప్రశ్నించారు. సంస్థాగతంగా పటిష్టం చేయడానికి పర్యటన సాగుతోందని, ఇప్పటి వరకు 20 జిల్లాలు పూర్తిచేసానన్నారు.

### -రాజకీయ స్థితి గతులు అధ్యయనం...

కేంద్రం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చెబుతూ ధైర్యంగా వెళుతున్న ఏకైక పార్టీ బిజెపియేనన్నారు. కేంద్రం ఆర్థిక సహకారాన్ని జిల్లాకు నిధులు ఇచ్చామని, విశాఖలో ఇఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి సమీక్ష నిర్వహించామన్నారు.వాజ్‌పాయ్ హయాంలో అభివృద్ధి రహదారులు నిర్మాణం, ఐఐఎం ఆగస్టునెలలో శంఖుస్థాపన, తరగతులు జరుగుతున్నాయన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ పెట్రోలియం, ఐఐటి ఖరగ్‌పూర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. నైపుణ్యం అభివృద్ధికి స్కిల్ డెవలప్‌మెంట్, నైపుణ్యం శిక్షణ, భోజనం వసతి ఏర్పాటు, వైద్యరంగం అభివృద్ధికి కంభంపాటి హరిబాబు ఎంపిగా ఉన్న సమయంలోనే అనేక పనులు జరిగాయని వివరించారు. మెడ్‌టెక్ పార్క్ ద్వారా వైద్యపరికరాలు నడిపూడులో ఏర్పాటు, మెడిటెక్ పార్క్ కారణంగా వైద్యపరికరాలు ఎగుమతి దశకు చేరుకుందన్నారు. విశాఖ నగరంలో 500కోట్లతో 400 పడకల ఆసుపత్రి ఇఎస్ఐ ఆసుపత్రి, భూమి ఇవ్వని కారణంగా ఆలస్యం టిడిపి ప్రభుత్వం ఇవ్వలేదని, నేటి వైసిపి ప్రభుత్వం కూడా ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. 2025నాటికి ఆసుపత్రి పూర్తి అవుతుందని, తగినంత భూమిని ఇవ్వనికారణంగా మెడికల్ కాలేజీ రాలేదని, దీనికి టిడిపి, వైసిపి ప్రభుత్వాలు బాధ్యతవహించాలన్నారు. విశాఖ ట్రాఫిక్ ఒత్తిడిపై రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని, ప్రజలను మోసం చేసిన వైసిపి మెట్రో ఏర్పాటుకు డిపిఆర్ ఇవ్వలేదన్నారు. కెజిహెచ్ అధ్వాన్నంగా ఉంది, ఇన్ఫోసిస్‌కి రాష్ట్రప్రభుత్వం సహకారం లేదన్నారు. విశాఖపట్నం స్మార్ట్ సిటీకి రూ2,300 కోట్లు, స్టిక ర్ ప్రభుత్వం ఇదని, జవాబుదారీగా ఉండాలని, రుషికొండ బోడికొండగా మారిందని ఎద్దేవా చేసారు.ఈ విలేకరుల సమావేశంలో బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు, మాజీ ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్‌రాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, సాగి కాశీవిశ్వనాథరాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, నాగేంద్ర పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ప్రారంభమైన సీఎం బాక్సింగ్ కప్

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా విశాఖ వైఎస్‌సి ఏ దగ్గర మంగళవారం అత్యంత ఘనంగా సీఎం బాక్సి ంగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొని పోటీలు ప్రారంభించారు. కాయల వెంకటరెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారుల మధ్య పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఈ పోటీలో ఉత్సా హంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సు లతో అందరి సహకారంతో మరిన్ని క్రీడా కార్యక్రమాల రూపకల్పన చేస్తామని కాయల వెంకటరెడ్డి తెలిపారు. సీఎం కప్ పోటీలో భాగంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు చెప్పి మంగళవారం విజేతలను కాయల వెంకటరెడ్డి అభినందిచారు ఆంధ్ర బాక్సి ంగ్ అసోసియేషన్ కార్యదర్శి ఏంఎస్ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కప్ పోటీల నిర్వహణతో క్రీడాకారుల్లో అద్భుతమైన క్రీడా స్ఫూర్తి వెల్లివిరిస్తోందని రాష్ట్రంలో నూతన యువ ఛాంపియన్ ఆవిర్భా వానికి ఈ టోర్నమెంట్ దోహదం చేస్తుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులందరికి సర్టిఫికేట్స్ ప్రధానం చేయనున్నామని డిసెంబర్ 21న ముగింపు వేడుకలు నిర్వహించి విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. మాజీ శాసనసభ్యురాలు శోభా స్వాతి రాణి, కెవీఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి, కాయల రవికృష్ణరెడ్డి, క్రీడాకారులు కోచ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ జయంతి వేడుకలు

జగదాంబ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



స్వర్గీయ ఎమ్మెల్యే ద్రోణంరాజు సత్యనారాయణ 91వ జయంతి వేడుకలు వివేకానంద సంస్థ వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అన్నదానం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ద్రోణంరాజు తనయుడు ద్రోణంరాజుశ్రీవాత్సవ పాల్గొని ముందుగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, సేవా కార్యక్రమాలుగా వృద్దులకు చేతికర్రలు, దుప్పట్లు, అందచేసారు. ఈ సందర్భంగా శ్రీవాత్సవ్ మాట్లాడుతూ చిలకపేట మార్గాన్ని ఏర్పాటు చేసిన ఘనకీర్తి ద్రోణంరాజు సత్యనారాయణకే దక్కిందన్నారు. ఎంత కష్టమైనా పని అనుకుంటే తప్పక నెరవేర్చేవారన్నారు.తన తండ్రి మార్గంలోనే తాను నడుస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో చిన్నశ్రీను, నరసింహమూర్తి, పెద్దబాబు, సూర్యప్రకాష్, సంస్థ సభ్యులు, అద్యక్షుడు సూరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి రూ.20.65 కోట్లు ప్రగతి : డివిజనల్ మేనేజర్ పార్వతీశం

రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజనల్ జిసిసి కార్యాలయం పరిధిలో ఈఏడాది జిసిసి లక్ష్యం రూ.30 కోట్లు 30 లక్షలు కాగా, ఇప్పటివరకూ రూ.20 కోట్ల 65 లక్షలు ప్రగతిని సాదించడం జరిగిందని రంపచోడవరం డివిజనల్ మేనేజర్ పార్వతీశం అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులు మీదుగా జరిగిన ఉజ్వల పథకంలో జిసిసి భారత్ గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభాతవార్తతో మాట్లాడుతూ అల్లూరి జిల్లా పరిధిలో రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, మారేడుమిల్లి సొసైటీలు, ఏలూరు జిల్లాలో కె.ఆర్. పురం సొసైటీలు రంపచోడవరం డివిజనల్ కార్యాలయం పరిధిలో ఉన్నాయన్నారు. ఈఏడాది ఏప్రిల్ నుండి నవంబరు నెలాఖరు వరకూ రూ.18లక్షలు అటవీ ఫలసాయ లక్ష్యం కాగా, రూ.14 లక్షలు లక్ష్యం పూర్తి అయ్యిందన్నారు.భద్రాచలంలో కిలో రూ.220లు, కిలో రూ.109లు వంతున మిర్చిని రూ.90లక్షలు విలువైన 1000 క్వింటాళ్ల మిర్చిని జిసిసి ద్వారా కొనుగోలు చేసామన్నారు. ఈమిర్చిని కె.ఆర్.పురంలో మిర్చి యూనిట్ ద్వారా పౌడర్ తయారు చేసి ప్యాకింగ్ అనంతరం మార్కెట్‌కు తరలించడం జరుగుతుందన్నారు. కె.ఆర్.పురంలో సూపర్ బజారు, కాఫీ యూనిట్ రూ.18లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయడం పూర్తి అయ్యిందన్నారు. ముసిడి పిక్కలు రూ.60లు నుండి రూ.70ల ధర పెరిగిందని అన్నారు. తిప్పతీగకు డిమాండ్ ఉందన్నారు. 2లారీలు తిప్పతీగ కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. కిలో రూ.10లు తీగ ధర అని వెల్లడించారు. జెడ్డంగిలో జిసిసి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు హైవే నుండి క్లియిరెన్స్ ఆదేశాలు రావాలన్నారు. ఈకార్యక్రమంలో మారేడుమిల్లి జిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజారెడ్డి, అడ్డతీగల బారత్ గ్యాస్ మేనేజర్ జి.చంద్రశేఖర్, అక్కౌండెంట్ జి.గౌరమ్మ, గ్యాస్ సిబ్బంది బ్రహ్మజీ, వెంకటేష్, ముంగారి శ్రీనివాస్, అప్పారావు పాల్గొన్నారు.

## నక్కపల్లి మండలంలో త్రైతసిద్ధాంతం భగవద్గీత గ్రంథాల ప్రచారం



నక్కపల్లి, డిశంబర్ 19 ప్రభాతవార్త

మార్గశిర ధనుర్మాసంలను పురస్కరించుకుని త్రైతసిద్ధాంతం ప్రభోదసేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల రచించిన త్రైతసిద్ధాంతం భగవద్గీత అలాగే అనుభంద ఆద్యాత్మిక గ్రంధాలను అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలంలో డిలక్ష్మీపురం గ్రామంలో మంగళవారం త్రైతసిద్ధాంతం భగవద్గీత గ్రంధాల ప్రచారం జరిగింది. మార్గశిర మాసంలో శిరము అనగా తల అని మార్గం అంటే దారి అని తలలోనికి దారి అనే విధానం ఉందని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి. దీపావళి పండుగ అర్థం ప్రకారం గురువు యొక్క జ్ఞానాగ్నిని పొందిన శిష్యుడు కార్తీకమాసంలో దీపపు వెలుగులో అనగా యోగమార్గంలో ప్రయాణించిన శిష్యుడు ఇక్కడ మార్గశిర మాసంలో తలలోని ఆత్మ వద్దకు చేరేందుకు సులభంగా దారి ఏర్పడుతుందనేందుకు గుర్తుగా ఉంది. మార్గశిరమాసంలో ఎంతో భక్తి ప్రపత్తులతో ఉండాలి. దైవభక్తితో గ్రంధపఠనంతో జ్ఞానంలో ఉండాలని ప్రభోదించారు. మార్గంలో ప్రయాణించి జీవుడు తాను శూన్య మాసమైన ధనుర్మాసంలో గరువును శరణు వేడి తాను శూన్యంగా మిగిలిపోతే ఉత్తరాయణంలో మోక్షంనకు చేరగలరు. త్రైతసిద్ధాంతం ప్రభోదసేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ ఉపాధ్యక్షులు సభ్యులు శాంతారాజు, సత్యవతి, నాగేశ్వరరావు, సోమినాయుడు, శ్రీనివాస్ ప్రచారంలో పాల్గొన్నారు.

## అధికారుల చర్యకు అంగన్‌వాడీల ప్రతిఘటన

### 8 రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె


కూనవరం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 8వ రోజుకి చేరుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో అంగన్వాడీల సమ్మె ఉధృతంగా కొనసాగుతుంది. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తూ రోజుకో వినూత్నంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. వంటా వార్పుతో పాటు వివిధ పద్దతిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలకు వివిధ రాజకీయ పక్షాలు, వివిధ సంఘాల వారు తమ మద్దతును ప్రకటిస్తున్నారు. గత రెండు రోజులుగా కొన్ని సెంటర్లను అధికారులు అంగన్వాడీ సెంటర్‌లో తాళాలు బద్దలు కొట్టి సరుకులు అంచనా వేసేవారని దీనిని అంగన్వాడీలు ప్రతిఘటించడం కూడా జరుగుతుంది. మంగళవారం స్థానికంగా బెస్త బజారులో నున్న సెంటర్‌లో తాళాలు బద్దలు కొట్టి సరుకులు అంచనా వేస్తున్న ఐసిడిఎస్ సూపర్ వైజర్‌ను, పంచాయతీ అధికారులను సిబ్బంది నిలదీయడం జరిగింది. అదేవిధంగా రేగులపాడు గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌లో తాళాలు బద్దలు కొడుతున్న అధికారులను సిపిఎం పార్టీ కార్యకర్తలు అడ్డుకొని హెచ్చరించడం జరిగింది. ఇదిలా ఉండగా అంగన్వాడీల న్యాయమైన సమ్మెకు మద్దతు లభించడంతో పాటు వారి న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం పరిశీలించే దిశగా చర్యలు తీసుకోవాలని వివిధ వర్గాల ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా మండల సిఐటియు నాయకులు కొమరం పెంటయ్య తదితరులు మాట్లాడుతూ న్యాయమైన వారి కోర్కెలు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు.

## ఇంధన పొదుపు సామాజిక బాధ్యత : జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జునరావు

జగదాంబ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ఇంధనాన్ని పొదుపుచేయడం మనందరి సామాజిక భాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జునరావు పేర్కొన్నారు.ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరిగిన జాతీయ ఇంధన పొదుపు వారోత్స వాల ముగింపు కార్యక్రమం మంగళవారం సాయంత్రం ఆర్‌కె బీచ్‌లోని వైఎంసిఎ వద్ద జరిగింద. ఈ సందర్భంగా ఎపిఇపిడిసిఎల్ విశ్వాఖ సర్కిల్ ఆధ్వర్యంలో సేవ్ ఎనర్జీసేవ ది నేషన్ అనే నినాదంతో కాళీమాత టెంపుల్ నుంచి వైఎంసిఎ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లాకలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. నెడ్‌క్యాప్ మాజీ ఛైర్మన్ కెకె రాజు, ఎపిఇపిడిసిఎల్ సిఎండి ఫృద్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్లు బి.రమేష్‌ప్రసాద్, డి.చంద్రం, ఎవివి సూర్య ప్రతాప్, సిజిఎంఒ సింహాద్రి, ఎస్ఇఎల్ మహేంద్రనాత్, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ ముగిసిన అనంతరం వైఎంసిఎ వద్ద ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ ఇంధన పొదుపులో ఎపి ఎంతో పురోగతిని సాదించిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో అవగాహన పెరిగి విద్యుత్ పొదుపును పాటిస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థుల్లో అవగాహన కల్పించేదుకు వారికి విద్యుత్‌పొదుపుపై నిరంతర కార్యక్రమాలు నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రసంశాపత్రాలతోపాటు బహుమతులను అందచేసారు.

## నేటి యువగళం ముగింపు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి



మాడుగుల, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఈనెల 20న విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామ సమీపాన నిర్వహించ నున్న యువగళం పాదయాత్ర ముగింపు సభకు మాడుగుల మండలం నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పట్టిన తరలిరావాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు అడ్డపల్లి జగ్గారావు గుంటూరు దేవుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వారి విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జాతీయ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, బాలకృష్ణ తదితరులు హాజరవుతున్నారని చెప్పారు. అలాగే అన్ని జిల్లాల నుంచి ముఖ్య నాయకులు, హాజరవుతున్నందున మండల గ్రామాల్లో సంఘ నాయకులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ హాజరు కావలని కోరుతున్నారు. మాడుగుల మండలంలో ఉన్న ప్రతి బూతు నుండి పదిమంది తప్పనిసరిగా హాజరు కావాలి ఈ సమావేశానికి సుమారు 6 లక్షల మందితో యువగళం ముగింపు సభ జరుగుతుందని నాయకులందరూ కూడా పసుపు చొక్కాలు ధరించి ఆటోలకైనా కారు కైనా జెండాలు కట్టుకుని ఉదయం 10 గంటలకు బయలుదేరాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వచ్చే వాళ్ళందరూ కూడా వీడికాడ,, దేవరపల్లి, కే కోటపాడు మీదుగా పెందుర్తి మీదుగా వెళ్లాలని మార్గమధ్యంలో భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కావున కార్యకర్తలు అందరూ గమనించాలని సూచించారు.

## పోతనపూడిలో ఏపీకి జగన్ ఎందుకు..

మాడుగుల, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారంలో మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ కొండలరావు కోపరేటివ్ అధ్యక్షులు రాజేష్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు కోపరేటీవఅధ్యక్షులు చల్లనాయుడు తదితరులు పాల్గొని గడిచిన నాలుగున్నర కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో కూడా రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్ అవసరం ఎందుకో వివరిస్తూ ప్రజలంతా ముఖ్యమంత్రికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ ప్రచారానికి బిసింగర్ మంగ్లీని ఆహ్వానించిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంగళవారం సినీ ఆర్టిస్ట్ "సింగర్ మంగ్లీ (సత్యవతి)ని వారి సోదరి ఇంద్రావతి లను హైదరాబాదులో కలిశారు. చోడవరం నియోజకవర్గంలో రాబోయే 2024 సాధారణ ఎన్నికలలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తరపున ప్రచారానికి ఆహ్వానించారు. 2024 ఎలక్షన్ లో విజయమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అలాగే అధికార ప్రతినిధిగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకుంటున్నారు. ప్రతిరోజు నియోజకవర్గ కార్యకర్తలతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ కార్యకర్తలకు మీకు నేనున్నాను అని భరోసా కల్పిస్తున్నారు. ప్రజలకు మంచి చేసే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మనందరం కష్టపడి పనిచేసి మళ్లీ 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు.

## 21న స్కిల్ డెవలప్మెంట్ పూర్వ విద్యార్థుల సమావేశం

### డిప్యూటీ సీఎం బూడికి ప్రత్యేక ఆహ్వానం

మాడుగుల, డిసెంబర్19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి శిక్షణ సంస్థ అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మ దిన సందర్భంగా ఉమ్మడి విశాఖ, తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో శిక్షణ పొంది ఉద్యోగాలు చేస్తున్న సుమారు 1000 మంది పూర్వ విద్యార్థుల సమావేశం విశాఖపట్నం హూడా చిల్డ్రన్స్ థియేటర్ లో ఈ నెల 21న ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అహ్వానితులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.శ్యాంప్రసాద్ మంగళవారం తారువ క్యాంపు కార్యాలయంలో ఆహ్వానించారు. ఆయన వెంట స్టేట్ మిషన్ మేనేజర్ ఎల్. ప్రసాద్ బాబు, జె.డి.ఎమ్ కళ్యాణి ఉన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నాల్గవ రోజు మోకాళ్ళపై నిరసన



చోడవరం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

చోడవరం మండల విద్యాశాఖ, సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని లేదా కనీసం ఉద్యోగులకు కూడిన సమానమైన సమాన వేతనం ([illegible]) అమలు చేసి వేతనాలు పెంచాలని కోరుతూ చేపట్టిన ఆందోళనలో భాగంగా నాల్గవ రోజు మంగళవారం పెన్ డౌన్ చేస్తూ మోకాళ్లపై కూర్చొని స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్స్ ను పరిష్కరించకపోతే 20 వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలియజేశారు. మండల ఆఫీసు సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు. సిఐటియు శ్రీనివాస్, మధ్యాహ్న భోజన పథక రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి తమ మద్దతు తెలిపారు.

## భోగాపురం యువగళం మహాసభకు అరకు నుండి భారీ జన సమీకరణ

### తరలి వెళ్లనున్న 6 వేల మంది టీడీపీ కార్యకర్తలు

అరకులోయ డిసెంబర్, 19, ప్రభాతవార్త



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ నేడు భోగాపురంలో నిర్వహించనున్న యువగళం ముగింపు మహాసభకు అరకు నియోజకవర్గం నుండి ఆ పార్టీ అరకు అసెంబ్లీ ఇన్చార్జి సివేరి దొన్ను దొర, పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ జనసమీకరణ జరుగుతుంది. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ అరకు అసెంబ్లీ అబ్జర్వర్ వాసంశెట్టి సత్య జన సమీకరణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్య విలేకరులతో మాట్లాడుతూ భోగాపురం లో జరిగే యువగళం ముగింపు మహాసభకు నారా లోకేష్ తో పాటు, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రానున్నట్లు తెలిపారు. ఈ సభ అత్యంత ముఖ్యమైనదని, చరిత్రలో నిలిచిపోయే విధంగా యువగళం ముగింపు మహాసభ జన సమీకరణ జరుగుతుందన్నారు. ధర్మం అధర్మం మధ్య జరిగే పోరాటమే నారా లోకేష్ నిర్వహించిన యువగళం మహాసభ అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను యువగళం మహాసభ ద్వారా నారా లోకేష్ ప్రజలకు తెలియపరిచే చైతన్యవంతం చేయనున్నారని తెలిపారు. కాగా భోగాపురంలో జరిగే ముగింపు సభకు ఒక్క అరకులోయ నియోజకవర్గం నుండి సుమారు 6 వేల రెండు వందల మంది పార్టీ కార్యకర్తలు నాయకులు తరలివెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. జన సమీకరణకు సంబంధించి పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జ్ సివేరి దొన్ను దొర, పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేకంగా మాట్లాడి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు తరలి వచ్చే ప్రజానీకాన్ని చూసి రాష్ట్ర ప్రజలు టీడీపీకి తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తారన్న నమ్మకం మాకు ఉందన్నారు. ఇప్పటివరకు జరిగిన యువగళం మహాసభలకు వచ్చిన స్పందనను చూస్తే టిడిపి గెలుపుపైన పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. కాగా మన్యంలో నెలకొన్న సమస్యలను యువగళం ముగింపు మహాసభ దృష్టికి తీసుకు వెళ్తామని ఈ సందర్భంగా అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి సివేరి దొన్ను దొర తెలిపారు. అరకు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడమే తమ ముందున్న లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పెదబయలు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, యువ నాయకుడు కిల్లో శ్యాం, టిడిపి అరకులోయ నియోజకవర్గం నాయకులు తుడుం సుబ్బారావు, కమిడి సుబ్బారావు, ధన్నేరావు, స్వామి, జగన్, ఒనాది, దండ పాడు రాము, గొల్లోరి సుబ్బారావు, వి బి లక్ష్మి, నీరజ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ ఆసుపత్రి పనులను పరిశీలించిన పురందేశ్వరి

గాజువాక, డిసెంబర్ 19,ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గ పరిధిలోని షీలానగర్ లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ పనులను భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం పరిశీలించారు. సుమారు 384 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన గుత్తేదారు సంస్థ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆమెకు వివరించారు. 400 పడకలు, విశాలమైన వాతావరణం, అండర్ గ్రౌండ్ మార్చురీ, పార్కింగ్, విజిటర్స్ హాలు తదితర నిర్మాణాలకు సంబంధించి వివరాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర,కాశీ విశ్వనాథ్, గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,కో కన్వీనర్ సోంబాబు, వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్, సురేంద్ర, రోహిణి,కట్టా పద్మ, భువనేశ్వరి, రమణ, శ్రీరామమూర్తి, జి.నాయుడు, మోహనరావు, సురేష్ పెద్ద అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మధ్య ఘనంగా సీఎం జగన్ ముందస్తు పుట్టినరోజు వేడుకలు

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి ఆధ్వర్యంలో సంబరాలు



అరకులోయ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

అరకులోయ మండలం యండపల్లివలస గ్రామంలోని నవజీవన నిరాశ్రిత పిల్లల సేవా కేంద్రంలో మంగళవారం స్వచ్ఛంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి ఆధ్వర్యంలో ఈనెల 21 వ తేదీన జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ముందుగా వేడుకలును ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా నవజీవన్ నిరాశ్రిత పిల్లల సేవా కేంద్రంలో శోభా సోమేశ్వరి బృందం చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తమ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పిల్లలకు భోజనాలు పెట్టి, బిస్కెట్లు చాక్లెట్లు, పంపిణీ చేశారు. హ్యాపీ బర్త్డే సీఎం సార్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ముందుగా చిన్నారుల మధ్య పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జగనన్న ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలన్నారు. రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికలలో వైసిపి పార్టీ విజయం సాధించి తిరిగి రాష్ట్రానికి జగనన్న ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఆ దేవుని ఆశీస్సులు జగనన్న పై ఉండాలని ప్రార్థించారు. పుట్టినరోజు వేడుకల్లో వైసీపీ సీనియర్ నాయకులు మండి లక్ష్మి, పాంగి సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

### అంగన్వాడీ ఆందోళనకు మావోయిస్ట్ పార్టీ మద్దతు : ఎబిబి స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్

పాడేరు, డిసెంబర్18, ప్రభాతవార్త

అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, అంగన్ వాడీలు చేస్తున్న ఆందోళనకు మా సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని మావోయిస్ట్ పార్టీ పిలుపు నిచ్చింది. వైఎస్ఆర్సీపీ జగన్ అధికారంలోకి రావడానికి ముందు రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి 2.65 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామి ఇచ్చారని అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ ను రద్దు చేస్తాననీ, అంగన్ వాడీలకు వేతనాల పెంపుదలతోపాటు ఇతర అలవెన్సులను అమలు చేస్తానని ప్రకటించారని కానీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచిపోయినా నేటికీ పై సమస్యలలో ఏ ఒక్క దానిని పరిష్కరించకపోగా నిరుద్యోగులు, ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా, అహంభావపూరితంగా, అసత్య ప్రచారాలతో, అణచివేత పద్ధతులలో కక్షపూరిత విధానాలతో పాలనను కొనసాగిస్తున్నారని ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ ఆరోపించారు. రాష్ట్రంలో అంగన్ వాడీలు, మినీ వర్కర్లు, హెల్పర్లు సుమారు 1లక్ష 6000 మంది ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తున్నారనీ అత్యంత తక్కువ వేతనాలతో, విపరీతమైన పని భారంతో అధికారుల బెదిరింపులు, వేధింపులకు గురవుతూ పని చేస్తున్నారనీ గత నాలుగున్నర సంవత్సరాలుగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ శాంతియుత పద్ధతులలో తమ నిరసనను తెలియజేస్తూ వచ్చారనీ కానీ ప్రభుత్వం వారితో చర్చలు నిర్వహించడానికి కూడా ఏనాడు సిద్ధపడలేదన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ 19 న్యాయమైన డిమాండ్లతో ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించి ఈ నెల 8 నుండి రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారనీ తప్పనిసరి పరిస్థితులలో మంత్రి ఉషా చరణ్ నాయకత్వం లోని మంత్రి వర్గం బృందం ప్రభుత్వం తరపున చర్చలు జరపడానికి ముందుకు వచ్చిందనీ ఆ చర్చల్లో అంగన్ వాడీల ముఖ్యమైన ఏ ఒక్క న్యాయమైన డిమాండ్ను పరిష్కరించడానికి సిద్ధం కాలేదనీ పైగా వారి డిమాండ్‌లలో ప్రధానమైన వాటిని పరిష్కరించినట్లుగా ప్రభుత్వం తరపున ఒక తప్పుడు ప్రకటనను విడుదల చేసి దుష్ప్రచారానికి పూనుకుని ప్రజల్ని పక్కదారి పట్టించాలని చూసిందనీ ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ ఆరోపించారు. తప్పనిసరి పరిస్థితులలో ఈ నెల 12 నుండి అంగన్ వాడీలు రాష్ట్రవ్యాప్తంగా ఐసీడీఎస్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసనలు తెలుపుతూ ఆందోళనకు దిగారన్నారు. తమ విధులను సంపూర్ణంగా బహిష్కరించారన్నారు. వీరి న్యాయమైన పోరాటానికి ప్రజలు, ప్రజా సంఘాలు, పార్టీల నుండి సంపూర్ణ మద్దతు లభించి ఆందోళన మరింత ఉధృతమైందన్నారు. అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి సిద్ధంగా లేని ప్రభుత్వం అందోళనను అడ్డుకొని అణచివేదానికి పూనుకున్నదనీ అందులో భాగంగా అంగన్ వాడీ కేంద్రాల తాళాలను బద్దలు కొట్టడం, బెదిరింపులకు దిగడం, అణచివేతలకు పాల్పడడం లాంటి పద్ధతులకు శ్రీకారం చుట్టిందనీ గణేష్ ఆరోపించారు. అంగన్ వాడీల డిమాండ్లతో పాటు రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరం కోరుతూ జరుగుతున్న ప్రజాఆందోళనలకు రాష్ట్రంలోని అన్ని వర్గాల, సెక్షన్ల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ వారి ఆందోళనలలో భాగం పంచుకోవాలని కోరుతున్నామని అలాగే ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష, కక్షపూరిత అణచివేత విధానాలను ఖండిస్తూ ఎక్కడికక్కడా వైఎస్ఆర్సీపీ నాయకులను నిలదీయాలనీ, గెరావ్ చేయాలని ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పిలుపు నిచ్చారు.

## నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులకు ఘన సత్కారం



పాడేరు,డిసెంబర్19, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జనసేనపార్టీ రూరల్ జిల్లా పాడేరు, అరకు నియోజకవర్గాల నుంచి ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికైన నాయకులకు జనసేనపార్టీ కార్యాలయంలో జనసైనికులు సమక్షంలో అరకు పార్లమెంట్ జనసేనపార్టీ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. డా.గంగులయ్య మాట్లాడుతూ జిల్లా ప్రధాన బాధ్యతలు స్వీకరించిన నాయకులకు పార్టీ బలోపేతానికి, నిర్మాణానికి తగిన బాధ్యతలు స్వీకరించాల్సి ఉంటుందని జనసేనాని సూచించిన మార్గదర్శకాలే పరమావధిగా శిత్తశుద్దితో పనిచేసి భవిష్యత్‌లో గొప్పస్తాయికి ఎదగాలని జనసేనపార్టీ పాడేరు నియోజకవర్గంలో గెలిచేందుకు అహర్నిశలు శ్రమించి ప్రజామోదం పొంది కచ్చితంగా పాడేరు నియోజకవర్గం జనసేనాని గిఫ్ట్‌గా అందించాలన్నారు. పలువురు మండల నాయకులు జనసైనికులకు బావిష్యత్ కార్యాచరణపై దిశ నిర్దేశం చేశారు.రూరల్ జిల్లా పాడేరు నియోజకవర్గ స్థాయిలోను ఉపాధ్యక్షులుగా కిట్లంగి పద్మ,కార్యదర్శి, ఉల్లి సీతారామ్,సంయుక్త కార్యదర్శి కిల్లో రాజన్, అలాగే అరకు నియోజక వర్గం నుంచి కార్యదర్శిగా బంగరు రాందాస్, సంయుక్త కార్యదర్శిగా కొన్నేడి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైన విషయం తెలిసిందే.

## చంద్రబాబుపై ఎవరు అనుచిత వ్యాఖ్యలు చేసిన సహించేది లేదు




### అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, డిసెంబర్19,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవ్వరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే పార్టీ క్రమ శిక్షణా తప్పిన సహించేది లేదు అని అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యాయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీ అండగా ఉంటుందని పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర వల్ల తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని వైసీపీకి ప్రజా వ్యతిరేకత పెరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అరకు పార్లమెంట్ ప్రెసిడెంట్ కిడారి శ్రావణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

## గిరిజన విద్యార్థుల సమక్షంలో జగన్ జన్మదిన వేడుకలు

పాడేరు,డిసెంబర్19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈ ఏడాది గిరిజన విద్యార్థుల సమక్షంలో నిర్వహించుకోవాలని ఆయనే స్వయం గా భావించారని ఐటీ, భారీ పరిశ్రమల శాఖా గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చింతపల్లి పర్యటన రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షించేందుకు వచ్చిన ఆయన ఆశ్రమ పాఠశాల వద్ద మీడియాతో మాట్లాడుతు జగన్మోహన్ రెడ్డి గిరిజన విద్యార్థుల మధ్య తన జన్మదిన వేడుకలను జరుపుకోవడానికి ఈనెల 21న చింతపల్లి వస్తున్నారని వెల్లడించారు. గత ఏడాది ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ ఎడ్యుకేషన్ ప్రవేశ పెడుతూ జరిగిందన్నారు. గతేడాది ఐదు లక్షల మంది పిల్లలకు ఆరు కోట్ల విలువైన ఈ ట్యాబ్‌లు అందించామని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా డిజిటల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా పిల్లలు అందరికీ ట్యాబుల పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ముఖ్యంగా తన తన జన్మ దినోత్సవాన్ని గిరిజన విద్యార్థులు జరుపుకోవాలని ఈ కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అందులో భాగంగానే తొలిసారిగా గిరిజనులకు ట్యాబులు అందజేయాలని ఆలోచన చేశారని ఇక్కడ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో ఆయన ఇంట్రాక్ట్ అయి ట్యాబులు అందజేసి ఇక్కడే జన్మదిన వేడుకలు జరుపుకున్నట్లు వెల్లడించారు. సీఎం పర్యటన ఏర్పాట్లకు సంబంధించిన కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని చెప్పారు. 60 వేలకు పైగా తరగతి గదులను డిజిటలైజ్ చేస్తూ ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

### ప్రతి తరగతి గదికి ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్...

అమర్నాథ్ ఇంకా మాట్లాడుతూ రూ.లక్ష 50వేలు విలువైన ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్‌ను ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. డిజిటల్ విద్యను అందించాలని ఉద్దేశంతో ఈ ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని గుడివాడ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సు మి త్ కుమార్,ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎ పీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.టి.నరసింగరావు,తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో చురుగ్గా సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లు

### హెలిప్యాడ్‌ను పరిశీలించిన మంత్రి అమర్నాథ్, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, డిసెంబర్19, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 21న చింతపల్లి రానున్న నేపథ్యంలో ఆ పర్యటన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఐటి, భారీ పరిశ్రమల శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్, పాడేరు శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేందుకు నిర్మిస్తున్న హెలిపాడ్ నిర్మాణ పనులను, సభ స్థలాన్ని పరిశీలించారు. పర్యటన సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా చూడాలని మంత్రి అమర్నాథ్ అధికారులకు ఆదేశించారు. ఏర్పాట్లకు సంబంధించిన పనులు ఎంతవరకు వచ్చాయన్న విషయాన్ని కలెక్టర్ సుమిత్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. చింతపల్లిలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ట్యాబులు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరసపాడు గ్రామానికి కనీస సదుపాయాలు కల్పించాలి

### వికసిత్ భారత్ సంకల్పయాత్రలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొత్తపల్లి గీత డిమాండ్



పాడేరు,డిసెంబర్19, ప్రభాతవార్త

హుకుంపేట మండలంలోని సరసపాడు గ్రామానికి కనీస సౌకర్యాలు కల్పించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొత్తపల్లి గీత అన్నారు, మంగళవారం హుకుంపేట మండలం సరసపాడు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రతీ గ్రామానికి త్రాగునీరు, రహదారులు, వన్ దన్ వికాస కేంద్రాలు,ప్రధాన మంత్రి అవాస్ యోజన గృహ నిర్మాణాలు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా మంజూరు చేస్తున్నారు అని అలాగే ఉచిత విద్యుత్ సరఫరా 200 యూనిట్లు ఇస్తున్నారు అని నేడు రాష్ట్రంలో జరిగే ప్రతీ పనికి నిధులు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం నుండి వస్తున్నాయి అని అలాగే కరోనా సమయంలో నుండి ఇప్పటి వరకు 5 కేజ్ ల బియ్యం సరఫరా చేస్తున్నారని అది కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్ వేసుకుని పంపిణీ చేస్తుంది అని రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు కూడా నిర్వర్యమయ్యాయి నేడు గ్రామ పంచాయతీలో నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటున్నారని ఆమె విమర్శించారు. ఈ సందర్భంగా టిబి పేషంట్లు కు కిట్లు పంపిణీ గీత పంపిణీ చేశారు, అనంతరం డ్రోన్ ఎగుర వేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామానికి పాఠశాల నిర్మాణం చెయ్యాలని, మరో ఉపాధ్యాయులను వెయ్యాలి అని జలజీవన్ మిషన్ ద్వారా నీటి సరఫరా చెయ్యాలి అని జలజీవన్ మిషన్ ద్వారా పైపులు అమర్చారు గానీ ట్యాంకు పెట్టలేదని గ్రామస్తులు వాపోయారు. కొత్తపల్లి గీత సంబంధించిన వివరాలు ఇస్తే జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసి సమస్యలు పరిష్కరించటానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సల్లా రామకృష్ణ, జిల్లా కార్యదర్శి చినతల్లి, మండల అధ్యక్షుడు గసన్న, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండబాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తంగుల సత్యవతి, వికసిత్ భారత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

పాడేరు, డిసెంబర్19, ప్రభాతవార్త

హుకుంపేట మండల తహశీల్దార్‌పై తీగలవలస పంచాయితీ సర్పంచ్, అతని కుమారుడు దాడి చేయడాన్ని ఏపీఆర్ఎస్ఎ అల్లూరి సీతారామరాజు జిల్లా రెవిన్యూ అసోషియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నదనీ ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు బమ్మిడి చిన్నికృష్ణ, కార్యదర్శి వి.త్రినాథ్ రావు నాయుడు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇసుక తవ్వకాలకు అనుమతి యివ్వాలని వత్తిడి చేస్తూ హుకుంపేట మండల తహశీల్దార్‌కు భయభ్రాంతులకు గురిచేసిన సదరు తీగలవలస సర్పంచ్ మరియు కుమారునిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలకు ఎవ్వరు పాలుపడిన ఎంతటి శక్తి వంతులైన సహించేది లేదని అటువంటి వారిపై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకుని వారిని అరెస్టు చేసే వరకు ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ప్రజలకు రెవిన్యూ సర్వీసులు సక్రమంగా అందించేందుకు రెవిన్యూ సిబ్బంది నిరంతరం పనిచేస్తుంటారని అటువంటి వారిపై నిబందనలకు వ్యతిరేకముగా పనిచేయమని భయభ్రాంతులకు గురిచేసి పనిచేయించాలనుకోవడం అవివేకమన్నారు. హుకుంపేట మండల తహశీల్దార్ పై జరిగిన దాడి ఘటనపై సత్వరమే స్పందించిన జిల్లా కలెక్టర్‌కు ఏపిఆర్ఎస్ఎ యూనియన్ అల్లూరి జిల్లా శాఖ ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం సభని బీజేపీ శ్రేణులు అడ్డుకోవాలి: పాడేరు డివిజన్ బీజేపీ నేతలు పిలుపు

పాడేరు, డిసెంబట్19, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎస్సి ఎస్టీ 26 పథకాలను రద్దు చేసి చింతపల్లిలో మరోసారి మైనింగ్ దోచుకోడానికి వస్తున్నారా అని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వర రావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, సల్లా రామకృష్ణ మంగళవారం పాడేరులో పాత్రికేయులు సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సి ఎస్టీ 26 పథకాలను రద్దు చేసి, సబ్ ప్లాన్ నిధులు కూడా దోచుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన ప్రాంతాల్లో పర్యటన ఎలా వస్తారని, నేడు గ్రామ పంచాయతీ నిధులు దోచుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో జలజీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరు కావడం లేదని అదే విధంగా చింతపల్లి మండలం పేద బరడ పంచాయతీలో తెరపల్లి గ్రామంలో అక్రమంగా మైనింగ్ ద్వారా ముఖ్యమంత్రి దగ్గర బంధువులు మైనింగ్ చేస్తున్నారని వారు ఆరోపించారు. ఆ గ్రామంలో వందల ఎకరాల భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకుని వైసీపీ ప్రభుత్వం మైనింగ్ చేస్తుందని ఆ గ్రామంలో కొందరు పొల్యూషన్ వల్ల గ్రామంలో దాని ద్వారా పలువురు మరణించిన తర్వాత కూడా మైనింగ్ ఆగడాలు ఆగడం లేదు అని వారు ఆరోపించారు. వెంటనే తెర పల్లి గ్రామ సమీపంలో తక్షణమే మైనింగ్ ఆపాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చింతపల్లి పర్యటనను అడుకుంటామనీ బీజేపీ కార్యకర్తలు సీఎం సభను అడ్డుకోవాలని అని వారు కార్యకర్తలుకు నాయకులుకు పిలుపునిచ్చారు.



## రామానుజన్ గణితం ప్రతిభా

### పరీక్షల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

పాయకరావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతభా పాటవాలను వెలికి తీసేందుకు వీలుగా రామచంద్రపురం రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతియేటా నిర్వహించే రామానుజన్ గణిత ప్రతిభా పరీక్షలలో స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల్లో చదువుతున్న ఇరువురు విద్యార్థులు జిల్లా స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేసారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు వీలుగా రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహించిన రామాను ఈ ప్రతిభా పరీక్షల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు మాచినేని అపూర్వ(7వ తరగతి),ముత్యాల విశ్రుత్(4వ తరగతి) జిల్లా స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఈ పరీక్షలు రెండు స్థాయిలలో నిర్వహిస్తరని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం సెప్టెంబర్ 24న ప్రథమ స్థాయిలో విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ప్రథమ స్థాయిలో అర్హత సాధించిన విద్యార్థులు ద్వితీయ స్థాయికి ఎంపిక అవుతారని,ఇందులో ఎంపికైన విద్యార్థులకు నవంబర్ 19న రామానుజన్ 34వ జాతీయ గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించినట్లు ఆ విద్యా సంస్థల సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలియచేసారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## విద్యా దానాన్ని మించిన దానం మరొకటి లేదు

### ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ -ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన దేవరపు లోవరాజు ట్రస్ట్ సభ్యుల దాతృత్వం ప్రశంసనీయం

పాయకరావుపేట డిసెంబర్ 19, ప్రభాతవార్త



అన్ని దానాల కంటే విద్యా దానాన్ని మించిన దానం మరొకటి లేదని ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, రాష్ట్ర బిజెపి నాయకులు తోట నగేష్ అన్నారు. టిడిపి నాయకులు దేవవరపు వెంకట రావు అధ్యక్షతన మండలంలోని పాల్తేరులో దివంగత దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు అధ్వర్యంలో మంగళవారం జరిగిన సేవా కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బిజెపి నాయకులు తోట నగేష్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు కట్టా శ్రీనివాస్‌ల సమక్షంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాది దేవరపు రాంబాబు తన తండ్రి దివంగత లోవరాజు స్మారకార్థం ట్రస్ట్ ఏర్పాటు ద్వారా సరస్వతి పుత్రులకు దాతృత్వ సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిటిసి మాకినీడి చిట్టిబాబు, టిడిపి నాయకులు యాళ్ల వరహాలు బాబు, చిక్కాల శ్రీను, జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గోనెల సత్తిబాబు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరపు రఘు ప్రభృతులు తమ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు తన తండ్రి దేవవరపు లోవరాజు జ్ఞాపకార్థం ట్రస్ట్ సభ్యుల దాతృత్వంతో పాల్తేరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొంకిపూడి రాచకొండ, కడింపల్లి సత్తిబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం ముగింపు సభను విజయవంతం చేద్దాం

శృంగవరపుకోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త



జిల్లాలోని భోగాపురం మండలం పోలిపల్లిలో ఈ నెల 20వ తేదీన జరగనున్న లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేసేందుకు పెద్దఎత్తున టీడీపీ, జనసేన శ్రేణులు తరలిరావాలని ఎస .కోట నియోజకవర్గ టీడీపీ, జనసేన పార్టీ ఇన్‌చార్జిలు, మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి, వబ్బిన సత్యనారాయణలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పోలిపల్లిలో బహిరంగ సభ ప్రారంభం కానుందని అందువల్ల ఎస్.కోట మధ్యాహ్నం 12 గంటలకు టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తరలి వెళ్ళేందుకు సిద్దంగా ఉండాలని తెలిపారు. టీడీపీ, జనసేన శ్రేణులను తరలించేదుకు పలు వాహనాలను ఏర్పాటు చేశామని తెలిపారు. యువగళం ముగింపు సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ, లోకేష్‌బాబులు పాల్గొంటారని ఒకే వేదికపై టీడీపీ, జనసేన పార్టీల అధినేతలు నాయకుల కలయికతో అది పెద్ద పండుగ వాతావరణం నెలకొంటుందని ఈ సభతో వైసిపి పార్టీకి ముచ్చెమటలు పట్టడం ఖాయమని తెలిపారు. అందువల్ల సభను విజయవంతం చేసేందుకు టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీల ఇన్‌చార్జిలు కోళ్ళ, వబ్బిన తెలిపారు.

## సీఎం బర్త్‌డే ఘనంగా జరపండి : డిప్యూటీ సీఎం

సాలూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి వై.ఎస్.జన్మదినం దినం సందర్భంగా ఘనంగా జరిపి పలు సేవ కార్యక్రమాలు చేయాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి స్థానిక విలేకరులకు ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఇందులోని వివరాలు ఆయన మాటల్లో సీఎం జగన్ పుట్టినరోజు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుగుతుందని పార్టీ పిలుపు మేరకు ఈ నెల 21 గురువారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు అందులో భాగంగా నియోజకవర్గ వైఎస్సార్‌సిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, జడ్పీటీసీలు, జెసిఎస్ కన్వీనర్లు, కోఆర్డినేటర్లు, గృహ సారధులు, వైఎస్సాఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పుట్టినరోజు వేడుకలు నిర్వహించి దాంతో పాటుగా పలు సేవా కార్యక్రమాలు చేయాలని పేర్కొన్నారు.

## నగరపాలక సంస్థలో బడ్జెట్ సమావేశం

విజయనగరం, అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త



అందరి సహకారంతో నగరానికి మరింత దిశగా పయనింపజేసేందుకు కృషి చేస్తున్నామని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. మంగళవారం నగరపాలక సమావేశ మందిరంలో 2024-25 వార్షికబడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు 158.75 కోట్ల రూపాయలతో పొందుపరిచిన అంశాలను సభలో ప్రవేశ పెట్టారు. అన్ని ఖాతా పద్దుల కింద సాధారణ, మూలధనంల రాబడి 107,01,02,789 రూపాయలకు గాను మొత్తం ఖర్చు 158,75,66,360 రూపాయలకు గాను ముగింపు నిల్వ 15,47,81,260కు అంచనా వేశారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను నగరాభివృద్ధికి శతశాతం ఖర్చు చేసేవిధంగా ప్రయత్నిస్తామని ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్ పేర్కొన్నారు. ముందు బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాలపై చర్చించారు. 24,25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రజారంజికంగా ఉందని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. నగరాభివృద్ధికి, మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ సుమారు 158 కోట్ల రూపాయలతో బడ్జెట్ రూపొందించడం గొపప విషయమన్నారు. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కన్నా పది కోట్ల రూపాయలు అధికంగా ప్రవేశపెట్టామన్నారు. 12 కోట్లతో రోడ్లు, 15వ ఆర్థిక సంఘం అభివృద్ధి పనులు, కోటి రూపాయల సచివాలయ భవన నిర్మాణానికి, కోటి యాభై లక్షల పట్టణ సుందరీకరణకు ఆరు కోట్లతో మురుగుకాల్వలు కల్వర్ట్ నిర్మాణానికి, జంక్షన్ లైటింగ్, కోటి యాభై లక్షల వివిధ పార్కుల్లో క్రీడా సామా గ్రిని అమర్చేందుకు 80 లక్షలతో సామాజిక మరుగుదొడ్లు, రెండులక్షల యాభై వేలతో పైపులైన్ల పనులు, గడపగడపకు గుర్తించిన పనులకు, కోటి రూపాయలతో సామాజిక భవనాలు నిర్మాణాలు, 75 లక్షలతో ఎస్.సి, ఎస్.టి పనులకు, కోటి రూపాయలతో బోర్‌వెల్స్ నిర్మాణం, కోటి యాభై లక్షలతో చెరువుల అభివృద్ధికి వంటి పనులు కోసం బడ్జెట్ కేటాయించామన్నారు. గుజ్జల నారాయణరావు మాట్లాడుతూ నామినేషన్ పద్ధతిలేకుండా టెండర్లు ఆమోదించకూడదన్నారు. టెలికం సంస్థ నుంచి నగరపాలక సంస్థకు రావాల్సిన ఆదాయంపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, మరో డిప్యూటీ మేయర్ ముచ్చు లయయాదవ్, అధికారులు పాల్గొన్నారు.

## సిఎంబిఎస్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త



విజయనగరం పట్టణంలో స్టేట్‌బ్యాంకు మెయిన్ బ్రాంచి దరి ఉన్న సిమ్స్ మెమోరియల్ బాప్టిస్టు చర్చిలో క్రిస్మస్ వేడుకలు సిమ్స్ చర్చి సెక్రటరీ ఆర్.ఎస్.జాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు సహాయ సహకారాలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర పాల్గొన్నారు. ముందుగా కేకు కట్ చేసి వేడుకలను జరిపారు. అనంతరం మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కెమిల్ సర్వీసెస్ చేయించారు. క్రిస్మస్ గ్రీటింగ్స్ కూడా సంఘ సభ్యులకు తెలియజెప్పారు. ఆమె ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు నా విద్యాభ్యాసం క్రిస్టియన్స్ స్కూల్ జరిగిందన్నారు. క్రిస్టియన్స్ మిషనరీ స్కూల్ ప్రేమ, దయ, ఇతరులకు సహాయం చేసే గుణం క్రైస్తవులకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవరల్ డాక్టర్ వై.ప్రభాకర్, సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.జాన్, జడ్పీ సీఈఓ రాజకుమార్, సిమ్స్ మిషనర్ ఆశాజాన్, వాసు, జగదీష్, అభిరాం సిమ్స్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యులు ఆత్మీయకలయిక

విజయనగరం అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త



విజయనగరం స్థానిక డీమార్ట్ ఎదురుగా ఉన్న లాంస్యం సర్వారాయ విహార్‌లో గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరంలో ఉన్న వైద్యులు అందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉత్తరాంధ్రలో ఉన్న ఆర్ఎంపి వైద్యులందరూ ఒకచోటకు చేరి యోగక్షేమాలను కుశల ప్రశ్నలు వేసుకుని సరదాగా, ఆనందంగా గడిపారు. అనంతరం ఆటపాటలతో సమ్మేళనం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జ్యోషి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు తెలంగాణ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏ పార్టీ అయితే గుర్తింపు ఇస్తుందో వారికి మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గెద్ద చిరంజీవి, కార్యదర్శి కోట్ల పైడిరాజు, కోశాధికారి ఉమాశంకర్, సహాయ కార్యదర్శి మమ్ముల తిరుపతిరావు, రాజాం డివిజన్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నా

## వరుస ప్రమాదాలతో ప్రజలు హడల్

గరుగుబిల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలో వరుస రోడ్డు ప్రమాదాలతో హడలిపోతున్నటువంటి వాహనదారులు రక్తపు మడుగుగా మారుతున్న రహదారులు గతంలో ఎన్నడూ ఇంతటి భయంకరమైన దారుణమైన ప్రమాదాలు ఈ మండలంలో జరిగిన ఉండలేదని వాహనదారులు వాపోతున్నారు. అయితే పార్వతీపురం నుంచి విశాఖపట్నం వెళ్ళి రహదారి పారిది వద్ద మరమ్మతులకు గురి కావడంతో భారీ వాహనాలు పాలకొండ నుంచి పార్వతీపురం మార్గం వైపు మరలించడంతో వాహనదారులు ఈ భారీ వాహనం చూసి బెంబేలెత్తిపోతున్నారు. బతుకు తెరువు కోసం ఆటలో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న వాహనదారులు బారీ వాహనాలు చూసే గుండెను అరచేతిలో పెట్టుకుని వాహనాలను నడపాలిస వసో_ందని, గుంతలమయమైన రహదారులు వలస ప్రమాదాలు జరుగుతుందని వాహనదారులు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు రోడ్లులో ఏర్పడిన గుంతలను పూడ్చే విధంగా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్న భారీ వాహనాలు వచ్చేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలు గమనించకుండా వాహనాలను అదిగమించేందుకు వేగంతో వెళ్ళి ప్రమాదాలు జరిగేందుకు కారకలవుతున్నారని వాహనదారులు భయపడుతున్నారు. ప్రమాదాలు నివారించేందుకు పోలీస్ యంత్రాంగం రాత్రివేళలో పెట్రోలింగ్ వెహికల్స్ ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె తప్పదు

కురుపాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారించే వరకు నిరవధిక సమె ్మ చేస్తామని అంగన్వాడీలు ఉన్నారు. మంగళవారం కురుపాం ఐసిడిఎస్ కేంద్రం పరిధిలోగల కురుపాం జియ్యమ్మవలస మండలాలకు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు చేస్తున్న సమ్మెలో భాగంగా వంట ఓర్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో కనీసం చలనం లేకపోవ డం విచారించదగ్గ విషయమని అంగన్వాడీ నాయకులు పి.సరోజ, సరళ తదితరులు ప్రసంగించారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినప్పటికీ తమ సమస్యలను నెరవేరే వరకు తమ ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. తాము సమ్మెలో ఉన్నపుడ్డు తమ కేంద్రాలకు వెళ్లి తాళాలు పగులగొట్టడం ప్రభుత్వం నిరంకుశ పాలన అర్థమవుతుందని వారన్నారు. తమ సత్తా ఏమిటో త్వరలో చూపిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 22న సర్వసభ్య సమావేశం

గరుగుబిల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఈ నెల 22న ఎంపిడి జి.పైడితల్లి నిర్వహించనున్నట్లు మంగళవారం తెలిపారు. ఎంపిపి ఉరిటి రామారావు అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండల సభ్యులు, సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు. మండల అధికారులు హాజరు కాకపోతే తగు చర్యలు నిమిత్తం జిల్లా అధికారులకు నివేదిస్తామని ఆయన హెచ్చరించారు.

## వైనాట్ పులివెందుల

పార్వతీపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



వై నాట్ పులివెందుల, ఈ సారి పులివెందులలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని మాజీ మంత్రి నక్క ఆనంద్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయ్‌చంద్ర ఇంటి వద్ద జరిగిన విలేకర్ల సమావేశంలో ఆనంద్‌బాబు మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు కార ్యక్రమానికి పార్వతీపురం నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశంపార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ వైసిపి ప్రభుత్వం లోకేష్ యువగళం పాదయాత్రను ఆపాలని ఎన్ని కుట్రలు కుత్రంతాలు పన్నిన విజయవంతంగా పాదయాత్రను ముగించుకుని జగన్మోహన్‌రెడ్డిని శాశ్వతంగా తరిమికొట్టడానికి ప్రజా గళాన్ని రేపు నిర్వహించబోతున్నామన్నారు. పాదయాత్రలు ఈ ప్రభుత్వం లోకేష్‌ని ఎన్ని ఇబ్బందుల గురి చేశారో ప్రజలు గమనించారని అందుకే ప్రజలు తెలుగుదేశానికి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నారన్నారు. రెండు నెలలు పాదయాత్రనైతే ఆపగలిగారుగాని ప్రజల్లో ఉన్న స్పందన మాత్రం ఆపలేకపోయారన్నారు. లోకేష్ పాదయాత్రను ముగించుకుని టీడీపీ శ్రేణులు నూతన ఉత్తేజాన్ని నింపారన్నది వాస్తమని, ఆయన దీక్ష దక్షతతో మరో నలభై ఏళ్ళ పార్టీ నాయకత్వానికి డోకా లేదని భరోసా ఇచ్చారనా న్నరు. తమ అధినాయకుడు చంద్రబాబు నాయుడుపై లేని పోని కేసులు పెట్టిన అవి ఏవి సరైనవి కావని చిత్తు కాగితాలతో సమానమని, అదే సమయంలో జగన్మోహన్‌రెడ్డి 12 కేసుల్లో సిబిఐ చార్జీషీట్ దాఖలైన చరిత్ర అని అన్నారు. నియోజవర్గ ఇన్‌చార్జి విజయ్‌చంద్ర మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ముగింపు కార ్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు పార్టీ శ్రేణులు పాల్గొని తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బర్నాల సీతారాం, రవి, పి.ఎస్ఎస్ మాస్టార్ తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల బిక్షాటన

గజపతినగరం, డిసెంబర్ 19 ప్రభాతవార్త




తమ సమ్మెలో భాగంగా మంగళవారం అంగన్వాడీలు గజపతినగరం పురవీధుల్లో దుకాణాలు వద్ద బిక్షాటన చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. తమ నిరవధిక నిరసన శిబిరం ఉంచి జాతీయ రహదారి పొడవున ర్యాలీ చేపట్టి, ప్రతి దుకాణం వద్ద రోడ్డు పైన బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు వి.లక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకుండా దొడ్డి దారిన సమ్మెను విచ్ఛిన్నం చేసి ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. తమ హక్కుల సాధనకే పోరాడుతున్న తమపై ఉక్కుపాదం మోపడం ప్రభుత్వానికి తగదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కాకపోతే అంగన్వాడీలకు బిక్షమెత్తుకునే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షుడు సుభాషిని, కార్యదర్శి జ్యోతి, సక్కార్ నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు గ్రామ సచివాలయాలు ఆకస్మిక తనిఖీ

మెంటాడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మెంటాడ మండలంలోని కొంపంగిలో రైస్‌మిల్లును ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినగ్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ఎలా జరుగుతందో పరిశీలించారు. అనంతరం మండలంలోని ఉద్దంగి, కొంపంగి, మీసాలపేట గ్రామాల్లో సచివాలయాలను పరిశీలించారు. ఆయన మెంటాడ తహశీల్దార్ రామకృష్ణతో కలిసి మండలంలోని పర్యటించారు. సక్రమంగా దాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని అధికారులను కోరారు. అనంతరం సచివాలయాలను సందర్శించి, సిబ్బంది ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.

## నాటుతుపాకీ తయారీ దారుని అరెస్టు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఎల్.కోట మండలం గొలజాం గ్రామంలో నాటు తుపాకీలు తయారు చేస్తున్న ముసినాన కన్నబాబు అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసుల సమాచారంతో ఎల్.కోట మండలం గొలజాం గ్రామానికి చెందిన కన్నబాబు నాటుతుపాకీలు తయారు చేస్తున్నట్లు సమాచారం తెలియడంతో హుటాహుటీన ఆయన ఇంటి వద్దకు వెళ్ళి ఎల్.కోట ఎస్.ఐ ఎం.ముకుందరావు, సిబ్బంది నాటుతుపాకీ తయారు చేస్తున్న సామాగ్రిని స్వాదీనం చేసుకున్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్టు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఇతర రాష్ట్రాలకు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు ముద్దాయిలను విజయనగరం జిల్లా టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే... విజయనగరం టూటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ ఎన్.హెచ్.విజయనందంకు ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా అవుతుందని వచ్చిన సమాచారం మేరకు టూటౌన్ ఎస్.ఐ జి.రాజేష్ వారి సిబ్బందితో కలిసి విజయనగరంలో గిరిజన యూనివర్శిటీ దగ్గరకు ఉదయం 7 గంటలకు వెళ్ళగా అక్కడ నలుగురు వ్యక్తులు గంజాయితో పట్టుబడ్డారు. వారిని విచారించగా గంట్యాడ మండలం చినమానాపురం చెందిన పాశల రాజేష్, సముతోగణేష్, విశాఖ ఆటోనగర్ వద్ద రైల్వే సమీపంలో వీరు గంజాయి అక్రమ రవాణా జరుగుతున్న విషయాన్ని పోలీసులు నిఘా ఉంది. ఈ మేరకు ఈ నలుగురు వ్యక్తులు విజయనగరం నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా చేస్తుంటారని పోలీసులు వద్ద చెప్పడం జరిగింది. వారి వద్ద నుంచి ఐదు కేజీల గంజాయి నాలుగు మొబైల్ మోటారు సైకిల్‌ను స్వాదీనం చేసుకున్నార. టూటౌన్ సర్కిల్ ఎన్.హెచ్.విజయనంద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రఘురాజు తిరుమల పాదయాత్ర అమోఘం : మంత్రి రోజా

శృంగవరపుకోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మరోకసారి సీఎం కావాలని దృడ సంకల్పంతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నిర్వహిస్తున్న తిరుమల పాదయాత్ర అమోఘమని రాష్ట్ర పర్యాటకశాఖ మంరతి ఆర్కే రోజా తెలిపారు. మంగళవారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రఘురాజు పాదయాత్ర కొనసాగుతున ఏన నేపథ్యంలో మంత్రి రోజా ఎమ్మెల్సీ రఘురాజును కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ సీఎం జగన్ కోసం, పార్టీ అధికారంలోకి రావడం కోసం ఎమ్మెల్సీ రఘురాజు తిరుమలకు పాదయాత్ర చేయడం హర్షణీయమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రఘురాజు తిరుమలకు పాదయాత్ర చేయడం హర్షనీయమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మల్లి వైసిపి పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్లు, వైసిపి నాయకులు, ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధారాజు, ఎస్.కోట ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త 25 Glorious years

## పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ భరోసా : ఎమ్మెల్యే

గజపతినగరం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



పేదల ఆరోగ్యానికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం భరోసా కల్పిస్తుందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పల నర్స య్య అన్నారు. గజపతినగరం సచివాలయం 1లో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐదు లక్షల రూపాయల వరకు ఉన్న పరిమితిని 25 లక్షలు రూపాయలకు పెందుల చేయడం ఎంతో మందికి మేలు చేస్తుందన్నారు. ఖరీదైన కార్పరేట్ వైద్యాన్ని సైతం పేద ప్రజానీకానికి అందుబాటులోకి తమ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు వైద్య రంగానికి కల్పించని ప్రాధాన్యత, తమ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఒక డాక్టర్‌తో నడిచే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇద్దరు డాక్టర్లు సేవలు అందుబాటులో తెచ్చామన్నారు. గజపతినగరంలో 30 పడకల సామాజిక ఆసుపత్రిస్థాయిని వంద పడకల స్థాయికి తీసుకెళ్ళమని, దీంతో ఈ ప్రాంత ప్రజలకు వైద్య పరంగా మరింత ఉత్తమైన సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా గజపతినగరం మండలంలో 7532 మందికి లబ్ది చేకూరిందన్నారు. వీరి వైద్యానికి ప్రభుత్వం 143 కోట్ల 61 లక్షల రూపాయలు ప్రైవేటు ఆసుపత్రులు చెల్లించడం జరిగిందన్నారు. పేదల ఆరోగ్యంపై జగన్మోహన్‌రెడ్డి అత్యంత శ్రద్ద చూపుతున్నారని అన్నారు. అనంతరం ఆయన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పీటీసీ గార తవుడు, సర్పంచ్ నరవ కొండమ్మ, వైస్ ఎంపిపి కర్రిదేవి, సర్పంచ్ బెల్లానత్రినాధరావు, ఉప సర్పంచ్ మండల సురేష్, కర్రి రామునాయుడు, ఎంపిటిసి కర్రి కళావతి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, రేగ సురేస్, కర్రీ నానాజీ, వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణారెడ్డి, ఎంపిడివో కె.కిశోర్ కుమార్, తహశీల్దార్ ఎం.అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మహిళలకు ఆరోగ్యం

విజయనగరం అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త



క్రీడలతో మానసిక శారీరక ఆరోగ్యం వస్తుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలో గాంధీపార్క్‌లో రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు ఫిట్‌నెస్ అవసరమని అందుకోసం వ్యాయామ చేయాలని క్రీడలు ఆడుతూ ఉండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మహిళా పోటీలను మహిళ పార్కునందు ఏర్పాటు చేశారు. ఆటల వలన క్రీడా స్ఫూర్తితో పాటు వినోదం కలుగుతుందని మానసికంగా దృడంగా ఉండేందుకు క్రీడల దోహదం చేస్తాయన్నారు. రాష్ట్రం ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రూపొదించినట్లు తెలిపారు. 15 ఏళ్ల పైబడిన వారంతా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళసాధికారిత కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. డిప్యూటీ మేయర్ శ్రావణి మాట్లాడుతూ నిర్వహిస్తున్న క్రీడల్లో ఎనిమిది జిల్లాల నుంచి మహిళలు విచ్చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ హాస్మిఫరీణ, డిప్యూటీ యాదవ్ లయయాదవ్, ఎ.ఎంసి చైర్మన్ శశిబార్గవి కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## వంటావార్పు చేస్తూ అంగన్వాడీలు నిరసన

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని గత ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు మంగళవారం వంటావార్పు చేస్తూ నిరసనలు తెలిపారు. ఈ మేరకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు శిబిరం వద్దనే వంటలు చేసి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు చేపడుతున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్న ఏపి గిరిజన సంఘం నాయకులు మండంగి రమణ, కోలక అవినాష్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయపరమైన కోరికలు ప్రభుత్వం నేరవేర్చాలని చేపట్టిన నిరవధిక సమ్మె వారం రోజులు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో భద్రగిరి ఐసిడిఎస్ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సంఘం అధ్యఓఉరాలు కస్తూరి, గిరిజన సంఘం నాయకులు మండంగి సన్యాసిరావు, శంకరరావు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## గనివాడలో సచివాలయం ఇతర ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

లక్కవరపుకోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలో గనివాడ గ్రామంలో మంగళవారం పలు ప్రభుత్వ భవనాలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు. వీటిలో సచివాలయం భవనం, రైతుభరోసా కేంద్రం వెల్నస్ సెంటర్‌లు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలుక చేరువ చేయడం లక్ష్యంగా జగనన్న సచివాలయ వ్యవస్థను స్థాపించారని అలాగే రైతు బాగుంటేనే రాష్ట్ర బాగుంటుందని జగనన ్న సమ్మార్ కాబట్టి అన్నదాతలకు నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తూ రైతు భరోసా కేంద్రాలకు ఏర్పాటు చేశారని వీటి ద్వారా పంట రుణాలు, విత్తనాలతో సహా రైతులకు అవసరమైన సేవలను వీటి ద్వారా అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా పేదలందరికీ ఆరోగ్యభరోసా కల్పించడానికి గ్రామాలు, పట్టణాలలో, ఎరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రజలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఆరోగ్య సంబందిత పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా విలేజ్ హెల్త్ క్లినిక్ (విహెచ్‌సి) వైద్య శిబిరాలు ప్రవేశ పెట్టారని కొనియాడారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలేదన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గనివాడ గ్రామంలో ఏర్పాటు చేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, జీసీఎస్ ఇన్‌చార్జి యడ్ల కిశోర్, వైస్ ఎంపిపిలు ఆవల శ్యామల, ఎం.శ్రీనురాజు, ఆర్.జి.పేట కిష్టప్పదొర, గేదెల నరసింహనాయుడు, స్థానిక సర్పంచ్ రవ్వ శివశంకర్, ఆవాల సత్యనారాయణ, మల్లివీడు సర్పంచ్ ఆదిరెడ్డి అర్జున్, జమాదేవిపేట బెహరా కిరణ్‌కుమార్, తదతరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంపుదల

ఎంఎల్ఏ బడ్డుకొండ, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల, డిసెంబరు 19 ప్రభాతవార్త



ఆరోగ్యశ్రీ వైద్య ఖర్చుల పరిమితిని 2 లక్షల నుంచి 25 లక్షల రూపాయిలకు పెంపుదల చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిదేనని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయితీలో వైసిపి నగర పంచాయతీ కమిటీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర ్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి ఆరోగ్యశ్రీ కార్డు లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ బడ్డుకొండ మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఆరోగ్యానికి తమ వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. ఆరోగ్య శ్రీ ని ప్రతి ఒక్కరు సది ్వనియోగం చేసుకోవాలని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిల్లో సైతం వైద్యం ఉచితంగా ఇకపై అందుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని బడ్డుకొండ అన్నారు.ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ సంక్షేమంలో వైసిపి ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు. సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థలతో దేశంలోనే ఎపి కీర్తి గడించిందని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి దళారీలకు ఆస్కారం లేకుండా పారదర్శక పాలన సాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో చిక్కాల సాంబశివరావుతో పాటు చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు,జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ఆర్అండ్ బి కార్పొరేషన్‌డైరెక్టర్‌నొపడ శ్రీనివాసరావు,వైసిపి జిల్లా కార్యదర్శి గంటా సతీష్, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్,మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, బూర సుజాత, జనా సంధ్యారాణి,జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, వైసిపి నాయకులు బూర సత్తిబాబు,పైల మురళి, నల్లి శ్రీను, తుమ్ము నారాయణ మూర్తి, నగర పంచాయితీ కార్యాలయం సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు



## క్లాష్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్

సంక్రాంతి రేసులో వచ్చేఏడాది పలు భారీచిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. వాటిలో సూపర్‌స్టార్‌మహేష్‌బాబు గుంటూరు కారం.కూడ ఉంది. అంతేకాదు యంగ్‌హీరో తేజ సజ్జ మూవీ హను-మాన్‌కూడ ఉంది.. ఈ రెండుచిత్రాల మధ్య కొంత క్లాష్ ఉంది.. దీనిపై హను-మాన్ మూవీ దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఆసక్తికర కామెంట్స్ చేశారు.. తాను కూడ మహేష్ అభిమానినే అని ఆరోజు నేను గుంటూరు కారం సినిమా చూస్తాను..అని తెలిపారు.. తాము ఆ డేట్ ఖాళీగా ఉందని ఆ టైంకి వస్తే సినిమా రీచ్ ఎక్కువ ఉంటుంది అని నాకు తెలిసి ఆ డేట్‌ను మేమే ముందు అనౌన్స్‌చేశామని అక్కడి నుంచి అన్ని చోట్ల అగ్రిమెంట్స్ కూడ పూర్తిచేసుకోవటంతో ఇక మాకు వేరే డేట్‌కి వెళ్లటానికి లేదని అందుకే అదే డేట్‌కి వస్తున్నామని తెలిపారు.

## 'దేవర' క్లైమాక్స్ సీక్వెన్స్‌పై కసరత్తు



యంగ్‌టైగర్ ఎన్టీఆర్ హీరోగా స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'దేవర'.. పాన్‌ఇండియా స్థాయిలో రాబోతోంది.. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. జనవరి మొదటివారంలో జరిగే షెడ్యూల్‌లో సైఫ్ అలీఖాన్, ఎన్టీఆర్‌లపై రెండు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను ప్లాన్‌చేస్తున్నారు. క్లైమాక్స్‌లో వచ్చే ఈ యాక్షన్ సీక్వెన్స్‌లను అద్భుతంగా తెరకెక్కించాలని ఇప్పటికే అన్నిరకాల కసరత్తులు చేవారు. ప్రముఖ స్టంట్ మాస్టర్ పీటర్ హెయిన్ నేతృత్వంలో ఈ ఫైట్స్ చిత్రీకరించనున్నారు. జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ తనపాత్రకు తగ్గట్టు మేకోవర్ అయ్యారు.

## 'డంకీ' డైరీల ఆవిష్కరణ

కింగ్‌ఖాన్ షారూక్‌ఖాన్, రాజ్‌కుమార్ హిరానీ కాంబినేషన్‌లో రూపొందిన భారీ చిత్రం డంకీ.. డిసెంబర్ 21న ఈచిత్రం వరల్డ్‌వైడ్‌గా విడుదల కానుంది.. సమయం దగ్గరపడేకొద్దీ ఈసినిమా రిలీజ్ ఎపుడెప్పుడు అవుతుందా? అని ఆసక్తిగా ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. అందరిలోనూ క్యూరియాసిటీ పెరిగిపోయింది.. షారూక్ సహా ఎంటైర్ టీం డంకీ ప్రమోషనల్ యాక్టివిటీస్‌లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం షారూక్ గ్లోబల్ విలేజ్‌గా ప్రసిద్ధికెక్కిన దుబాయ్‌లో ఏర్పాటుచేసిన గ్రాండ్



ఈవెంట్‌లో ఈచిత్రాన్ని ప్రమోట్‌చేశారు. అందులో భాగంగా దుబాయ్‌లోని వోక్స్ సినిమాను సందర్శించారాయన.. ఈ కార్యక్రమంలో లక్షలాది అభిమానులు పాల్గొన్నారు.. అభిమానులకు మరో సర్‌ప్రైజ్ ఇస్తూ డంకీ డైరీస్‌ను ఆవిష్కరించారు. ఇందులో డంకీ సినిమాను రూపొందించే క్రమంలో మర్చిపోలేని జ్ఞాపకాలు, ఎదుర్కొన్న ఆటుపోట్లు, సరదాలు, సంతోషాలను పొందుపరిచారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, షారూక్, తాప్సీ పాల్గొన్నారు. అందరి హృదయాలను తప్పకుండా గెలుస్తుందనే నమ్మకాన్ని పెంచిన డంకీ సినిమాకు సంబంధించిన ప్రశ్నలకు వారు ఆసక్తికరమైన సమాధానాలిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 21న భారీస్థాయిలో విడుదల కానుంది.

## 'మహతి' గ్రాండ్‌గా ప్రారంభం

యంగ్ టాలెంటెడ్ హీరో సందీప్ మాధవ్ హీరోగా శివప్రసాద్ స్వీయ దర్శక నిర్మాణంలో శ్రీ పద్మిని సినిమాస్ ప్రొడక్షన్ నెంబర్3గా రూపొందుతున్న చిత్రం మహతి.. సుహాసిని మణిరత్నం , దీప్సిక కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మంగళవారం చిత్రం పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. తొలి సన్నివేశానికిన చంద్రమౌళి క్లాప్ ఇచ్చారు. పద్మ కెమెరా స్విచ్చాన్



చేశారు. సుహాసిని మణిరత్నం మేకర్స్‌కు స్క్రిప్టును అందించారు.. తొలి షాట్‌కు రాజారవీంద్ర గౌరవ దర్శకత్వం వహించారు.సుహాసిని మణిరత్నం మాట్లాడుతూ, మహతి సినిమా సందర్భంగా అందరినీ కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. నా తొలిసినిమా విడుదలై సరిగ్గా నేటి 43 సంవత్సరాలు అవుతోందన్నారు. పరిశ్రమలో 44వ ఏడాదిగా మహతి సినిమాతో ప్రారంభిస్తున్నానని తెలిపారు. ఇపుడు తొలిసినిమా చేస్తున్న అనుభూతితోనే ఈచిత్రాన్ని చేస్తున్నానని తెలిపారు.

## 'రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి'

తన్విక్ అండ్ మొక్షిక క్రియేషన్స్ పతాకంపై నూతన తారలు రవితేజ నున్న, నేహా జురెల్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం రాజుగారి అమ్మాయి..నాయుడు గారి అబ్బాయి..



సత్యరాజ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి రామిసెట్టి సుబ్బారావు, ముత్యాల రామదాసు నిర్మాతలు.. యువ ప్రతిభావంతులు కలిసి రూపొందిస్తున్నారు. చిత్రం నుంచి విడుదలైన ఐలవ్‌యు గీతం ఆకట్టుకుంది.. తాజాగా శృంగార గీతం ధిర ధిరన లిరికల్ వీడియోను విడుదల చేశారు.. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి తనయుడు రోషన్ సాలూరి సంగీతం అందిస్తున్నారు.. సాహితి చాగంటి ఆలపించారు.. రెహమాన్ సాహిత్యం అందించారు.. యువతను ఆకట్టుకునేలా ఉంది. ఈతరం ప్రేక్షకులకు కొత్త అనుభూతి కల్గిస్తుందని యూనిట్ పేర్కొంది.. టీజర్ ఇప్పటికే ఆకట్టుకుంది.. త్వరలో ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.. కొద్ది రోజుల్లో థియేటర్లలో కుటుంబ ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.




## దుబాయ్‌లో 'గామా' అవార్డుల వేడుకకు భారీ సన్నాహాలు

దుబాయ్‌లో ఏటా అంగరంగవైభవంగా జరిగే 'గామా' అవార్డుల వేడుక గల్ఫ్ తెలుగు సినీ అవార్డుల చరిత్రలో ఒక ట్రెండ్ సృష్టించింది.. అదే స్ఫూర్తితో 2024మార్చి 3న మరింత భారీగా ఈకార్యక్రమం నిర్వహించనున్నారు.. నేషనల్ అవార్డు విన్నర్‌ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు, వేలాది మంది తెలుగు, తమిళ, మలయాళ, సినీ ప్రముఖుల మధ్యలోదుబాయ్ గామా వేదికపై ప్రత్యేక సత్కారం చేయాలని భావిస్తున్నట్టు గామా అవార్డుల చైర్మన్ కేసరి త్రిమూర్తులు తెలిపారు. మార్చి 3న దుబాయ్‌లో జరిగే



ఈ అవార్డుల కార్యక్రమానికి తెలుగు సినిమా రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు.2021, 2022, 2023 సంవత్సరాల్లో ఉత్తమ చిత్రాలు, నటులు, దర్శకులు, సంగీత విభాగాల్లో గామా అవార్డులు అందజేయన్నుట్టు తెలిపారు. అలాగే ఈటివి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేస్తూ, ఈసారి కూడ గామా అవార్డు వేడుకను ప్రసారం చేయనుండటం సంతోషంగా ఉందన్నారు. ఆస్కార్ అవార్డు అందుకున్న ఎంఎం కీరవాణి, చంద్రబోస్‌గార్లను ప్రత్యేకంగా గామా గౌరవ్ సత్కార్‌తోపాటు ఎస్పీబాలు స్మృతిగా గామా ఎస్పీబి గోల్డెన్ వాయిస్ అవార్డును గాయకుడు మనోకు అందిస్తున్నామని గామా అవార్డుల దర్శకులు ప్రసన్న సాలంకి తెలిపారు. మరోసారి ఈవేడుకు జ్యూరీ సభ్యురాలిగా వెళ్లనుండటం ఆనందంగా ఉందని ఎంఎం శ్రీలేఖ తెలిపారు.

## 'సిద్ధార్థ్ రాయ్' నుంచి మరో పాట



టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్ హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు దీపక్ సరోజ్ సిద్దార్థ్ రాయ్ మూవీతో హీరోగా అరంగేట్రం చేయబోతున్నాడు.హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి.యశస్వి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అలాగే స్టార్ కంపోజర్ రధన్ స్వరపరిచిన పాటలు ఆకట్టుకున్నాయి.. ఇపుడు థర్డ్‌సింగిల్ 'నువ్వెవరో..మరి' పాటను విడుదల చేశారు.. రధన్ ఈపాట కోసం సోల్‌ఫుల్ నెంబర్‌ను కంపోజ్‌చేశారు. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, నిహాన్, విహాన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన కలిసి నిర్మిస్తున్నారు.. ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.

## ట్రైలర్ కంటే సినిమా పదిరెట్లు అద్భుతంగా ఉంటుంది

హనుమాన్ ట్రైలర్ రోజువచ్చింది.. హీరో తేజ సజ్జ, దర్శకుడు ప్రశాంత్ వర్మ మాగ్నమ్ ఓపస్ హను-మాన్ మాస్ థియేట్రికల్ ట్రైలర్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు.. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, నిర్మాత నమ్మకం ఇవ్వటంతో ఎప్పటినుంచో అనుకుంటున్న సూపర్‌హీరో సినిమా చేయాలని నిర్ణయించుకున్నానని, మనందరి ఇష్టదైవం హనుమంతుడు అని..ఆయనే రియల్ హీరో .అన్నారు.. టీజర్‌కంటే ట్రైలర్ నచ్చిందని భావిస్తున్నానని, ట్రైలర్‌కంటే సినిమా పదిరెట్లు



అద్భుతంగా ఉంటుందన్నారు. తప్పకుండా థియేటర్లలో చూడాల్సిన మూవీ అన్నారు. సంక్రాంతి పండక్కి ఇలాంటి సినిమా రావటం కరెక్ట్ అని నమ్మామని తెలిపారు.. హిందీలో కూడ మంచి స్పందన వచ్చిందన్నారు. మా దగ్గర పెద్దస్టార్స్ ఎవరూ లేరని, మా దగ్గరున్న ఒకే ఒక్కస్టార్ హనుమంతుడు అని అన్నారు. ఇంతకంటే పెద్దస్టార్ ఇండియాలో ఎవరూ లేరని నమ్ముతున్నానని అన్నారు. కంటెంట్‌పై ఉన్ననమ్మకంతో ప్రేక్షకుల వద్దకు రాబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, అందరినీ అలరించాలని ఈసినిమా కోసం వందకి వందశాతం కంటే ఎక్కువ కష్టపడి పనిచేశానని అన్నారు. విజయం వరిస్తుందనే ఆశిస్తున్నానని అన్నారు. మామూలు కుర్రాడికి దేవుని ఆశీస్సులతో సూపర్ పవర్స్ వస్తే వాడు చేసే అసాధరణ పనులు ఏమిటనేది ఈ సినిమా కథ అన్నారు. ఇపుడు నా పరిస్థితి కూడఅలాగేఉందన్నారు. వరలక్ష్మిశరత్‌కుమార్, అమృత అయ్యర్, నిర్మాత నిరంజన్‌రెడ్డి,చైతన్య తదితరులు మాట్లాడారు.. వచ్చే ఏడాది సంక్రాంతి పండక్కి జనవరి12న విడుదల కానుంది.

## తెలుగుతెరపై ఫ్యాషన్ ప్రపంచం

సుదీప్ వెంకట్, అంకిత సాహ హీరో,.హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ఫాషన్.. ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజీ నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇది.. ఈసినిమాను తోలు బొమ్మలాట ఫిల్మ్స్ బ్యానర్‌పై డాక్టర్ అరుణ్ మొండితోక, నరసింహ, ఏ.పద్మనాబరెడ్డి నిర్మిస్తున్నారు. ఫాషన్ చిత్రంతో ఫ్యాషన్ డిజైనర్ అరవింద్ జోషువా దర్శకుడిగా తెలుగుతెరకు పరిచయం అవుతున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఫాషన్ చిత్రం లాంఛనంగా ప్రారంభమైంది. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల క్లాప్ ఇవ్వగా, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మొండితోక కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు వేణు ఊడుగుల గౌరవ దర్శకత్వం వహించారు.. నిర్మాత పద్మనాభరెడ్డి స్క్రిప్టును దర్శకుడు అరవింద్ జోషువాకు అందించారు. శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, ఈ స్టోరీ రాయటం, దాన్ని నవలగా ప్రచురించటం, సినిమా తీసే ప్రయత్నం.. నాకు అన్నీ తెలియజేస్తూ ఉన్నాడు అరవింద్ అన్నారు.. ఇది చాలా మంచి కథ అన్నారు.. నేడు అంతా కొత్తవాళ్లతో తీసిన హ్యాపీడేస్‌లా ఫాషన్ కూడ యూత్‌ను ఆకట్టుకుని ఇన్‌స్పైర్‌చేసే మంచి సినిమా అవుతుందని అన్నారు. నిర్మాత అరుణ్ మొండితోక, దర్శకుడు వేణు, నిర్మాత ఏ.పద్మనాభరెడ్డి, దర్శకుడు అరవింద్ జోషువా మాట్లాడారు. సందీప్ వెంకట్, అంకిత సాహ నటిస్తున్నారు.



## సుహాస్, సంకీర్త విపిన్ జోడీగా కొత్త చిత్రం

నటుడిగా గుర్తింపు పొందిన కలర్‌ఫొటో ఫేమ్ సుహాస్‌హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం4 చిత్రంఆ సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది... సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తున్నారు. సంకీర్త విపిన్ హీరోయిన్. ప్రముఖ నిర్మాత శిరీష్ సమర్పకుడిగా ఉన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. తొలిసన్నివేశానికి ప్రశాంత్‌నీల్ క్లాప్ కొట్టారు.. అనిల్ రావిపూడి కెమెరా స్విచ్చాన్‌చేశారు.. బలంగ వేణు గౌరవ దర్శకత్వం వహించారు.. దిల్‌రాజు, శిరీష్ స్క్రిప్టును అందజేశారు.. బలగం తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్‌లో రెండో చిత్రమిది..



## 'అభిరామ్' టీజర్

లెజెండరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీనివాసులు నిర్మాతగా రామకృష్ణార్జున్ దర్శ కుడిగా వస్తున్న సినిమా అభిరామ్.. ఈసినిమాకు సంబంధించిన టీజర్‌ను ఇటీవలే ప్రముఖ నిర్మాత ప్రసన్నకుమార్ చేతులమీదుగా విడుదల చేశారు.అనంతరం ప్రసన్నకు మార్ మాట్లాడారు.. ఇప్పటికే ఆడియో టిప్స్ మ్యూజిక్ లో విడుదలై మంచి సక్సెస్‌ను అందుకుందన్నారు. పాటలకు చాలా మంచి స్పందన వచ్చిందన్నారు. ఈసినిమా ఒక మంచి లవ్‌స్టోరీతో కూడిన కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కన్పిస్తోందన్నారు.



## 'కరీంనగర్స్ మోస్ట్ వాంటెడ్'

పొలిటికల్ క్రైమ్ డ్రామా వెబ్‌సిరీస్ 'కరీంనగర్స్ మోస్ట్ వాంటెడ్' .. ఇపుడు టాక్ ఆఫ్‌ది టౌన్‌గా మారింది.. స్ట్రీట్ బీట్జ్ సినిమా నిర్మాణంలో బాలాజీ భువనగిరి దర్శకత్వం వహించారు.. ఈవెబ్‌సిరీస్ డిసెంబర్ 22న ఆహా ఓటీటీలో విడుదల కానుంది.. ప్రస్తుతం ట్రైలర్, కరీంనగర్‌న వాలే పాటకు మంచి స్పందన వస్తోంది.. కరీంనగర్‌లో నలుగురు సామాన్య కుర్రాళ్ల జీవితాలను ఆసక్తికరంగా పరిచయంచేస్తూ మొదలైన ట్రైలర్, యాక్షన్, డ్రామా, ఎమోషన్స్‌తో కట్టిపడేసింది. ట్రైలర్‌లో అద్భుతమైన పెర్ఫామెన్స్‌లు కన్పించాయి..



## ప్రతి గడపకు సంక్షేమం

### -సంక్షేమ పథకాలకు జనం నీరాజనం : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాల్లో ప్రతి గడపకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు జనం నీరాజనం పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆముదాలవలస మండలం తోటాడ సచివాలయం పరిధిలోని అక్కివరం, గోపినగరం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ఆ కుటుంబానికి ఈ నాలుగు సంవత్సరాల్లో వివిధ పథకాల ద్వారా అందిస్తున్న మొత్తాన్ని ప్రతి గడపకు వెళ్లి అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హతే ప్రమాణికంగా సంక్షేమపథకాలు అందిస్తున్నారన్నారు. గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గురుగుబెల్లి జయ, స్థానిక ఎంపీటీసీ తాండ్ర ధనుంజయరావు, స్థానిక నాయకులు గురుగుబెల్లి నీలారావు, పైడి వెంకటరమణ, గురుగుబెల్లి నవీన్, తాండ్ర రామారావు, తాండ్ర గోవిందరావు, తాండ్ర మోహన్, తాండ్ర తేజేశ్వరరావు, తాండ్ర శ్రీనివాసరావు, గురుగుబెల్లి కుమార్, తాండ్ర నాగేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, దశరధ, ఎన్ని రామచంద్రయ్య, బెండి జయరాం, బెండి రమణ తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీల దీక్షకు కాంగ్రెస్ సంఘీభావం



ఆముదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న దీక్షకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు, మాజీ శాసనసభ్యురాలు బొడ్డేపల్లి సత్యవతి దీక్షకు మద్ధతు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ దీక్షలకు సమ్మెలకు ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం సరి కాదన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. దీక్షకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మీతో పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సైతం చేతులు కలుపుతుందని అన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరికీ సుస్థిర అభివృద్ధి ప్రజారంజక పాలన చేసిందని కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు రోడ్లెక్కే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ సమన్యాయం చేస్తూ పరిపాలన చేసిందని ప్రస్తుతం ఝూర్ఖండ్, తెలంగాణ, కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీ అంగన్వాడీలకు తగు పారితోషికం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ప్రతి అక్కచెల్లెళ్లకు నేనున్నాను అని భరోసా ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి నేడు ఈ అక్క చెల్లెమ్మల ఘోష పట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరికి బటన్ నొక్కి న్యాయం చేస్తానని అంటున్నారని అంగన్వాడీ అక్కచెల్లెమ్మల డిమాండ్ల కొరకు ఒక్కసారి బటన్ నొక్కండి అంటూ హితవు పలికారు. ఈ సందర్భంగా అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆముదాలవలస తహశీల్దార్ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డేపల్లి గోవింద గోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బస్వా షన్ముఖరావు, ఆముదాలవలస నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లఖినేని సాయిరాం గొల్లపల్లి దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్‌పిలకు మద్దతుగా ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం



నరసన్నపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ఎంఆర్‌సి నరసన్నపేట వద్ద ఎంఆర్‌సి ఔట్‌సోర్సింగ్ సిఆర్‌పిలకు మద్ధతుగా ఎపిటిఎఫ్ 1038 ప్రకటించింది. అనేక మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని డిమాండ్లను పరిష్కరించాలని మినిమం టైంస్కేల్ వర్తింపజేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఎంఆర్‌సి సిబ్బంది సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎంటీఎస్‌పై జీవోలు ఇచ్చి మూడేళ్లుగా అమలు చేయడం లేదని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇస్తామని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిఆర్‌పిల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## యువగళం ముగింపు కార్యక్రమానికి తరలి రండి

### వీరఘట్టం పట్టణశాఖ నాయకులు బల్ల హారిబాబు



వీరఘట్టం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 20వ తేదీన నిర్వహిస్తున్న యువగళం ముగింపు సభకు పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని టీడీపీ కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని వీరఘట్టం పట్టణ శాఖ నాయకులు బల్ల హారిబాబు పిలుపునిచ్చారు. భోగాపురం మండలం పోలిపల్లిలో మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే యువగళం కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చి తెలుగుదేశం పార్టీకి మద్ధతుగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బాలకృష్ణ తదితర పెద్దలు హాజరు అవుతున్న ఈ కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందని హారిబాబు అన్నారు.

## వీరఘట్టం ఎంపీడీఓగా శ్వేత



వీరఘట్టం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా దండ శ్వేత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన వై.వెంకటరమణ ఏఓగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్వేత మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం సిబ్బంది పరిచయం చేసుకున్నారు.

## ప్రజారోగ్యానికే పెద్దపీట : ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం పాతపట్నం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా పేదలకు అందించే వైద్య సహాయాన్ని 25లక్షల రూపాయలకు వరకు పెంచుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం చారిత్రాత్మకం అని కొనియాడారు. ఎంత ఖరీదైన వైద్యం అయినా ఎటువంటి రుణభారం లేకుండా ఆరోగ్యశ్రీకార్డు ఉన్న ప్రతి పేదవాడికి అందుతుందన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సహాయం పొందిన తర్వాత కూడా రోగి కోలుకునే వరకు ఆరోగ్య ఆసరా ద్వారా ప్రతి నెలా వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన ఘనత సిఎం జగన్‌దే అన్నారు. వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, సచివాలయ ఉద్యోగులు తమ పరిధిలో ప్రజలకు ఆరోగ్యశ్రీకార్డుల యొక్క ఉపయోగాలు, వినియోగం, ప్రాముఖ్యత తెలియజేసి పేద ప్రజల కుటుంబాల్లో చిరునవ్వులు పూయించేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జయంత్ ప్రసాద్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునుడు, డాక్టర్ శివకుమార్, జెఏసీ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, వైకాపా నాయకులు ఎరుకోల వెంకటరమణ, బూరెల శ్రీను, దొర పార్వతీశం, పనుకు మోహనరావు, టంకాల సుధాకర్, అందవరపు రాజు, కనకల బైరాగి, కలకల రామయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సరుకులు తరలించే వాహనాన్ని అడ్డుకున్న అంగన్వాడీలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం తరలించే వాహనాన్ని అంగన్వాడీ కార్యకర్తలు అడ్డుకున్నారు. గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు కంచిలి స్టాక్ పాయింట్ నుంచి వస్తున్న వాహనాన్ని రోడ్డుపై బైఠాయించి అడ్డుకున్నారు. సుమారు నాలుగు గంటల పాటు హైడ్రామా నడిచింది. తెలుగుదేశం నాయకులు కాళ్ల జయదేవ్ యాదవ్, కొండ శంకర్‌రెడ్డి, కొర్రాయి ధర్మరాజు, వూనా సంతోష్‌కుమార్, సాలిన జగదీష్, గిలాని తదితరులు మద్ధతుగా నిలిచారు. చివరకు పోలీసుల జోక్యంతో ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి కార్యాలయానికి సరుకులు తీసుకు వెళ్లారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు శాసనాం విద్యార్థిని



ఇచ్ఛాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలం కె.శాసనాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి చదువుతున్న కొనతాల స్నేహ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో ద్వితీయ స్థానం సాధించింది. ఎంపీపీ బోర పుష్ప విద్యార్థినిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.త్రినాధరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, హెచ్ఎం చిరంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## కేరాసింగి సచివాలయంలో ఇంటర్ఫేస్ సమావేశం



మెళియాపుట్టి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

కేరాసింగి సచివాలయంలో ఇంటర్ఫేస్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రెడ్స్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జేవి రమణ సచివాలయ సెక్రటరీ మరియు సచివాలయ సిబ్బంది కేరాసింగి పంచాయతీ ప్రెసిడెంట్ క్రాంతి, శ్యామసుందర్ మరియు డబారు మరియు గుడా గ్రామస్తులు పాల్గొన్నారు. 33 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డబారు గ్రామానికి సంబంధించిన త్రాగునీరు మరియు జాబ్‌కార్డు సదన్ సర్టిఫికేట్ కోసం అప్లికేషన్ పెట్టడం జరిగింది. గుడా గ్రామానికి సంబంధించి త్రాగునీరు మరియు రైతు భరోసా సమస్యలకు సంబంధించి లేఖ రాసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేవి రమణ మాట్లాడుతూ త్రాగునీరు మరియు జాబ్‌కార్డు సంబంధించిన సమస్యలను వెంటనే ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. అదే విధంగా రైతు భరోసాకి సంబంధించి సమస్య సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు బ్రెడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికా సాధికారతే లక్ష్యం

### -జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు

అరసవిల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

బాలికా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బిబీజీ) చైర్మన్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. విజయనగరం జిల్లా డెంకాడ మండలం రఘుమండ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బీబీజీ ఆధ్వర్యంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసింది. ఇవి అహ్లాద కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీబీజీ బంగారుతల్లి అనేది 2019లో స్థాపించిన లాభాపేక్ష లేని ఫౌండేషన్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యను ప్రోత్సహించడానికి చేపట్టిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ సంస్థ 2040 నాటికి ఇరవై లక్షల మంది ఆడపిల్లల జీవితాలను మార్చడానికి ఉద్దేశించిదన్నారు.

## టెక్కలి సబ్ కలెక్టర్‌కు ఘోరావ్



కోటబొమ్మాళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని అక్కయ్యవలస గ్రామంలోని టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కమార్‌కు ఆ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరావు, పలువురు మహిళలు మంగళవారం గ్రామంలో ఘోరావ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం లబ్ధిదారులకు 25 పట్టాలను మంజూరు చేసింది. అనంతరం జరిగిన భూరీసర్వేలో చెరువు గర్భమని సర్వే నిర్ధారణ అయ్యింది. దానితో పలువురు పట్టాలను ఆపుదల చేశారు. వీరందరికీ మరోచోట స్థలాన్ని ఇచ్చేందుకు ప్రభుత్వం పరిశీలన జరిపింది. అయితే ఉద్దానం ప్రాంతానికి పలు ప్రారంభోత్సవాల నిమిత్తం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల వచ్చినప్పుడు ఈ విషయమై గ్రామస్తులు సిఎంకు ఫిర్యాదు చేశారు. స్థలాన్ని పరిశీలించమని సబ్ కలెక్టర్‌కు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగా ఆయన ఆ గ్రామానికి చేరుకున్నారు. స్థలానికి పరిశీలనకు రాకుండా వాహనం ముందు బైఠాయించి వాహనం ముందుకు వెళ్లకుండా చేశారు. సబ్ కలెక్టర్ వేరే వాహనంలో వెనుదిరిగారు. అనంతరం ఆయనతో పాటు గ్రామానికి వెళ్లిన తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ, సూపరింటెండెంట్ ఆర్.మధు, రెవెన్యూ సిబ్బంది వెనుదిరిగారు. అక్కడకు పోలీసులు కూడా చేరుకున్నారు.

## కనుల పండుగగా దేవతా విగ్రహాల తిరువీధి



కోటబొమ్మాళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలం దంత గ్రామంలోని భూదేవి, శ్రీదేవి సహిత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలోని దేవతామూర్తుల తిరువీధి కార్యక్రమం కనుల పండుగగా మంగళవారం జరిగింది. నూతనంగా నిర్మించిన ఈ దేవాలయంలోని విగ్రహాలు గ్రామంలోని అన్ని వీధుల్లో తిరువీధి గావించారు. సర్పంచ్ గొండు చాందిని మురళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. దేవత విగ్రహాలు వెనుక వందలాది మంది మహిళలు, భక్తులు ముగ్గులతో వచ్చారు. భక్తిగీతాలు ఆలపిస్తూ దేవతామూర్తుల వెనుక ప్రజలు ఊరేగింపుగా వచ్చారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఈ కార్యక్రమం జరిగింది.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం

### నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



టెక్కలి సచివాలయం 1 పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం అప్పులు చేసుకునే అవసరం లేకుండా వారి ఆరోగ్యం కోసం అప్పులు చేసేకునే అవసరం లేకుండా వారి ఆరోగ్య సమస్య కుటుంబంపై పడి ఆర్థిక పరిస్థితిని కృంగదీసేలా కాకుండా ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా 5లక్షల నుంచి దీని పరిధిని 25లక్షలకు పెంచడం జరిగింది. ఈ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని టెక్కలి మేజర్ పంచాయతీ సచివాలయం 1లో టెక్కలి నియోజకవర్గ సమస్యయకర్త దువ్వాడ వాణి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులందరికీ డిజిటల్ కార్డులు పంపిణీ చేసిన టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ వైస్ ఎంపీపీ, మండల జేసిఎస్ కన్వీనర్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైద్య అధికారులు, ఆశ వర్కర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో భాగంగా విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ



కొత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డిసెంబర్ 21వ తేదీన పుట్టినరోజు సందర్భంగా వారం రోజుల పాటు వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా మాసింగి ప్రాథమిక పాఠశాలలోని చిన్న పిల్లలకు తులసీ వరప్రసాదరావు చేతుల మీదుగా నోట్‌బుక్స్, పెన్నులు, చాక్లెట్లు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ నాడు నేడు పథకం కింద పాఠశాలల రూపు రేఖలు మార్చి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద మంచి పౌష్టికాహారం అందించిన ముఖ్యమంత్రి మన జగనన్న మాత్రమేనని, అలాగే విద్యార్థులకు బూట్లు, సాక్షులు, యూనిఫామ్, బుక్స్ కావల్సిన సౌకర్యాలు అన్నింటినీ కల్పించి తల్లిదండ్రులకు పిల్లలను చదివించుట కొరకు ఎటువంటి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ద్వారా సకల సదుపాయాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు లోతుగెడ్డ తాతబాబు, ఇందిరామ్, సర్పంచ్‌లు, కొయిలాపు శ్రీనివాసరావు, పుచ్చ అప్పారావు, అగతముడి రంజిత్‌కుమార్, పడాల వెంకటకృష్ణ, వడమ శ్రీను, చొడవరపు మోహనరావు, రేగానా తిరుపతిరావు, మాజీ విద్యాకమిటీ చైర్మన్ ఎద్దు లక్ష్మణరావు, పెదకోట ఎండు, దూబ ప్రభాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయం ఎదుటే వంటావార్పు

### -వినూత్న రీతిలో కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

బూర్జ, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని బూర్జ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్లు మంగళవారం వినూత్న రీతిలో సమ్మె కొనసాగించారు. ప్రతిరోజు లాగానే బూర్జ మండలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు అందరూ ఎస్టేట్ కార్యాలయం ముందుకు చేరుకుని అక్కడే వంటా వార్పు చేసి సహపంక్తి భోజనాలు నిర్వహించారు. సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అయ్యేంత వరకు ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తామని అంగన్వాడీ సంఘ నాయకులు రాధిక, శారద, సంతోషి హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా సిఐటియు కోశాధికారి అల్లు సత్యన్నారాయణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి ప్రభుత్వం వారిని మరింత రెచ్చగొడుతుందని ఆయన అధికారుల పనితీరుపై ఆగ్రహించారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## జిఎంఆర్ ఐటిలో ప్రారంభమైన స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్ 2023 సాఫ్ట్‌వేర్ గ్రాండ్ ఫినాలే



రాజాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాజాం జిఎంఆర్ ఐటిలో స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్ 2023 సాఫ్ట్‌వేర్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం లాంఛనంగా మంగళవారం విద్యావేత్తలు చేతలు మీదుగా ఘనంగా ప్రారంభిచడం జరిగింది. విద్యావేత్తలు మాట్లాడుతూ కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ ఈఐసిటిఈ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 47 ఎంపిక చేసిన కేంద్రాల్లో పోటీలు నిర్వహించగా అందులో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ఐదు కేంద్రాల్లో రాజాం జిఎంఆర్ ఐటిలో ఈ పోటీలు రెండోసారి నిర్వహించడం చాలా చెప్పుకోదగ్గ విషయమని తెలిపారు. భవిష్యత్తులో దేశం ఎటువైపు వెళ్లగలదో ఇప్పటి విద్యార్థుల చేతిలో ఉందని, ఇది వారికి సరైన సమయమని అన్నారు. సమాజంలో మనం పరిశీలించిన విషయాలు చాలా ఉన్నాయని ఆపిల్, మైక్రోసాఫ్ట్ కంపెనీలు గొప్పగా పనిచేస్తున్నాయని, యూజరు సెంట్రిక్ దృష్టి సారించి తమను తాము ప్రత్యేకంగా తయారు చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించినందుకు ప్రత్యేకంగా జిఎంఆర్ ఐటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, అసోసియేట్ డైరెక్టర్‌లు, స్థానిక ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖచ్చితంగా 8 గంటలు పని చేయాల్సిందే!

రేగిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండలం బూరాడ గ్రామసచివాలయ పరిధిలో వైస్ ఎంపీపీ వావిలపల్లి జగన్మోహన్‌రావు, గ్రామ సర్పంచ్ శశిభూషణ్, స్థానిక ఏపిఓ హరినాథ్‌ల ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ఎస్ఆర్‌పిఎస్ మాధవరావు, డి.ఆర్‌పి కె.రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌పి రామకృష్ణ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం పనుల్లో ఖచ్చితంగా రోజుకి 8 గంటలు ప్రతి ఒక్కరు ఉపాధి పనులు చేయాలని అన్నారు. మొదట్లో మందులు, టెంట్లు, మంచినీరు, తదితర వాటి కోసం డబ్బులు ఇచ్చే వారు కాని ఇప్పుడు ఇవ్వడం లేదని ప్రస్తుతం కొలతల ప్రకారం 272 వస్తాయని ఈ విషయాలను ఉపాధి కూలీలు గుర్తించాలని తెలిపారు. వైస్ ఎంపీపీ జగన్మోహనరావు, సర్పంచ్ శశిభూషణ్‌లు మాట్లాడుతూ పనులు లేక వలసలకు వెళ్లిన పరిస్థితి లేకుండా స్వగ్రామంలోని పనులు కల్పించిన మంచి పథకం మమాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం అని అన్నారు. ఏపిఓ హరినాథ్ మాట్లాడుతూ ప్రతి రోజు మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనేది ప్రతిరోజు ప్రతి గ్రామం చేరుకుని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ హరినాథ్, టెక్నికల్ అసిస్టెంట్లు సూర్యనారాయణ, భారతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పుల్లా రవి మృతికి సంతాపం వ్యక్తం చేసిన సిరిపురం



హిరమండలం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

హిరమండలం పెద్దకోరాడవీధికి చెందిన పుల్లా రవి ఇటీవల మరణించారు. పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు నేడు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పుల్లా రాఘవరావు, పుల్లా రమణమూర్తి, పుల్లా రత్నం, పుల్లా నాగభూషణం, పుల్లా తాతబాబు, పుల్లా రమణ, పుల్లా జగదీష్, పణుకు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యువనాయకులు డాక్టర్ తలే రాజేష్ ప్రత్యేక పూజలు

రాజాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



వంగర మండలం సంగమేశ్వర దేవాలయంలో వైఎస్సార్ సీపీ యువ నాయకులు డాక్టర్ తలే రాజేష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామకృష్ణనాయుడు, వెంకట్‌నాయుడు, సంఘం నాయుడు, అప్పన్నదొర, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నేడు సన్‌రైజ్ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం



రాజాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజాం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యువ నాయకులు డాక్టర్ తలే రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక సన్‌రైజ్ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ యువతి, యువకులు, వైఎస్సార్‌పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తరపున ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రతిభా పోటీల్లో సత్తా చాటిన అమరజ్యోతి

పాతపట్నం, డిసెంబర్ 19 ప్రభాతవార్త




మండలంలోని కల్లట కార్మెల్ జూనియర్ కళాశాల లో పాతపట్నం సారవకోట హిరమండలం మండలా లకు చెందిన పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభ పోటీలలో పాతపట్నం మండలానికి చెందిన అమరజ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 230 మంది విద్యార్థులు లెవెల్ 1, 2 పోటీల్లో పాల్గొనగా అమరజ్యోతి పాఠశాలకు చెందిన బి.జయవర్ధన్, బి.హారికలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి తమ ప్రతిభను చాటుకున్నారు. కొరసవాడ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బెవర మానస తృతీయ స్థానం సాధించింది. వీరిని కార్మెల్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ బిశ్వజిత్ పాణి, అమరజ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరరావులతో పాటు కరస్పాండెంట్ సంజు ప్రభపాణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌కుమార్‌నాయక్, ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజల ఆరోగ్యమే జగనన్న ధ్యేయం : ఎంఎల్‌సి నర్తు రామారావు

కవిటి, డిశంబరు19ప్రభాతవార్త



ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం అంటూ ఎంఎల్‌సి నర్తు రామారావు అన్నారు. ఈమేరకు మంగళవారం నాఉడ కవిటిమండలం లండారి పుట్టుగ పంచాయితీ కొత్తపుట్టుగ గ్రామములో ఆరోగ్యశ్రీని 25లక్షల రూపాయిలకు పరిమితం చేసిన సందర్భముగా సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసే కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భముగా నర్తు రామారావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం అంటూ మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి పెట్టిన పథకాలను తూచా తప్పక పాటిస్తూ ఇంతకు మరింత ఆరోగ్య సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న మన అందరి ఆరాధ్య దేవుడు అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంపిపి నర్తు చామంతి, వైసిపి నేతలు శివాజీలతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఐపిఎల్ వేలంలో రికార్డు బ్రేక్

## రూ.24.75 కోట్లు కొల్లగొట్టిన స్పీడ్‌స్టర్ స్టార్క్

## కమిన్స్‌ను రూ.20.5 కోట్లకు దక్కించుకున్న హైదరాబాద్ సన్‌రైజర్స్




**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ 17వ సీజన్ మినీ వేలంలో ఆస్ట్రేలియా స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్ సంచలనం సృష్టించాడు. దుబాయ్ వేదికగా మంగళవారం జరిగిన 2024 ఐపీఎల్ వేలంలో గత రికార్డులన్నింటినీ స్టార్క్ బద్దలు కొట్టాడు. ఈ లెఫ్టర్మా పేసర్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికాడు. 24.75 కోట్ల రూపాయలతో తన సహచరుడు ప్యాట్ కమిన్స్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ వేలంలో ఇప్పటి వరకూ 20.5 కోట్ల రూపాయలతో ప్యాట్ కమిన్స్‌ను రికార్డును తాజాగా స్టార్క్ అధికమించాడు. 2 కోట్ల రూపాయల కనీస ధర ఉన్న ఈ యార్కర్ కింగ్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్, గుజరాత్ టైటాన్స్ నువ్వా నేనా అన్నట్లు పోటీ పడ్డాయి. ఈ రెండు ఫ్రాంచైజీలు తగ్గేదేలే అన్నట్లు స్టార్క్ కోసం ప్రయత్నించాయి. కానీ చివరకు కోల్‌కతా భారీ ధరకు స్టార్క్‌ను కొనుగోలు చేసింది. ఇదే వేలంలో ఆసిస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను 20.50 కోట్ల రూపాయలకు సన్ రైజర్స్ కొనుగోలు చేసింది. 2 కోట్ల రూపాయల బేస్ ప్రైజ్ వద్ద ప్రారంభమైన బిడ్డింగ్‌లో సన్‌రైజర్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు కమిన్స్‌ను దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించాయి. చివరకు ఈ బిడ్డింగ్ నుండి బెంగుళూరు డ్రాప్ అవ్వడం వల్ల కమిన్స్‌ను హైదరాబాద్ సొంతం చేసుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఐపీఎల్ హిస్టరీలోనే అత్యధిక ధరకి కొనుగోలైన ఆటగాళ్లుగా స్టార్క్, కమిషన్స్ నిలిచారు. కాగా వీరిద్దరూ ఆస్ట్రేలియా బౌలర్లే కావడం విశేషం. మరోపక్క న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ కూడా తొలిసారి వేలంలోనే భారీ ధరకు అమ్ముడయ్యాడు. అతడిని చెన్నై సూపర్ కింగ్స్ 14 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో మిచెల్ అద్భుతమైన ప్రదర్శన కనపర్చాడు. 9 ఇన్నింగ్స్‌లో 60 సగటుతో 552 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో టాప్ 5 భారీ కొనుగోళ్లలో స్టార్క్, కమిన్స్ కాకుండా ఇంగ్లాండ్‌కు చెందిన శామ్ కరన్ 18.50 కోట్ల రూపాయలతో పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేయగా, ఆస్ట్రేలియాకు చెందిన కామెరూన్ గ్రీన్‌ను 17.50 కోట్ల రూపాయలకు ముంబాయి ఇండియన్స్, ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ స్టోక్స్‌ను 16.25 కోట్ల రూపాయలకు చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకున్నాయి. అలాగే భారత్‌కు చెందిన హర్షల్ పటేల్‌ను 11.75 కోట్ల రూపాయలతో పంజాబ్ కింగ్స్, వెస్టిండీస్‌కు చెందిన అల్జారి జోసెఫ్‌ను 11.50 కోట్ల రూపాయలకు బెంగుళూరు రాయల్ ఛాలెంజర్స్ వేలంలో పాడుకున్నాయి. కాగా యువ ఆటగాళ్ల సమీర్ రిజ్వి, శుభమ్ దూబేలు జాక్ పాక్ కొట్టారు.జాతీయ జట్టుకు ఇంత వరకూ ఆడని ఈ అన్‌క్యాప్డ్ ప్లేయర్స్‌ను వేలంలో ఎవరూ ఊహించని ధర దక్కించుకున్నారు. ఫినిషర్ అయిన శుభమ్ దూబేను రాజస్థాన్ రాయల్స్ 5.8 కోట్ల రూపాయలతో దక్కించుకోగా, సమీర్ రిజ్విని చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా 8.4 కోట్లతో సొంతం చేసుకుంది. దేశవాళీలో విదర్భకు ఆడే శుభమ్ దూబే ఎడమ చేతి వాటం బ్యాటర్‌గా గుర్తింపు ఉంది. ఫినిషర్‌గా గుర్తింపు దక్కించుకున్న దూబేను దర్కించుకోవడానికి రాజస్థాన్ రాయల్స్‌తో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్‌లు పోటీ పడ్డాయి. అయినా చివరకు రాయల్స్ అతడిని పాడుకుంది. అన్ క్యాప్ట్ బ్యాటర్ల జాబితాలో 20 లక్షల రూపాయల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన దూబే ఏకంగా 5.8 కోట్ల రూపాయలు దక్కించుకోవడం గమనార్హం. అతడి కనీస ధరకు ఇది 29 రెట్లు అధికం. మిడిలార్డర్‌లో మెరుపులు మెరిపించే దూబే ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో ఏడు ఇన్నింగ్స్‌లో 221 పరుగులు చేశాడు. ఇక ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన రిజ్వీ కోసం చెన్నై, గుజరాత్‌లు పోటీ పడ్డాయి. అన్‌క్యాప్డ్ లిస్ట్‌లో ఉన్న రిజ్వీ కూడా 20 లక్షల రూపాయలతో బరిలోకి దిగి ఏకంగా 8.4 కోట్ల రూపాయల ధర దక్కించుకున్నాడు. రిజ్వీ కోసం ఢిల్లీ కూడా పోటీలోకి వచ్చినా ఆల్ రౌండర్ కోసం చూస్తున్న సీఎస్‌కే అతడి కోసం భారీ ధరకు కూడా వెనుకాడ లేదు. ఇటీవలే ముగిసిన యూపీ టీ 20 లీగ్‌లో 9 ఇన్నింగ్స్‌లోనే 455 పరుగులు చేశాడు. అదే విధంగా వెస్టిండీస్ ఆటగాడు రోవ్‌మన్‌ను 7.4 కోట్ల రూపాయలకు ఢిల్లీ క్యాపిటల్స్, ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్‌ను 6.80 కోట్ల రూపాయలకు హైదరాబాద్ సన్‌రైజర్స్, భారత్ ఆటగాడు ఉమేశ్‌యాదవ్‌ను 5.8 కోట్ల రూపాయలకు గుజరాత్ టైటాన్స్, దక్షిణాఫ్రికాకు చెందిన గెరాల్డ్ కోయెట్జీను 5 కోట్ల రూపాయలకు ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది. అలాగే ఇంగ్లాండుకు చెందిన క్రిస్ వోక్స్‌ను 4.2 కోట్ల రూపాయలకు పంజాబ్ కింగ్స్, హ్యారీ బ్రూక్‌ను 4 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్, భారత్‌కు చెందిన శార్దూల్ ఠాకూర్‌కు 4 కోట్ల రూపాయలతో చెన్నై సూపర్ కింగ్స్, న్యూజిలాండ్ రచిన్ రవీంద్రను 1.8 కోట్ల రూపాయలకు చెన్నై సూపర్ కింగ్స్ వేలంలో దక్కించుకున్నాయి.

# 255 సార్లు ట్రాఫిక్ ఉల్లంఘించిన స్కూటీ!

## రూ. 1.34 లక్షల జరిమానా

**బెంగళూరు, డిసెంబరు 19:** వాహనాలు రోడ్డు ఎక్కుతున్నాయంటే చాలు.. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారిని ట్రాఫిక్ పోలీసులు నిఘా వేసి మరీ పట్టుకుంటారు. తమ వద్ద ఉన్న కెమెరాలతో నెంబర్ ప్లేట్లను క్లిక్‌మనించి చలాన్లు వేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే వాహనదారులు కూడా ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకునేందుకు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే ఓ వ్యక్తి మాత్రం ఏకంగా 255 సార్లు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. దీంతో అతడి స్కూటీపై భారీగా జరిమానాలు విధించారు. ఎంతలా అంటే ఆ స్కూటీ మీద ఉన్న ట్రాఫిక్ చలాన్ల మొత్తం చూసి పోలీసులే నోరెళ్ల బెట్టారు. ఎందుకంటే 255 చలాన్లకు మొత్తంగా రూ. 1.34 లక్షల జరిమానాలు వేశారు. ఈ సంఘటన కర్ణాటక రాష్ట్రంలో జరిగింది. బెంగళూరుకు చెందిన ఎలుమలై అనే వ్యక్తి పేరుమీద ఉన్న స్కూటీ గత రెండేళ్ల నుంచి 255 సార్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించింది. ఇందుకు ఆ వ్యక్తికి బెంగ ళూరు ట్రాఫిక్ పోలీసులు రూ. 1.34 లక్షల జరిమానా విధించారు. అయితే ఇటీవల పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల లెక్క తీసిన బెంగళూరు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సెంటర్.. ఈ వ్యక్తిపై నమోదైన చలాన్లను చూసి ఖంగుతిన్నారు. దీంతో వెంటనే బకాయిలు చెల్లించాలని ఎలుమలైకి నోటీసులు జారీ చేశారు.

# వార్నర్‌ను బ్లాక్ చేసిన సన్ రైజర్స్

## అభిమానుల ఆగ్రహం




**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ అభిమానులంతా వార్నర్ భాయ్ అని పిలుచుకునే ఈ ఆసిస్ ఓపెనర్‌ను సన్ రైజర్స్ తన ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఖాతాలలో బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని స్వయంగా వర్నేరే స్క్రీన్ షాట్స్ తీసి మరీ వెల్లడించాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఏకైక ఇండియన్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీని అందించిన డేవిడ్ వార్నర్‌కు మరో అవమానం జరిగినట్లయింది. దీంతో హైదరాబాద్ అభిమానులు ఈ ఫ్రాంచైజీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2021లో అతడిన కెప్టెన్సీ నుండి తప్పించి దారుణంగా అవమానించిన హైదరాబాద్ సన్స్ రైజర్స్ మరోసారి ఇప్పుడు అదే పనిచేసింది. అసలేం జరిగిందనేఇ తెలుసుకుంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలం-2024 సందర్భంగా ఆసీస్ సూపర్ స్టార్స్ పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్‌లు భారీ ధర దక్కించుకున్న విషయం తెలిసిందే కమిన్స్‌కు 20.50 కోట్ల రూపాయలు వెచ్చించిన హైదరాబాద్ సన్ రైజర్స్ ట్రావిస్ హెడ్‌కు 6.8 కోట్ల రూపాయలకు పెట్టింది. ఈ ఇద్దరికీ శుభాకాంక్షలు చెప్పేందుకు గాను వార్నర్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాలని చూశాడు. కానీ సన్ రైజర్స్ మాత్రం వార్నర్‌ను బ్లాక్ చేసింది. సన్ రైజర్స్ తనను బ్లాక్ చేసిందని స్క్రీన్ షాట్స్ షేర్ చేస్తూ ట్రావిస్ హెడ్ షేర్ చేసిన పోస్టును రీపోస్ట్ చేయాలని ప్రయత్నిస్తే సన్ రైజర్స్ నన్ను బ్లాక్ చేసిందని ట్విట్టర్ వేదికగా వెల్లడించాడు. వార్నర్ ఈ పోస్టు చేసిన వెంటనే అతడి అభిమానులు హైదాబాద్ ఫ్రాంఛైజీపై తీవ్ర ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం వార్నర్‌ను సారథిగా తప్పించిన అతడిని అవమానించింది చాలక ఇప్పుడు ఇలా కూడా చేసి సన్ రైజర్స్ మరింత దిగజారిందని మండిపడుతున్నారు. తమ జట్టుకు ఆడి ట్రోఫీ కూడా అందించిన సారథిపై ఆ జట్టుకు ఏ మాత్రం గౌరవం లేదని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# బౌలర్లకు అనుకూలంగా క్రికెట్‌లో కొత్త రూల్

## బ్యాట్, బంతి మధ్య రసవత్తర పోరు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** టీ 20 క్రికెట్ అంటే సాధారణంగా బౌండరీల వర్షం కురుస్తుంది. ఎంతటి బౌలర్ అయినా 20 ఓవర్ల ఆటలో బ్యాటర్లపై ఆధిపత్యం చూపించడం చాలా అరుదు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అయితే బ్యాటర్ల దెబ్బకు బౌలర్లు బలవ్వాల్సిందే. ఫ్రీ హిట్, పవర్ ప్లే అంటూ బ్యాటర్లకు ఎన్నో అనుకూల మార్పులు చేయడం బౌలర్ల పాలిట శాపంగా మారింది. అయితే బౌలర్లకు ఊరటనిస్తూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) ఒక కొత్త రూల్‌ను ప్రతిపాదించింది. ప్రధానంగా బ్యాట్, బంతి మధ్య పోరు రసవత్తరంగా మార్చే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఇకపై ఒక ఓవర్లో ఫాస్ట్ బౌలర్లకు రెండు బౌన్సర్లు సంధించేందుకు అనుమతించారు. ఇప్పటి వరకూ ఫాస్ట్ బౌలర్లు క్రికెట్‌లో ఒక ఓవర్లో ఒక్క బౌన్సర్ మాత్రమే వేసే నిబంధన ఉంది. ఈ ఏడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ప్రతీ ఓవర్‌లో రెండు బౌన్సర్లకు చాన్స్ ఇచ్చారు. ఈ ప్రయోగాత్మక నిబంధన విజయవంతం కావడంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024కు ఈ నిబంధన కొనసాగనుందని బారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు స్పష్టం చేసింది. కాగా ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఇంపాక్ట్ రూల్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఫిట్ నెస్ లేని ఆటగాళ్లతో పాటు, విశ్రాంతి కావాలనుకున్న వారికీ ఈ రూల్ బాగా కలిసొచ్చింది. అయితే ఈ నిబంధన కారణంగా ఆల్ రౌండర్లకు అవసకాలు రావట్లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మరి ఓవ ర్‌కు రెండు బౌన్సర్ల నిబంధన బౌలర్లకు మారుతుందో లేదో చూడాల్సి ఉంది.

# అంతరిక్షం నుంచి తొలిసారి వీడియో ప్రసారం

## లేజర్ కమ్యూనికేషన్‌తో సాధ్యం చేసిన నాసా!



**వాషింగ్టన్, డిసెంబర్ 19:** అంతరిక్ష పరిశోధనల్లో నాసా కీలక పురోగతిని సాధించింది. లేజర్ కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా అంతరిక్షం నుంచి తొలి అల్ట్రా హెచ్‌డీ వీడియోను భూమికి పంపింది.సుమారు 31 మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి ఈ వీడియో ప్రసారం కావడం విశేషం. ఇది భూమి,చంద్రుడి మధ్య దూరం కంటే 80 రెట్లు ఎక్కువ 15 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో అంతరిక్షంలోని వ్యోమనౌకలో ఉన్న టాటర్స్ అనే పిల్లి లేజర్ లైట్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. డీప్‌స్పేస్ ఆప్టికల్ కమ్యూనికేషన్ ప్రయోగం లో భాగంగా ఈ వీడియోను ప్రసారం చేసినట్లు ట్వీట్ చేసింది. ఈ సాంకేతికత ద్వారా భవిష్యత్తులో అంతరిక్షం నుంచి భూమి మీదకు డేటా,ఫొటో/వీడియోలు పంపేందుకు మానవుల అంగారక యాత్రకు ఉపయోగపడుతుందని తెలిపింది. అంతరిక్షంలో అంగారక -గురు గ్రహాల మధ్య ఉంటూ సూర్యుని కక్ష్యలో తిరుగుతున్న గ్రహ శకలం పైకి ఈ ఏడాది అక్టోబరులో నాసా సైక్లీ అనే వ్యోమనౌకను పంపింది. కొద్ది రోజుల క్రితం దీనిలో ట్రాన్సీవర్ భూమి మీదకు విజయవంతంగా లేజర్ సంకేతాన్ని పంపింది.వ్యోమనౌక నుంచి ఎన్‌కోడెడ్ ఇన్‌ఫ్రారెడ్ సిగ్నల్‌ను అమెరికాలోని శాన్ డియాగో కంటీలో ఉన్న కాల్‌టెక్ పలోమర్ అబ్జర్వేటరీ కేంద్రంలోని హాలే టెలిస్కోప్ అందుకుంది. ఆ తర్వాత దానిని కాలిఫోర్నియాలోని నాసా జెట్ ప్రొపల్షన్ పరిశోధనా కళాశాలకు పంపింది. అక్కడ వీకీడ్ చేసినట్లు డీకోడ్‌చేసినట్లు జేపీఎల్ ప్రాజెక్ట్ మేనేజర్ బిల్ క్లిప్ స్టేయిన్ తెలిపారు. దీంతో మిలియన్ మైళ్ల దూరం నుంచి బ్రాండ్ బ్యాండ్ వీడియోలను ప్రసారం చేయాలన్న తమ లక్ష్యం నెరవేరిందని వెల్లడించారు.

# ఆర్థిక వ్యవస్థలను కుదిపేసిన ద్రవ్యోల్బణం!

**ముంబై, డిసెంబరు 19:** కేవలం భారత ఆర్థిక వ్యవస్థను మాత్రమే కాకుండా యావత్ ప్రపంచాన్ని ద్రవ్యోల్బణం కుదిపేసింది. ప్రజలు కూడా పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణ భారాన్ని మోశారు. అక్టోబరులో నాలుగు నెలల కనిష్ఠ స్థాయి అయిన 4.8శాతానికి పడిపోయింది. అయితే నవంబర్‌లో భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం పుంజుకుని 5.55 శాతానికి పెరిగింది. ముఖ్యంగా ఈ నెలలో ఆహార ద్రవ్యోల్బణం 8.70శాతంగా నమోదైంది. టోకు ద్రవ్యోల్బణం నవంబరులో పెరుగుదలకు యంత్రాలు, ఖనిజాలు, ఆహార వస్తువులతో పాటు ఇతర రంగాలు దోహదపడినట్లు ఇటీవల వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపింది. రిటైల్ ద్రవ్యోల్బణం కాకుండా ఆహార ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 2.53 శాతం నుంచి నవంబర్‌లో 8.18శాతానికి పెరిగింది. అంతే కాకుండా ఉల్లిపాయల ద్రవ్యోల్బణం నవంబర్‌లో 101.24శాతానికి పెరిగింది. వరి, పండ్ల ద్రవ్యోల్బణం వరుసగా 10.44 శాతం, 8.37శాతంగా ఉంది. నవంబర్‌లో బంగాళదుంపల ద్రవ్యోల్బణం 27.22శాతం వద్ద తక్కువగా ఉంది. ప్రస్తుతం దేశంలో రిటైల్ ఆహార ధరల కంటే హోల్‌సేల్ ఆహార ధరలలో పెరుగుదల ఎక్కువగా ఉందని బార్క్లేస్ పేర్కొంది. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ద్రవ్యోల్బణం ప్రజల జీవన వ్యయాన్ని ప్రభావితం చేసింది. దీని కారణంగా తరచుగా వస్తువులు, సేవల ధరలుపెరుగుదల నమోదైంది. తద్వారా ప్రజలు, కుటుంబాల జీవన వ్యయాలు అనూహ్యంగా పెరుగు తుంది. అలాగే వారి కొనుగోలు స్థోమత తగ్గుతుంది. పెరుగుతున్న ఇంధన ధరలు నేరుగా వస్తువులు, సేవల ధరలను పెంచడం ద్వారా ద్రవ్యోల్బణానికి దోహదం చేస్తాయి. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా వేతనాలు పెరగకపోతే ప్రజలు ఇబ్బందిపడతారని నిపుణులు అంటున్నారు.





# జెఎస్ లాజిస్టిక్స్ లిస్టింగ్ అదుర్స్




**ముంబై, డిసెంబరు 19:** లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ సొల్యూషన్ ప్రొవైడర్ ఎస్‌జె లాజిస్టిక్స్ ఐపిఒ మంగళవారం స్టాక్ మార్కెట్లలో విజయవంతంగా జాబితా చేయబడింది. ఈ క్రమంలో కంపెనీ గొప్ప లిస్టింగ్ నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ షేర్ల ఇష్యూ ధర కంటే 40 శాతం ప్రీమియం రేటు రూ.175 వద్ద ఎన్ఎస్ఇలో జాబితా చేయబడ్డాయి. లిస్టింగ్ అయిన వెంటనే స్టాక్ రూ.181 రేటుకు చేరాయి. అయితే ఐపిఒ లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే ఇన్వెస్ట ర్లు లాభాల స్వీకరణ కోసం అమ్మకాలకు దిగడంతో స్టాక్ ధర 4శాతం మేర తగ్గించి రూ.167.50 వద్దకు చేరుకుంది. ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఐపిఒ డిసెంబరు 12న ప్రారంభమై డిసెంబరు 14న ముగిసింది. ఈ క్రమంలో ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందనను పొందింది. బిడ్డింగ్ చివరి రోజున ఇష్యూ 316 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడి మంగళవారం ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో జాబితా చేయబడ్డాయి. దీని ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.48 కోట్లను సమీకరించింది. ఇష్యూ కోసం ప్రైస్ బ్యాండ్ ధరను 121-125 రూపాయలుగా కంపెనీ నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించింది. జెఎస్ లాజిస్టిక్స్ అనేది లాజిస్టిక్స్, సరఫరా గొలుపు పరిష్కారాలను అందించే వ్యాపారంలో నిమగ్నమైన మల్టీ మోడల్ ట్రాన్స్ పోర్ట్ ఆపరేటర్. సంస్థ ముఖ్య సేవల్లో ఫ్రైట్ ఫార్వార్డింగ్, కస్టమ్ క్లియరెన్స్, రవాణా నిర్వహణ సేవలు ఉన్నాయి. పైగా కంపెనీకి రెండు సబ్సిడరీ కంపెనీలు కూడా ఉన్నాయి.

# బియ్యం ధరలపై కేంద్రం కీలక నిర్ణయం..



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** బియ్యం ఎగుమతులపై కేంద్రం గతంలోనే ఆంక్షలు విధించింది. అయినా అంతకంతకూ పెరుగుతూ పోతున్న బియ్యం ధరలు సామాన్యుడికి షాక్ ఇస్తూనే ఉన్నాయి. ఈ పరిస్థితిని కంట్రోల్ చేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. బియ్యం రిటైల్ ధరను తక్షణమే తగ్గించాలని రైస్ ఇండస్ట్రీ అసోసియేషన్లను కేంద్రం ఆదేశించింది. బాస్మతీయేతర బియ్యం ధరలను సమీక్షించడానికి ప్రజా పంపిణీ శాఖ కార్యదర్శి సంజీవ్ చోప్రాను రంగంలోకి దింపింది. రైస్ ప్రాసెసింగ్ పరిశ్రమ ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ ఖరీఫ్‌లో మంచి దిగుబడి, ఎఫ్‌సిఐలో పుష్కలంగా నిల్వలు, ఎగుమతులపై పరిమితులు ఉన్నప్పటికీ బియ్యం ధరల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా బియ్యం వార్షిక ద్రవ్యోల్బణం దాదాపు 12శాతానికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశీయ మార్కెట్లో ధరలను సరైన స్థాయికి తగ్గించాలని కోరారు. ఈ ప్రయోజనాన్ని త్వరితగతిన వినియోగదారులకు అందచేయాలని సూచించారు. అదే సమయంలో లాభార్జనపై ఆచితూచి వ్యవహరించాలన్నారు. ఈ మేరకు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. తగినంత స్థాయిలో నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉన్నట్లు రైస్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ఎఫ్‌సిఐ స్పష్టం చేసింది. ఓఎంఎస్ఎస్ కింద రిజర్వ్ ధర కిలో 29 చొప్పున అందచేయగలమని వెల్లడించింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సహేతుకమైన మార్జిన్‌తో వినియోగదారులకు విక్రయించేలా చర్యలు చేపట్టాలని కోరింది. తద్వారా రాబోయే రోజుల్లో బియ్యం ధరలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, డిసెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన మిశ్రమ సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. రిలయన్స్, ఐటిసి, నెస్లే ఇండియా వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 122.10 పాయింట్లు పెరిగి 71,437.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 34.45 పాయింట్లు పెరిగి 21,453.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.18గా ఉంది. నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. విప్రో, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మెటల్, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ఎఫ్‌ఎంసిజి వంటి షేర్లు రాణించగా, ఆయిల్, కేపిటల్ గూడ్స్, రియాల్టీ, ఐటి షేర్లు డీలాపడ్డాయి. దివాలా పరిష్కార ప్రక్రియలో ఉన్న విమానయాన సంస్థ గోఫస్ట్‌ను కొనుగోలు చేసేందుకు స్పైస్‌జెట్ ఆసక్తి చూపుతున్నట్లు ఆ సంస్థ ధృవీకరించింది. దీంతో మంగళవారం కూడా ఆ కంపెనీ షేర్లు లాభపడ్డాయి.

# వాణిజ్యం

# రెండవ డివిడెండ్‌ను ప్రకటించిన వేదాంత



**ముంబై, డిసెంబరు 19:** వేదాంత సంస్థ తాజాగా రెండవ మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. ఇన్వెస్టర్లకు కంపెనీ ఒక్కో షేరుపై ఏకంగా రూ.11 చొప్పున డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. దీని కోసం రికార్డు తేదీని ఫిక్స్ చేసింది. కంపెనీ చేసిన అతిపెద్ద ప్రకటనతో సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి స్టాక్ 1.34 శాతం పెరిగి రూ.260.60 వద్ద ఉంది. అయితే మంగళవారం ఎన్ఎస్ఇలో రూ.262.40 వద్ద స్టాక్ ట్రేడింగ్ కొనసాగించింది. కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం డిసెంబరు 18న మార్కెట్ ముగిసిన తర్వాత అర్హత గల పెట్టుబడిదారులకు రూ.1 ముఖ విలువ కలిగిన షేర్‌పై 1100శాతం డివిడెండ్ ఇవ్వబడనుంది. రెండవ మధ్యంతర డివిడెండ్ కోసంకంపెనీ డిసెంబరు 27, 2023 ను రికార్డ్ డేట్‌గా నిర్ణయించింది. అంటే ఈ తేదీ నాటికి షేర్లు కలిగి ఉన్న అర్హులైన ఇన్వెస్టర్లకు డివిడెండ్ సొమ్ము చెల్లించబడుతుంది. దీనికి ముందర మే నెలలో కంపెనీ తన పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.18.50 డివిడెండ్ చెల్లించింది. పైగా ఏప్రిల్ నెలలో అర్హత గల ఇన్వెస్టర్లకు రూ.20.50 డివిడెండ్ ఒక్కో షేరుపై ప్రకటించింది. అంటే మొత్తంగా ఈ యేడాది ఇప్పటి వరకు కేవలం డివిడెండ్ రూపంలోనే ఒక్కో షేరుపై కంపెనీ రూ.50 పెట్టుబడిదారులు అందుకున్నారు. గత నెలలో వేదాంత షేరు ధరలు దాదాపు 9శాతం పెరిగాయి. అలాగే గత యేడాది కాలంలో ఈ షేరు 17శాతం పడి పోయింది. అయిదేళ్లలో వేదాంత కేవలం 30శాతం రాబడిని ఇవ్వడంలో విజయం సాధించింది. వేదాంతా యేడాది గరిష్ఠ ధర 340.75 రూపాయలుగా ఉండగా, యేడాది కనిష్ఠ ధర 207.85 రూపాయలుగా ఉంది.

# 'గోఫస్ట్' ఎయిర్‌లైన్స్‌పై స్పైస్‌జెట్ ఫోకస్




**ముంబై, డిసెంబరు 19:** బడ్జెట్ విమానసేవల సంస్థ గోఫస్ట్ నగదు కొరతతో ఈ యేడాది గ్రౌండ్ అయిన సంగతి విదితమే. అయితే దీనిని కొనుగోలు చేసేందుకు తాజాగా స్పైస్‌జెట్ చూస్తున్నట్లు మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. బలమైన విమానయాన సంస్థను నిర్మించడంలో ఈ కొనుగోలు సహాయపడుతుందని స్పైస్‌జెట్ భావిస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ ఆర్థిక స్థితిని బలోపేతం చేసేందుకు అనుకూలంగా 270 మిలియన్ డాలర్ల మూలధనాన్ని సేకరించేందుకు డైరెక్టర్ల బోర్డు కూడా ఆమోదం తెలిపింది. ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్ల సరఫరాలో సమస్యల కారణంగా గో ఫస్ట్ మే 3 నుంచి విమాన సేవలను నిలిపివేసింది. కంపెనీ ప్రస్తుతం దివాలా పరిష్కార ప్రక్రియను కొనసాగిస్తోంది. ఈ క్రమంలో స్పైస్‌జెట్ కాకుండా మరో రెండు సంస్థలు గో ఫస్ట్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తిని కనబరిచినట్లు వెల్లడైంది. వీటిలో ఆఫ్రికాకు చెందిన సఫ్రిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, షార్జాకు చెందిన స్పైవన్ ఉన్నాయి. గతంలో గోఫస్ట్ దివాలా ప్రక్రియ కింద ఆఫర్ చేయడానికి గడువు 22 నవంబరు 2023న ముగిసింది. అయితే ఇచ్చిన గడువు సమయంలో ఎవరూ గోఫస్ట్‌ను కొనుగోలుచేసేందుకు ఆసక్తి చూపలేదు. గడువు ముగిసిన తర్వాత రుణదాతలకు గడువును పొడిగించడానికి లేదా లిక్విడేషన్ మార్గంలో కొనసాగడానికి రెండు ఆప్షన్లు ఉన్నాయి. అయితే ఇప్పుడు స్పైస్‌జెట్ దీనిపై ఆసక్తి చూపింది. ఈ వార్తల నేపథ్యంలో గత రెండు రోజులుగా కంపెనీ షేర్లు 29శాతానికిపైగా పెరిగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.